

Greater Power
Extra Lather
Fresher Perfume
New Formula White Det
det

తొలిమాట

'కావ్యాత్మతా సిద్ధిగన్న వ్యంగ్యము సొంపు', 'పరిణతగేయ కావ్యస్థసౌందర్యము' 'గీర్వాణ రూపకా పూర్వశిల్పశోభ' 'విద్వన్మనః పద్మ వికసనార్కాలోకములు విమర్శలు' వీటన్నిటినీ ఒక్కచోట చేర్చి చూడదలచుకొన్న వారికి కవి సమ్రాట్ విశ్వనాధ సత్యనారాయణను చూస్తే చాలు నన్నారు డా॥ దివాకర్ల వెంకటావధాని.

అవును! విశ్వనాధ ఎంతటి గొప్ప రచయిత. ఎన్ని రచనా ప్రక్రియలలో తన ప్రతిభను ప్రదర్శించారు! ఎన్ని సత్కారాలు పొందారు!

కథ, నవల, కావ్యం, నాటిక, నాటకం, సాహిత్య విమర్శనలు, ఒక్కటేమిటి ఏ ప్రక్రియ తలపెట్టినా తన అద్భుత రచనా పాటవంతో పండిత ప్రశంసలందు కొన్నారు.

1895 తెలుగు గడ్డ నవతరించిన ఈ పండితుడు. 1976 లో సాహిత్యాభిమానుల్ని విచార సాగరంలో ముంచి స్వర్గసీమల కెగిరిపోయారు.

బందరు సన్మాన సభలో 'కవి సమ్రాట్' బిరుదు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంచే డాక్టర్ పట్టా, కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమతి, కరీంనగర్ ప్రముఖులచే 'విమర్శక చక్రవర్తి' బిరుదు, ఆంధ్ర విశ్వవిద్యాలయంచే 'కళాప్రపూర్ణ' గౌరవపట్టా. కేంద్ర ప్రభుత్వంచే 'పద్మభూషణ్' బిరుద ప్రదానమూ ఇవీ ఈ మహాకవి పొందిన ఎన్నో సత్కారాలలో కొన్ని ముఖ్యమయినవి.


'వేయిపడగలు' 'రామాయణ కల్పవృక్షం' 'ఆంధ్రప్రశస్తి', విశ్వనాథ మధ్యాక్కరలు' 'కిన్నెరసాని పాటలు' ఓహ్ ఒకటేమిటి అసంఖ్యాకమైన మరెన్నో రచనలు విశ్వనాధను చిరంజీవిగా నిలబెడుతున్నాయి తెలుగు సాహితీ లోకాన. ఇంతటి ఘనుడిని 'ఆస్థానకవి'గా నియమించుకొని తనను తాను గౌరవించుకొంది ఆంధ్ర ప్రభుత్వం. జ్ఞానపీఠ్ బహుమతి కూడా గెలుచుకొన్నారు విశ్వనాధ.

మహాకవి శ్రీశ్రీ, విశ్వనాథ రచనల గురించి ఒకసారిలా అన్నారు "ఈనాడు శ్రీనాధుడంతటివాడైన విశ్వనాధ సత్యనారాయణను నేనెంత గౌరవిస్తానో నీకు తెలియదూ? వీలయితే యీ ప్రపంచాన్ని వెయ్యేళ్ళు వెనక్కి తీసుకుపోదామని విశ్వనాధ ప్రయత్నిస్తాడు. నా కతనెప్పుడూ నన్నయభట్టు లాగా కనబడ్డానికి కారణం ఇదే.".

అలా విశ్వనాధ రచనలలోని విషయాన్ని విమర్శించినవారున్నారేమోగాని, విశ్వనాధ రచనాప్రతిభను వేలెత్తి చూపినవారు లేరు.

శ్రీవిశ్వనాధ సత్యనారాయణ అమరజీవి. ఆయన మరణానికి జ్యోతి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తోంది.




REGD:169505
ESTD:1948
త్రివేణి
వక్కపొడి
గంగ, యమున, సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం
త్రివేణి వక్కపొడి
త్రివేణి వక్కపొడి
మచిలీపట్నం
PhONE:270
TRIVENI NUT POWDER MFG.CO.
CIRCLEPET,
MACHILIPATNAM (A.P)
Mg. PARTNER: DESU VENKATA SUBBA RAO

ఉత్తరాలు

శ్రీ నాగభైరవ ఆంజనేయులుగారు వ్రాపిన కథ "గ్రహణం పట్టిన రాత్రి" చాలా గొప్పగావుండి "జ్యోతి" నవంబరు 76 సంచికకే మకుటాయమానంగా వుందంటే అతిశయోక్తికాదేమో! అమృత పరిస్థితుల ప్రభావంవల్ల డబ్బుకోసం శరీరం అమ్మకొనే కులటగా మారినా, స్నేహితురాలికి ద్రోహం తలపెట్టని స్నేహశీలిగా డబ్బునుకూడా లెక్కచేయక స్నేహ ధరాన్ని పాటించింది. ఇది నా వూహలో గొప్ప త్యాగం.

రచయితకు నా హృదయపూర్వక అభినందనలు పత్రికాముఖంగా.

—మహమ్మద్ అజీజుద్దీన్,
హైదరాబాద్.

వాణిశ్రీ ముఖచిత్రంతో నవంబర్ జ్యోతి చదివాను. కావిలిపాటి విజయలక్ష్మిగారి 'పెంపుడుకొడుకు' నవల కథ పాతదైనా నడిపిన శైలి బావుంది. నవరసాల శ్రీశ్రీ బావుంది. బాగాలేదు అని చెప్పేదానికి వీలులేదు. ఈ నెల కార్టూన్లు బావున్నాయి. ఈ నెల కథల్లో పస ఏమీ లేదు. ఈ నెల కథల్లో ప్రాచ్యసీసాలో పాశ్చాత్యసారాయి, కష్టానికితగ్గ ఫలితం కథలు మెరుగ్గా వున్నాయి. సీరియల్స్ మూడు కాకుండా రెండేవేసి కథలుపెంచితే బావుంటుంది. జ్యోతి సినిమాపై కూడా కాస్త శ్రద్ధ చూపిస్తే ఇంకా బావుంటుందనుకొంటాను.

—డి. శ్రీనివాసులరెడ్డయ్య, కడప.

నవంబరు నవరసాల శ్రీశ్రీ ఊసుపోక రచన మాత్రమే

శ్రీశ్రీ వంటి ఉన్నతుణ్ణి విమర్శించే స్థాయికి నేనెదగకపోయినా, నవంబరు

[illegible]ల శ్రీశ్రీ చదివాక అది ఆయన రాయకుండావుంటే బాగుండేదనిపిస్తుంది.

భయంవల్ల ప్రతిదినం ప్రజలు దేవుడ్ని నమ్ముకుంటూ వున్నారనడం సమంజసం కాదు. తన నీడను చూచి తాను భయపడుతున్నాడంటే దేవుడే కారణమనడం, అలానే పెళ్లాన్ని అనుమానించినా. అధికారికి తలవంచినా, ఫుట్ బాల్ ఆడేందుకు భయపడినా అందుకు దేవుడ్ని నిందించడం హాస్యాస్పదం.

దేవుడూ దెయ్యం అనే భావనలు మనకు పరిమితంకావు. ఎట్టిటి సీమల్లోనూ దేవాలయాలు, పూజలు వున్నాయి కదా? బాబాలను, అమ్మలను అణువణువునా విమర్శించేవారుకూడా, మనిషి కగోచరమైన ఏదో అదృశ్యశక్తి వుండి వుండవచ్చని సణుగుతున్నారే! తల నీలాలైనా శిలువలైనా భయానికి చిహ్నాలుకావు. అప మనస్సులో గూడు కట్టుకొన్న ఒక అనిర్వచనీయ భావనకు సంకేతాలు. మాబోంట్లం దానిని భక్తి అని పిల్చుకొంటాం. శ్రీశ్రీకది భయంగా కన్పించిదేమో?

మనిషి పుట్టుకను, చావును దేవుడ్ని హేళనచేయడం అనుచితం. All men are mortal. పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక మానదు. దీనిని ఏ శాస్త్ర విజ్ఞానమూ, దేముడిమీద భయ, భక్తులు తప్పించలేవు. చావు బ్రతుకుల మీద వున్న వ్యక్తిని కాపాడుకొనేందుకు వైద్యం ఎంతుపయోగిస్తామో, దేవుడ్ని కూడా అంతగా ప్రార్థిస్తాం. అతను బ్రతికితే డాక్టర్ని, దేవుడ్ని కూడా అభినందిస్తాం. చస్తే వూరుకొంటాం. ఈ రెండూ రాతని మార్చలేవని తెల్సినా చస్తున్నామంటే తృప్తి కోసం మాత్రమే. అంతేకాని భయంవల్ల కాదు.

ఆకాశవాణి వానొస్తుందంటే రాదని, రాదంటే వస్తుందని వా[illegible]సం హేళన చేస్తుంటా[illegible]స్తాం. ఆ శాస్త్రమిచ్చే సూచనలు సర్వదా నిజంకాకపోవడమే దీనికి కారణం. వాతావరణ శాస్త్రవైఫల్యానికి నిదర్శనాలెన్నున్నా, దానిని కొట్టివేయం. అన్నే



దేవుడు లేడనడానికి నిదర్శనాలెన్నున్నా, లేడని కొట్టివేయడానికి అందరికీ మన సొప్పదు. దీనికి నమ్మకమొక్కటే ప్రధాన కారణం. భయంకాదు. లేడనేదానికి ఎన్ని నిదర్శనాలున్నాయో, వున్నాడనే దానికి కూడా వున్నాయంటారు. వున్నాడనేందుకు నిదర్శనాలు లేకుంటే, లేడనేందుకు కూడ లేవు. అంతే! ఈ ఆస్తిక నాస్తిక వివాదం ఈనాటిది కాదు. అనాదిది.

ఏదేమైనా నవంబరు జ్యోతి భయానక రసం వాస్తవికతకు దూరమైంది. ఈ మాటన్నంత మాత్రాన శ్రీశ్రీపై భక్తి నాకెట్లా తొలగదో. కొడుకును మందులూ మాకులు, దేముడూ ఏవీ కాపాడకపోయినా వాటి నన్నింటినీ నమ్మే రామయ్యలాంటి వ్యక్తులకు కూడా దేముడి మీద భక్తిభావం [illegible]గిపోదు. అంత మాత్రన వారంతా త[illegible]లో [illegible]కొలుస్తున్నారనడం దేముడ్ని భయంత[illegible] శ్రీశ్రీ అనాల్సిన మాటకాదు. ఈ రచన శ్రీశ్రీ రాసిన ఊసుపోక కధ అని మాత్రమే చూస్తే, చాలా చక్కని రచన.

—నెడోప్ర, నెల్లూరు.

(శ్రీశ్రీ రచనా, నెడోప్ర విమర్శా చదివారు. పాఠకులు ఈ చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలు ఉత్తరాల శీర్షిక ద్వారా తెలియపరచవచ్చును. సం॥)

నవంబరు 76 "జ్యోతి"లో 67 వ పేజీ లోని చంద్రగారి కార్టూను సరిగా లేదు. etc. etc కి బదులు do. do వుండాలి. రోడ్డుపైన రంగువేసే వాడి ఉద్దేశం మిగతా కూడా అలాంటి గీతలే అని కదా!

—కె. రామారావు, హైద్రాబాద్ 27

నవంబరు జ్యోతి చూశా. శ్రీ యా.వ. స్వామిగారి సందేహం బాగానే వుంది. 14 ఎందుకో తనకే తెలుసన్నారు. ప్రహేళిక తెలుగుగాబట్టి అన్యభాషా పదాలుండరా దన్నాడు. కాని కామన్ సెన్స్ ఎప్పైకాని సాహిత్య పజిల్ సరదాగా సరసంగా వుండదు. [illegible] దృష్ట్యా శ్రీశ్రీ పదబంధ ప్రహేళిక మజాగానే వున్న ఒకే గొటికి రెండు మాటలు సరిపడి సాహిత్య పజిల్ ని లాటరీ లెవెల్ కి దించాయి! (లేక పెంచాయా?)



'ఎడమ' అనె ఏకాక్షర పదానికి 'డా' అనీ రాయొచ్చు. 'దా' అనీ రాయొచ్చు. అదా ఇదా అడా ఇడా ఏద్కైనా అంటా రనుకున్నా. కాని 'డా' మాత్రమే వున్నది జవాబుల్లో వై దట్. వై నాట్ దిస్?

జస్టక్యూరియాసిటీ—గతంలో పేరాలా చీరాలాలలో చీరాలే అన్నారు రైల్వే గైడ్ అడ్డం పెట్టుకుని. మరీసారి ఎలా తప్పిస్తారో, నప్పిస్తారో మైడియర్ శ్రీశ్రీ ప్లీజ్ - మై లిటిల్ బ్రిటిల్—

—మెడికో శ్యాం, విశాఖపట్నం.

భయానక రసం

సూర్యుడు—
ఉదయిస్తాడు, అస్తమిస్తాడు,
పువ్వులు—
వికసిస్తాయి, ముకుళిస్తాయి,
ప్రాణులు—
పుడతాయి, గిడతాయి,
అది ప్రకృతి ధర్మం
అది ప్రకృతి మర్మం
కానే కాదు కర్మఫలం.
హేతువాద బలంతో
సౌహార్ద్రతా శీలంతో
మనిషి సాగాలి ముందుకు
'దైవభీతి' వదిలేటందుకు


* * *

నవరసాల శ్రీశ్రీ?
నవకవిలోక రాజశ్రీ!!

—పి. పార్థసారథి రెడ్డి, పూలికుంట.

నవంబరు నెల ముఖచిత్ర ప్రియ కళాభినేత్రి వాణిశ్రీ ముఖారవిందం ఇంకా ఇంకా చూడాలనిపించేంత ఆకర్షణీయంగా ఉంది. నవలానుబంధం ప్రచురణ 'పెంపుడు కొడుకు'ను తీర్చిదిద్దడంలో రచయిత ఏదో చెప్పాలనీ, చెప్పలేక, వ్యక్తంచెయ్యాలనీ చెయ్యలేక సతమతమయిన ధోరణి స్పష్టంగా కానవచ్చింది. ఎవరో అన్నట్లు రోజూ వండే కూరే అయినా పాకం అన్ని వేళలా కుదరదన్నట్లయింది నవలను చదువుతున్నప్పుడు.

మినీకథలు బొత్తిగా అర్థం లేకుండా ఉంటున్నాయి. సైజులో మినీ అయినా,



సరి అయిన విందుగా తోచాలి పాఠకులకు. జోక్స్‌మాత్రం అద్భుతం. యామినీ సరస్వతిగారి కథ నిజంగానే కష్టానికి తగ్గ ఫలితం అని నిట్టూర్పు విడిచేలా చేసింది. మా సంసారంలో మహా ప్రస్థానం 'చదువుతుంటే రచనకేదీ అనర్హంకాదన్న శ్రీశ్రీ ముసిముసినవ్వులు గుర్తుకొచ్చాయి. సీరియల్ నవలలు ఎలాంటి మలుపులు తిరుగుతాయోనన్న ఉత్సుకతను కల్గించుతున్నాయి—

—డి. యోగీశ్వరరావు, హైదరాబాద్-28

నవంబర్ '76 జ్యోతి చదివాను. కథలు ఒకమాదిరిగా ఉన్నా సీరియల్స్ చాలా బాగున్నాయి. కోడూరి కౌసల్యాదేవిగారి 'సత్యం-శివం-సుందరం' సీరియల్ చాలా బాగుంది. కావిలిపాటి విజయలక్ష్మిగారి 'పెంపుడుకొడుకు', కన్న ప్రేమకన్నా పెంచిన ప్రేమ గొప్పదని ప్రతి ఒక్కరికి చాటి చెప్పే చక్కని ఇతివృత్తంగల నవల.

—కుమారి మోదుకూరి సుశీల,
సాలూరు.

మీ, మా, నవంబరు జ్యోతి ఆకర్షణీయముగా ఉన్నది. ముఖచిత్రం అందాల అగ్రశ్రేణి తారతో అందముగా నున్నది.

నవంబరు సంచిక జ్యోతిలోని "పురాణ హాస్యవృక్షం" కార్టూన్లు, చూసి ఇంటిల్లిపాదీ నవ్వుకున్నాం. రామాయణాన్ని ఏమన్నా అంటే మండిపడే మా బామ్మగారుకూడా, కార్టూన్లు చూపిస్తే ముసిముసినవ్వులు నవ్వుకున్నది. ఈలాంటి కార్టూన్లు మోతాదు మించకుండా మాత్రం చూడండి.

'జ్యోతి'కి నవరసాల శ్రీశ్రీ. ఒక ప్రత్యేక విశిష్టతను కలగచేస్తుంది.

—పింగళి శారద, నరసరావుపేట.

శ్రీశ్రీ

అక్షర గవాక్షం అతని కవిత
విచ్చుకుంటున్న కొంగ్రొత్త లోకాలకు;
అక్షయతూణీరం అతని కవిత
సమాజంలోని అట్టడుగు వర్గాలకు
అటూ ఇటూ బాసటగా;
కడుస్వతంత్రుడతడు
కవిగానిరంకుశుడు
శబ్ద సౌందర్యానికి



శ్రీశ్రీ అథారిటీ (Authority)
కవితా గానలహరిలో
భవితవ్యం అతని ప్రియారిటీ (Priority)
కవిత్వంపై నిషాలాపరుచుకున్న
ఛంధో విషాన్ని విరిచి
అభ్యుదయ కవితా సంపదను
మన ఎదుటపరచి
మాన్యుడైన ప్రభారవి:
ఈ శతాబ్దం ప్రసవించిన
ప్రజాకవి:
శ్రీ విషం
శ్రీ సంపద
పెరసి శ్రీశ్రీ:
మహాప్రస్థానం వైపుకు
ఆంధ్ర కవితావాహినిని
మళ్ళించిన ఘనుడు:
తన వ్యక్తిత్వంలోని
ప్రత్యణువు
జ్వాలా తోరణంగా
మండుతున్న ఇనుడు:

—పులిచేరి రామమోహనరావు,
విజయవాడ.

కార్టూనిస్టులకు చిట్కాలు

కార్టూన్ డ్రాయింగ్‌పట్ల అభిరుచి వున్న ఔత్సాహిక చిత్రకారులకు ఉపయోగపడే విధంగా, ప్రముఖ చిత్రకారులు శ్రీ బాపు, జయదేవ్, బాబుగార్ల సహకారంతో రూపొందించబడిన షుమారు పాతిక అమూల్య చిట్కాలను తెలుగు కార్టూనిస్టుల సమావేశం ప్రత్యేక సంచిక కొన్నవారికి ఉచిత కానుకగా ఇస్తున్నాం. ప్రత్యేక సంచికను నవోదయ పబ్లిషర్స్-విజయవాడ, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాదులవద్ద పొందవచ్చు. లేదా మాకు రాసినా సరే:

—సెక్రటరీ, టి.సి.సి. '76, 3-6-21
బషీర్‌బాగ్, హైదరాబాద్ 500 029.

'పదబంధ ప్రహేళిక'పై విమర్శకు శ్రీశ్రీ సమాధానం

మిత్రుడు శ్రీ యామిజాల పద్మనాభస్వామి ఉత్తరమే ఒక ప్రహేళికలావుంచి. దాన్ని సాల్వ్ చెయ్యడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాను.



ముందుగా ఆఖరి సందేహానికి సమాధానం ఇస్తాను. తెలుగు ప్రహేళికలో అన్యదేశ్యాలు, ముఖ్యంగా ఏకాక్షర పదాలుండడానికి వీరు అభ్యంతరం తెలుపుతున్నారు. అయితే నాది పదబంధ ప్రహేళిక మాత్రమే కాని తెలుగుకి మాత్రమే అది పరిమితంకాదు. అన్యదేశ్యాలను సొంతం చేసుకోవడంలోనే ఆదినుండీ తెలుగు భాష గొప్పతనం ఉందని నేను నమ్ముతాను.

యామిజాల వారు తెలుగు గీర్వాణాలలో గొప్ప పండితులు. తెలుగుమాటకేం గాని సంస్కృతం గురించి నాది ఒకే ఒక్క నిశ్చితాభిప్రాయం. ఆ భాషలో ఏమాటకైనా ఏ అర్థమైనా చెప్పవచ్చును. అదే ఆ భాష గొప్పతనం అని చాలామంది అనుకుంటారు. ఆ చాలా మందిలో నేనూ ఒకణ్ణి. సంస్కృతంలో రాకకు పూర్ణిమ అనే అర్థం ఉందని నేనంటాను. అలాగే రజని అంటే వెన్నెలరాత్రి. కాదు, పోదు అంటే నోరు మూసుకుని ఊరుకుంటాను. (ఇంతవరకు నేనెప్పుడూ నిఘంటువుల సహాయంతో పజిల్సు తయారు చెయ్యలేదు. రాఘవయ్యగారు జీవించి వున్న రోజుల్లో నా పజిల్సుకి చాలా తక్కువ ఆల్కరెక్టులు వచ్చేవి. ఇప్పుడంతా తెలుగు మీరిపోయారు. ఇక మీద నేను నిఘంటువుల సాయం తీసుకోవలసి ఉంది. ఎవరికీ నిఘంటు బహుమతి దక్కని విధంగా ప్రహేళికలు పన్నాలని వుంది. ఇటీవల ఒకాయన "లవలి" శబ్దానికి 'తమలపాకు' అనే అర్థం లేదని రాశాడు. కాని మను చరిత్రలో—

"పుల్లలవలీన లైలా
తల్లిమతల్లి కలతోడ వాసంతికలు
దళ్లీల నల్లిబిల్లిగ...."

అని చదివినట్టు జ్ఞాపకం. అక్కడ "లవలి"కి తాంబూలీదళం అని అపరమల్లినాథసూరిగారు అర్థం చెప్పినట్టు మరో జ్ఞాపకం!)

శిఖకి సిక, సిగ రెండూ వికృతులే. నాక్కావలసిందే నేనెన్నుకున్నాను.

"రిపు" శబ్దానికి పర్యాయపదాలు అనేకంలో "శత్రువు" ఒకటి. "రిపులు" అనే మాటకి ఏకవచనంలో శత్రువు అని నిరాక్షేపణీయంగా అనవచ్చును.

ఇంతకూ నా ప్రహేళికలకు ఇంగ్లీషులో అసంఖ్యాకంగా వస్తున్న క్రాస్‌వర్డ్ పజిల్స్ మాతృకలు. సంప్రదాయం విజాతీయమని సద్వస్తువును స్వీకరించడం తప్పంటారా?

మద్రాసులో "హిందూ" పత్రికను మించిన సంప్రదాయ బంధువు లేకపోవడం అందరికీ తెలిసిందే. రోజూ అందులో వచ్చే క్రాస్వర్డు పజిల్సు చూస్తే, ఎన్నో అన్యదేశ్యాలు కనబడతాయి. (సంస్కృతం, ఫ్రెంచి, స్పానిష్, జర్మన్ ఇత్యాదులు) వాటితో ప్రతి ఉదయం కుస్తీపట్టడం నాకో సరదా. తరుచుగా వాటిన్నేను పూర్తిగా సాల్వుచేస్తూ ఉంటాను. సాయంత్రం "మెయిల్" పత్రికలో వచ్చే పజిల్సు కూడా మెదడుకి మేతగా ఉంటాయి.

యామిజాల వారిని సంతృప్తి పరచడానికి ఏకాక్షర పదాలను ఇకమీద పూర్తిగా తగ్గించెయ్యాలనుకుంటున్నాను.

పాఠకలోకం కోరితే అసలే నిరమించుకోవాలని నాకుంది. కాని, అంత ఘోరమైన కోరిక నా పాఠకవర్గం కోరదని నా ధైర్యం.

మద్రాసు
30-10-76

శ్రీశ్రీ

కలలు నిజమవుతున్నవి

స్నిగ్ధ మనోహర వీక్షణాలు లలిత లావణ్యాకృతులతో వేరొకచోట కేవలము భౌతిక మానవస్వభావానికి ప్రతిరూపాలులాగా అలరారుతున్న అద్భుతమైన బిద్రీ వస్తువులు తెలుగువారి హస్తకళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితులు కూడా బిద్రీ ఆకృతులవలె సహజంగా, సమృద్ధంగా, సంతృప్తికరంగా ఉన్నాయి. రాష్ట్ర సమైక్యతకు రూపొందించబడిన ఆరు సూత్రాల పథకాన్ని విజయవంతంగా అమలు జరిపాము. వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధికి ఉద్దేశించిన పటిష్టమైన కార్యక్రమాన్ని గత రెండు సంవత్సరాలకు పైగా అమలు జరుపుకుంటున్నాం. ఐదవ ప్రణాళిక నిమిత్తం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు రూ. 90 కోట్ల ఉదార సహాయం అందజేయడంవల్ల యీ కార్యక్రమం అమలు సాధ్యమైంది

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, కొత్త సవాళ్ళతోపాటు, కొత్త అవకాశాలను కూడా కలుగజేసింది. ఆంధ్రప్రదేశ్ యీ బృహత్తర కార్యక్రమాన్ని నూతనోత్సాహంతో అమలు జరుపుతున్నది. అత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టారు భూసంస్కరణల చట్టాన్ని ముమ్మరంగా అమలు జరుపుతున్నారు. ఈ విధంగా కర్షకుల కలలు నిజరూపం ధరిస్తూన్నాయి. ఇంతవరకు 3.50 లక్షల ఎకరాలకు పైగా భూమిని మిగులు భూమిగా నిర్ణయించారు. వెనుకబడిన వర్గాలకు పెద్ద ఎత్తున యిండ్ల స్థలాలను కేటాయిస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద 1975 ఏప్రిల్ నుండి దాదాపు 5 లక్షల వెనుకబడిన వర్గాలకు చెందిన కుటుంబాలకు యిండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.


ఇండ్ల యాజమాన్యపు హక్కు కలుగజేయడం, వెట్టిచాకిరి రద్దు చేయడం, గ్రామీణ ఋణాలపై మారిటోరియం, కనీస వ్యవసాయ వేతనాలను ఎక్కువ చేయడం వంటి యితర కార్యక్రమాలను అమలు జరపడంతో సమాజంలోని పీడిత వర్గాలకు నవోదయ మయింది.

రాష్ట్రంలో నెలకొన్న అనుకూల పారిశ్రామిక వాతావరణం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆశాకిరణంగా ఉంది. 1976 జనవరి నుండి అమలులోకి వచ్చిన సవరించబడిన ప్రోత్సాహక పథకం అనుసరించి ఆరు సూత్రాల పథకం క్రింద వెనుకబడిన ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రదేశాలలో నెలకొల్పబడే కొత్త పరిశ్రమలకు రూ. 10 లక్షల పరిమితికి లోబడి పెట్టుబడిలో 10 శాతం పెట్టుబడి సబ్సిడీగా యిస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో నెలకొల్పబడే యూనిట్లకు రూ. 15 లక్షల పరిమితికి లోబడి పెట్టుబడితో 20 శాతం ఎక్కువ పెట్టుబడి సబ్సిడీ యిస్తారు.

డైరెక్టర్ సమాచార పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

హైదరాబాదు.

శ్రీశ్రీ నిర్వహించు
పదబంధప్రహేళిక



ఆధారాలు — డిసెంబర్ '76

అడ్డం

1 కాబట్టి ఎటు చూసినా....

4 చూడు 4 నిలువు

6 సగం ఇవతల తల తిరిగిన తీగ

8 సినీమాలో తిరుగు టపా, రేడియోలో కూడా.

9 రామకృష్ణ పరమ ఇది.

11 అయిదుగురిలో ఆఖరిది, ఎనమండుగురిలో మొదటిది

12 వాళ్ళయొక్క నీళ్ళు


13 కుంకుమ ఉంచే నక్షత్రం

15 రెండో ఊపిరి

20 మంగళగిరిలో దొరికేదా?

22 సంస్కృతంలో అంటారు ఈ పుకారు

పట్టుచీరకు మొదటి అస్త్రం!



వాడే కదా? వాడూ అమ్మా అని పిలిచిన వాడే కదా? అందుకే నేను అమ్మ ననగానే వాడిలో మానవత్వం రేకెత్తి నా జోలికి రావడం మానేశాడనుకున్నాను.

ఒకరోజు-వాడు తప్ప తాగి-మా గేటు ముందర పడిపోతే-సమయానికి పనిపిల్ల లేక నేనే వాడి నెత్తి మీద నీళ్ళ బిందె దిమ్మరించి రిక్షావాడిని పిలిచి వాడింటికి తీసుకెళ్ళమన్నాను. నిషా దిగిపోతూండగా కన్నులు బలవంతంగా తెరిచి నా వేపు ఎంత కృతజ్ఞతా సూచకంగా చూశాడని!

మునపటి ద్వేషం నాలో అంతరించబట్టే నేను వాడి వైపు చూశాను. రోజులు గడుస్తున్నాయి.

ఇంటి ముందు నుంచి వెళ్ళే ఆడపిల్లల్ని ఆ రౌడీ అల్లరి పెడుతూనే వున్నాడు. నన్ను వదిలి పెట్టినందుకు ఒక వంక సంతోషంగానే ఉన్నా ఓ రోజు అతనిచేత అల్లరిపాలయిన ఓ అమ్మాయిని పిలిచి "పోలీసు రిపోర్టివ్వక ఊరుకుంటావేమమ్మా?" అని అడిగాను.

ఆమె నవ్వి- "ప్రయోజనం ఏమిటి? మహా అయితే ఓ రోజో రెండ్రోజులో కస్టడీలో వుంచి వదిలేస్తారు. దాంతో యిలాటివాళ్ళు మరీ విజృంభిస్తారు. కస్టడీలో కూడా ఉంచుతారనుకోను. ఐదో పదో తీసుకుని - మనముందు ఓ వార్నింగిచ్చి వదిలేస్తారంతే!" అంది.

నిట్టూర్చాను.

ఆమె చెప్పిందీ నిజమే.

"విమలా!"

"ఊఁ"

"నీలో కొత్త అందాలు వికసిస్తు

న్నాయి సుమీ!"

"ఆ అందాలు నావికావు. మీ కళ్ళల్లోవి."

"కాదు. నిజంగా. మునుపు నీ అందం మైకం గొలిపితే యిప్పుడేమో మనసుకి నిండుగా చల్లగా."

"కవిత్వం ఆపండి. చూస్తే మీరు సినిమాలో లాగ పాటకు లంకించుకునేట్టున్నారు."

"సినిమా అంటే గుర్తు కొచ్చింది. ఇవాళ శ్రీరామనవమి."

"ఉదయమే తెలుసు నాకు-క్యాలెండరు చూడగానే. అందుకేగా యివాళ పిండి వంట?" నవ్వాను.

"అర్జంటుగా పద "

"ఎక్కడికి?"

"ఈ వూళ్ళో శ్రీరామనవమి ఎంత ఘనంగా జరుపుతారో తెలుసా?"

"వీధి వీధికీ పందెరలూ. రికార్డ్ డ్యాన్సులూ...."

"అవి సరే. సముద్ర తీరంలో లంకా పట్నం కడతారు. రావణుడి బొమ్మా, హనుమంతుడి బొమ్మా చూసి తీరవలసిందే. ముఖ్యంగా హనుమంతుడు లంకా దహనం చేస్తూంటే" నా కళ్ళు మెరిశాయి. విశాఖపట్నంలో మిగిలిన అన్ని పండగల కంటే శ్రీరామనవమి చాలా ఘనంగా ప్రత్యేకంగా జరుపుతారు చూడాలని నాకు సరదా వేసింది. బాబుని పనిపిల్ల కప్పగించి యిల్లు చూడమని వారూ నేనూ బయలుదేరాం. ఎక్కడ చూసినా జన సందోహం. ఉత్సాహం. పండగ సందడి.

పందిరలు చూసి పదకొండు ప్రాంతానికి బీచ్ చేరుకున్నాము. లంకాపట్నం ధగ ధగ మెరిసిపోతూంది. రావణుడు, హను మంతుడు, రాముడు - బొమ్మలు జీవకళ ఉట్టిపడుతున్నాయి. సముద్ర తీరం నిండా ఎంత జనమో చెప్పలేం.

హనుమంతుడు లంఘించి - తోకతో లంకాపురికి నిప్పంటించాడు. మంటలు రంగురంగుల కాంతులు. రకరకాల పేలుళ్ళు.

కాంతులు మిరుమిట్లు గొల్పుతున్నాయి.

ధ్వనులతో ఘనభోంతరాళాలు దద్దరిల్లి పోతున్నాయి జనం ఊరివైపు పరుగెత్తసాగారు.

తోపులాట, తొక్కిడి. నేల యీనినట్లు మనుషులు.

వారు నా చెయ్యి గట్టిగా పట్టుకున్నారు. ఎలాగో. రోడ్డెక్కాం చీకటిగా వుంది. మనుషులు క్రిక్కిరిసిపోతున్నారు తోసుకుంటున్నారు. కేకలు అరుపులు ఎవరో మమ్మల్ని బలవంతంగా విడదీశారు.

హాహాకారాలు ఆర్తనాదాలు. ఆక్రందనలు ఆ ప్రదేశమంతా రణరంగం ఐపోయింది "శ్రీధర్ ఏమండీ" నిస్సహాయంగా అరుస్తున్నాను గోలలో నా అరుపులు నాకే వినిపించడంలేదు తల్లీ పిల్లా, అన్నా తమ్ముడూ, భార్యా భర్తా- ఒకరికొకరు కాకుండా తోపిడి. ఎవరో నా నోరు నొక్కేశారు. నన్నెక్కడికో లాక్కుపోతున్నారు భయంతో నాకేమీ కనిపించడంలేదు వినిపించడం లేదు.

అవి- మూడు పులులు.

నేను- ఒంటరిమేకను

ఇలా రావడం పెద్ద పొరపాటే. పాము- పడగ ముడుచుకున్నంత మాత్రాన దాని పగ, విషమూ మాసిపోవు. సమయం కోసం చూసి కాటువేస్తాయి. ఆ మృగం పన్నిన పన్నాగం యిది. అర్థమయ్యాక మరీ భయంవేసింది.

కాయశక్తులావిడిపించుకునే ప్రయత్నం చేశాను. అరిచాను. కరిచాను గోల చేశాను. ప్రతిఘటించాను. ఏ పరాత్పరుడూ ఆ ఘోరాన్నడ్డలేకపోయాడు.

అర్ధరాత్రి దాటాక మా యింటిముందు పడేసి వెళ్ళిపోయింది రిక్షా.

నాకు వొంటిమీద తెలివిపోయింది.

కళ్ళు తెరిచేసరికి- తెల్లవారిపోయింది.

జరిగిన ఘోరానికి నా శరీరమే సాక్షి. పెదవులు రక్తం చిమ్ముతూ మండుతున్నాయి. బుగ్గలగాట్లు నొప్పి పెడుతున్నాయి. శరీరం స్వాధీనంలోలేదు.

వారు- వేడిపాలిచ్చారు. వారి ముఖంలోకి చూడడానికి ధైర్యంచాలక పాలు తీసుకుని తాగాను తలవొంచుకుని. బాబుని నా దగ్గర వదిలి వారు ఆ గదిలోంచి వెళ్ళిపోయారు.

నా బ్రతుకూ భవిష్యత్తూ తేలిపోయాయి, ఆ క్షణంలోనే

ఒకటీ రెండూకాదు మూడు కుక్కలు ముట్టిన మైలకుండను. నాకు ఆ పవిత్ర మూర్తి పాదాలవెంత చోటెలా ఉంటుంది.

ఏ సముద్రం సమక్షంలో నా బ్రతుకు ముక్కలూ చెక్కలూ అయిందో ఆ సముద్రానికే నా శరీరాన్నర్పిద్దామనుకున్నాను కాని- బాబు?

ఎలాగో సాయంత్రంవరకూ గడిచింది. వారు ఒక్కసారీ నాగదిలోకిరాలేదు వచ్చినా వారి ముఖంలోకి చూసే అర్హత నా కెక్కడిది? దూరంగా వారి అడుగుల చప్పుడు వింటేనే చాలు నా వొళ్ళు జలదరించి పోతూంది. ఆవేళ వారికి కూడా అభోజనమే. రాత్రంతా ఏడుస్తూ గడిపేశాను.

ఉదయం రిక్షాని పిలిచి "విమలా' నువ్వు కొంతకాలం విశ్రాంతి తీసుకోడం మంచి దనుకుంటాను. మీవూరు వెళ్ళు" అన్నారు.

తీర్పు వచ్చేసింది.

ఇక నాకు పూర్తి విశ్రాంతే.

సమాధానం చెప్పడానికీ శక్తిలేక రిక్షా ఎక్కి కూర్చున్నాను పనిపిల్ల పెట్టె తెచ్చింది. వారు రైలెక్కించారు. ఆ క్షణాలలోకూడా నాకు నోరు పెగలలేదు. అన్నీ మౌనంగానే జరిగిపోయాయి. రైలు కదిలింది.

ఇక నా బ్రతుకులో చలనమూ, చైతన్యమూ ఉండవు.

నేను వారిని తప్పు పట్టను. పట్టలేను.

"క్షమించవలసి వస్తే నా దురదృష్టాన్నే తిట్టుకోవాలి." కన్నీటితో ఆగింది విమల. స్థాణువులా మిగిలిపోయింది హిమబిందు.

నేరం శ్రీధరానిదీ కాదు, విమలదీ కాదు. ఆ దుర్మార్గపు మృగానిది. కాని—శిక్షమాత్రం చాలావరకు విమలదే. ఎంత అన్యాయం!

"చూడు విమలా! మీవారు సంస్కారహృదయులే కనుక, జరిగినదాన్ని సానుభూతితో అర్థంచేసుకుని నిన్ను స్వీకరించ లేరూ?"

విమల బాధగా నవ్వింది. "వారలా అన్నా—నేను వారికెలా ముఖం చూపించ గలను? అంతగా ప్రేమించినవారు—యీ పాప పంకిలాన్ని భరించగలరా? మునపటి ప్రేమ చూపగలరా? ఆర్థికంగానే కాదు, హార్దికంగా కూడా బ్రతికి చెడడం భరించ లేని శిక్ష!"

హిమబిందు ఆలోచించసాగింది.

నిజంగా శ్రీధరం విమలను స్వీకరించ గలడా? ఏ మగవాడికయినా అంత ఉన్నతమైన హృదయం ఉంటుందా?

దాబుకి బిస్కట్ పాకెట్ అందించా లన్న ఆలోచనే మరచిపోయింది.

"నువ్వొచ్చి ఎన్నాళ్లౌతుంది విమలా?"

"ఐదారు రోజులు"

అప్పటినుంచీ శ్రీధరం ఉత్తరం వ్రాయ లేదంటే—విమల పరిస్థితి తెలిసిపోతూనే ఉంది. పుట్టింటికి వెళ్ళమనడంలోనే అతని ఉద్దేశం స్పష్టం ఐపోయింది

హిమబిందు లేచింది—వెళ్ళిపోదామని.

అదే సమయానికి పోస్టుమన్ ఓ కవరు విసిరి వెళ్ళిపోయాడు.

"వారు రాశారు—" కవరు చూస్తూనే అంది విమల.


ఆమెలో ఉత్సాహమూ లేదు, ఆతృతా లేదు.

"త్వరగా చదువు. ఏం రాశారో?"

"ఇంకేం రాస్తారు?" నిర్లిప్తంగా నవ్వి-"నోటితో చెప్పలేని మాట కాగితం మీద అని ఉంటారు చదవడం దేనికీ? బాధ పడడానికి తప్ప."

"అదేమిటి? ఉత్తరం వస్తే చదవ నంటావేం?" మందలిస్తున్నట్లు అంది హిమబిందు

విమల ఉత్తరం చదవసాగింది



"విమలా డియర్,

ఈపాటికి నువ్వు చాలా కోలుకుంటావని ఆశిస్తున్నాను. ఆనాడు జరిగింది తక్కువ ఘోరమేమీ కాదు. నిన్ను నా నుంచి దూరం చేస్తూంటే అసమర్థుడిలా మిగిలిపోవలసి వచ్చింది అసలు నిన్ను ప్రయాణం చేసిందీ నేనే! నన్ను క్షమించు.

అలాగ జరిగాక-నువ్వు షాక్ తిన్నావు.

ఏవేవో భయాలతో విక్కచచ్చిపోయావు

నీ మానసికాందోళన అర్థం చేసుకున్నాను. ఆ పరిసరాలలో వాతావరణంలో నువ్వు త్వరగా మనిషివి కాలేవనిపించింది నేనేం మాట్లాడినా నీ దుఃఖం ఎక్కువ చేయడమే ఔతుందని గ్రహించాను అందుకే నిన్ను మీవాళ్ళింటికి వెళ్ళమన్నాను

జరిగినది చాలా దురదృష్టకరమయిన సంఘటన.

దీనికి బాధ్యత నీదీ కాదు. నాదీ కాదు. అటువంటప్పుడు మనం ఎందుకు శిక్ష అనుభవించాలి?

అంత తేలిగ్గా మరచిపోగలిగే విషయం కాదు. నిజమే.

కాని-మనం చేయగలిగేదేమిటి? ఇద్దరి జీవితాలనూ బలి చేసుకుందామా? ఎంత మూర్ఖత్వం!

అందుకే నేనొక మార్గం యెన్నుకున్నాను.

నీకూ నచ్చుతుందనే ఆశిస్తాను.

కాలం చాలా గాయాలను మాన్పగలదు. మనం—ఏమీ జరగనట్లే—అంతా మరచిపోడానికి ప్రయత్నిస్తూ సహజీవనం కొనసాగిద్దాం ఏం?

నాకు తెలుసు నా విమల వెంటనే బయలుదేరి వచ్చేస్తుందని. ఆదివారం స్టేషనుకి వస్తాను

ప్రేమతో—నీ శ్రీధరం.

విమల ఉత్తరం హిమబిందు కందించి తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది.

ఉద్యోగపు దరఖాస్తు కాగితాలు గాలి కెగురుతున్నా పటించుకోలే—

ఆనవాలు

ఏసుక్రీస్తు జన్మంగూర్చి "బైబిల్" లో ఈ విధముగా వ్రాయబడి యున్నది.

ఇదే మీ కానవాలు ఒక శిశువు పొత్తిగుడ్డలతో చుట్టబడి తొట్టిలో పండుకొనియుండుట మీరు చూచెదరని దేవదూత రాత్రివేళ గొర్రెల కాపరులతో పలికెను.

ఏసుక్రీస్తు రాజాధిరాజు. అయితే రాజసపు సూచనలేవీ ఇక్కడ కన్పించవు. సకల సౌభాగ్యములతో నిండిన రాజ భవనములో క్రీస్తు ప్రభువు జన్మించివుంటే ఆనాడు సాధారణ మానవులు అతని దర్శన భాగ్యమునకు నోచుకొని యుండేవారు కాదేమో

నిరుపేదగా పశువుల తొట్టిలో పండుకొనియున్న ఈ రక్షకునిలో ఉన్నతమైన అంతస్తుకు చెందినవారి కుండవలసిన గురుతులేవియు లేవు అయితే ఇలా ఆస్తి అంతస్తు ఏమియు లేకుండా సాధారణ వ్యక్తిగా జన్మించిన ఈ ప్రభు ఒక అసాధారణ వ్యక్తిగా ఈ నాటికికూడా గుర్తింపబడుతున్నాడు ఈ ప్రభు పేరున అనేకమైన మానవసేవా సంస్థలు వెలసినవి అనేకులు తమ పాప జీవితమును వీడి పవిత్రముగా జీవిస్తున్నారు. నిజమైన గొప్పతనం ఒక వ్యక్తియొక్క యోగ్యతలో ఉంది కాని, వారి స్థితి గతులలో కాదు

—చదలవాడ చంద్రమతీదేవి


శిరముపాటు

శ్రీసుభా

చలమయ్యకి పెళ్లిఅయిన వెంటనే మామ గారు బ్రతిమలాడుతూ అన్నాడు.... "మా పార్వతికంటే నువ్వు తక్కువ చదువు కున్నోడివని అది నిన్నేం ఖాయిలా చేయదు....కానీ యెదవది, యీ రోజుల్లో డిగ్రీ కాయితం చేతనేకపోతే మడిసికి విలువలేదు....అదోటి సంపాదించు యెట్టాగయినా కిందా మీదాపడి" అని....

ఆ తర్వాత దగ్గర వాడూ, కావల్సిన వాడూ దొడ్డిదారిన వుద్యోగం యిచ్చిన వాడూ కాబట్టి ఆఫీసరు కూడా అలాగే చెప్పాడు.

"మీ అన్నయ్య మాట కాదనలేక నీకు పెద్ద వుద్యోగమే యిచ్చాను. నిజం చెప్పాలంటే ఇంజినీరింగ్ డిగ్రీ వుంటేనే గానీ యీ పోస్ట్ యివ్వకూడదు...... అదృష్ట జాతకుడివి....ఎందుకైనా మంచిది చదువుకో.



రోజులు ఒక లాగే వుండవు తెలివైన వాళ్లూ, చదువుకున్న వాళ్లూ రాజ్య మేలే రోజులువస్తే. మనలాంటి వాళ్లకి మంచినీళ్లమాట అటుంచి మర్యాద కూడా దక్కకపోవచ్చు ఏదో రాత్రి కాలేజీలో జేరు ఒడ్డునపడు " చల మయ్యకి యివన్నీ తెలియని విషయాలేం కావు. చదువు సరిగ్గా అబ్బలేదుగానీ బుర్రలు యిట్లే మార్చేయగల రకం. దేశంలో లా, పోలీసుల భయం లేకపోతే యింకా యేమన్నా చేయగలడు కూడా.

అతనికున్న ధైర్యంతో స్కూల్లో మేష్టర్లని ఆడించేశాడు. పదిహేడేళ్లు రాకుండానే పార్వతి వెంటబడి, తరిమి, ప్రేమించేసి ఆమెకు తను తప్ప మరొకడు ఆ జిల్లాలో దొరకడన్నంతగా నటించాడు

ఆ విధంగా చలమయ్య పదెకరాల ఆస్తివున్న పార్వతికి భర్త అయి - ఆ వెంటనే ఆంధ్ర దేశంలో ఒకానొక ఫ్యాక్టరీలో నాలుగేళ్ల తర్ఫీదు అయినట్లు చిన్న కాగితం పుట్టించుకుని నాలుగు వందల రూపాయల వుద్యోగస్తు డయ్యాడు

చలమయ్య అదృష్టాన్ని చూసి కొందరు ఏడ్చారు. మరి కొందరు అతని ధైర్యాన్ని చూసి ముక్కుమీద వేలేసు కున్నారు వీళ్లెవర్నీ అతను లెఖ్ఖ చేయలేదు

కానీ పార్వతి అతనికీ మధ్య పక్కలో పెళ్లాంకాకుండా బళ్లెం అవ సాగింది

"మీరు చప్పున బి ఇ. అవండి లేకపోతే నేను పుట్టింటికి పోతా" అనే సింది.

"ఎందుకుట బి. ఇ. గాడు యింత కన్నా ఘనంగా కాపరం చేస్తాడా యెక్కువ సంపాదిస్తాడా నాయాల." అన్నాడు చలమయ్య పార్వతి బుగ్గ గిల్లి...

"అందరూ మీగురించే మాట్లాడు కుంటున్నారు దొంగ సర్టిఫికెట్లతో మీకీ వుద్యోగం బావగారిప్పించారని చెప్పుకుని నవ్వుకుంటున్నారు " పార్వతి పైకి అనలేదుగాని భర్త తెలివితేటలమీద - విద్యార్హతలమీద ఆమెకే నమ్మకంలేదు.. స్కూల్ ఫైనల్ పాసయిన తనముందే తప్పుడు యింగ్లీషు మాట్లాడే భర్త - హిందూ పేపర్ లైఫూ చదువుకుంటూ బజార్న నడుస్తూంటే - పార్వతికి తల కొట్టేసినట్టుగానే వుండేది. కళ్లు మూసు కుని పాలుతాగే పిల్లి కన్పించినప్పుడల్లా ఆ పిల్లి మొహంలో భర్త చలమయ్య కన్పించేవాడు పార్వతికి

"యేం యీ సారయినా పరీక్ష ఫీజు కడతారా లేదా" చలమయ్య పదిమంది ముందు చెప్పుకోలేడు గానీ - అతనికీ ఆత్మవుంది రోజులో యేదో క్షణంలో ఆ ఆత్మ వెక్కిరిస్తూనే వుంది ఒంటిగా కూర్చున్నా - నలుగురు చదువుకున్న వాళ్ల ముందు నటించాలన్నా బాధగానే వుంది. .

అందుకే చలమయ్య పరీక్షకి కట్టాడు. పార్వతి వీరపత్నిలా సంతోషించింది.

* * *

మామగారు పంపించిన విశ్వనాథాన్ని చూసి చలమయ్య ఆశ్చర్యపోయాడు గెడ్డం పెరిగి గెడకర్రలా వున్నాడు — విశ్వనాథం. మొహం పీక్కుపోయి

నవంబరునెల 'పదబంధ ప్రహేళిక'కు సమాధానం:

అడ్డం:—1. కమిటీ 4. అవని 6. టీక 8. కప్పు 9. తల 11. పాటలు 12. ఆడు 13. కోమలి 15. వగరు 20. తరగ 22. అరక 24. నాడి 25. రీతులు 26. లత 28. బీబీ 29. కవి 31 కమాచి 33 రిక్కాలు

నిలువు:—1. కయిత 2. టీటీ 4. అప్పు 5. నిరుడు 7. కపాలి 8. కలువ 10. లకో 12. ఆరు 14. మదిర 16. గత్తర 20. తడి 21. గరీబీ 22. అలుక 23. కల 24. నాళిక 27. తప్పులు 28 బీచి 30. విరి

ఏకాక్షర పదాలు.—3. క్రి 17. కో. 18 కై 19. తే 32 ప్లూ.

నిబంధనలు మరవకండి!

ఎంట్రీలు కొట్టివేతలూ, దిద్దుబాటులూ లేకుండా జ్యోతిలోని పదబంధ ప్రహేళిక లోనే నింపి పంపాలి. ఎంట్రీ పంపినవారి చిరునామా పదబంధ ప్రహేళిక వున్న పేజీ లోనే పైన రాసి పంపాలి. ఆల్ కరెక్ట్ ఎంట్రీలలో లాటరీవేసి ఒక్కరికి తెలుగు నిఘంటువూ, మరో పదిమందికి ఆ నెల జ్యోతీ కాపీలు పంపబడతాయి. ఆల్ కరెక్ట్ పంపిన పాఠకులందరి పేర్లూ జ్యోతిలో ప్రకటిస్తాము. ఎంట్రీలు చేరవలపిన ఆఖరు తేది 1-12-76. (ఈ నెల విజేతల పేర్లు 105 పేజిలో చూడగలరు)

---

24 ఎవరేలుతున్నా లోపల దొరికేది చీకటే

25 ఖరీదయిన లోహం

26 ఒకటీ, ఆయిదు సున్నలూ

28 భూమి ఖరీదు

29 పోలేని పోతన స్వకీయం

31 ఆలోచన చాలాదూరం

33 లోనికి చూస్తే కొనగలుగు వారికి దొరుకుతాయి

నిలువు

1 నారద భోజనం

2 ఈవారు ధనవంతులు

4 నిలువైనా అడ్డమైనా ఈ చోటనే

5 జీత్తులమారి

7 22 నిలువుకు పర్యాయపదం

8 ఒక సూత్రకారుడు

10 3 తో కలిపి మన పార్లమెంటు

12 వామనుడి సంతకం ప్రారంభాలే ఇల్లు

14 నాలుక నరస మార్పు

16 పులి

20 నిత్య బహువచనం బేబీకి అవసరం

21 రోడ్డు మరమ్మత్తుకు

22 స్త్రీ

23 తైలానికి మూలం

24 ఉదాహరణకు ఆకాశవాణి

27 నిమిషాని కరవై

28 ఇది రూపాయల రూపంలోనే ఉండ నక్కరలేదు.

30 అజ్ఞాకి మేను ఆనవాకార రహితం

ఏకాక్షర పదాలు

3 హిందీలో ప్రజలు

17 ఆహ్వానపత్రిక నిన్నేమంటుంది?

18 శూన్యం ఒక ఇంగ్లీషు అచ్చు

19 అరసున్న చేర్చితే అంగీకారం

32 ఇంగ్లీషు నాటక ప్రారంభంలో ఎవరికీ గెలుపు లేదు.

సీరియల్

సప్తస్వరం గానం



ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి

"ఏం?" దెయ్యం ప్రశ్నించింది.

"పాపం, ఉమ ఒక్కతే యింటిదగ్గర గాభరా పడ్తోందేమోననీ."

"ఔనౌను పాపం, అమాయకపు పిల్ల!"

అసలే విచక్షణా జ్ఞానము తక్కువా, ఆవేశం ఎక్కువా అయిన ఉమ తల్లివెంట ఎవరు వున్నదీ కూడ గమనించలేదు

జరిగిన కథ

శివరావు సౌమ్యుడు, పై మెరుగులకు కాక వ్యక్తిత్వాలకు విలువనిచ్చే వ్యక్తి. ఆయన భార్య మీనాక్షి అందుకు పూర్తిగా వ్యతిరేకం వారికున్న ఇద్దరాడ పిల్లలలో పెద్దది ఉమ గుణాలకు తల్లి పోలిక. తండ్రి గుణాలకు వారసురాలు సుందరి. ఆర్థిక చిక్కులలో ఉన్న గాయక కళాకారుడు సత్యమూర్తికి సాయం చేద్దామనుకున్న సుందరిని కసిరి కొట్టింది మీనాక్షి. మీనాక్షి అభ్యంతరం పెట్టినా సత్యమూర్తికి తన పర్సనల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చాడు శివరావు. సత్యమూర్తి తల్లికి ఆపరేషన్ కోసం పెద్ద మొత్తం సాయం చేశాడు శివరావు. సత్యమూర్తికి చక్కని బంగళా, ఫోనూ ఏర్పాడు చేశాడు మీనాక్షికి ఇదేమీ నచ్చడం లేదు శివరావుతో కలిసి సత్యమూర్తి ఇంటికి వెళ్ళినప్పుడు, సత్యమూర్తి తల్లి చూపిన ఆదరభావమూ, ఆ తల్లీ కొడుకుల మధ్యగల అనుబంధమూ చూసి ముచ్చట పడింది సుందరి. సుందరి ఒంటరిగా స్కూటరుపై వెళుతుండగా అల్లరి చేయబోయిన రౌడీలను దండించి ఆమెను కాపాడుతాడు సత్యమూర్తి. సత్యమూర్తివైపు మరింత ఆకర్షితురాలవుతుంది సుందరి. సత్యమూర్తితో షాపింగుకు వెళ్ళినందుకు సుందరిని నిలదీసింది తల్లి. కుమార్ విదేశాలకు వెళ్ళాడు. కుమార్ తిరిగి రాగానే ఉమ కిచ్చి పెళ్ళిచేయాలని మీనాక్షి సంకల్పం. ఉమ జీవితంలోకి శంకర్ ప్రవేశించాడు ఇద్దరూ బ్లూఫిలిమ్స్ చూశారు. అంతే! ఉమ తనను తాను మరిచిపొయింది ఉమ గర్భిణి అని తెలవడంతో మీనాక్షి నెత్తిన పిడుగు పడినట్లయింది ఈ దుర్వార్త తెలిపిన శివరావు తట్టుకోలేకపోయాడు. ఆఫీసులో తన రూంలోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు తలపెట్టాడు. సత్యమూర్తి స్పృహ తప్పి ఉన్న యజమానిని డాక్టరు దగ్గరకు చేర్చాడు ఛర్తకు సీరియస్‌గా వుందని తెలిసి బయలుదేరిన మీనాక్షితోపాటు మిసెస్ కైలాసం కూడా బయలుదేరింది.

ఘోరున ఏడుస్తూ తల్లిమీద పడిపోయి. "బహుశః డాడీ నన్ను చంపేస్తారు మమ్మీ. నా మూలానే యిదంతా." అన్నది వెక్కిళ్ళుపెడుతూ. "డాడీ నిద్రమాత్రలు మింగేశారట మమ్మీ!" శోకం హెచ్చుస్థాయిని జేరుకున్నది.

"ఏమిటీ?" గ్రుడ్లు తేలవేసింది మీనాక్షి స్నేహితురాలి ఉనికిని విస్మరించి.

మిసెస్ కైలాసం కనుగ్రుడ్లు ఆశ్చర్యంతో, మరింత ఆనందంతో మిలమిల మెరిశాయి. 'నిజమే వింటున్నానా?' అని తర్కించుకుంటూ కనురెప్పలు అల్లార్చింది.

"మిసెస్‌రావ్! ఖంగారువద్దు. ఇలా కూర్చోండి" అతి ఆదరం, ఆప్యాయత ఒలికించుతూ ఒక కుర్చీలో కూర్చుండజేసి సాంత్వన వచనాలు పలుకసాగింది.

మీనాక్షికి ఈ నిస్సహాయ స్థితిలో తాత్కాలికంగా తన అంతస్థు మరపు తగిలింది.

"ఏం పనిచేశావమ్మా ఉమా?" మిసెస్ కైలాసం ఉమ దెస తిరిగింది. "ఏడవకు. జరిగిందేదో జరిగిపోయిందిలే, ఏడిస్తే ప్రమాదాలు గట్టెక్కవ్. ఉపాయం ఆలోచించాలి."

ఇప్పటికి మీనాక్షి ప్రస్తుతం లోనికి దిగివచ్చింది. 'ఉమ వెర్రిదానిలా ఆమెకు అన్నీ చెప్పేస్తే ప్రమాదం కాదూ?'

"ఏమైంది? ఏమీలేదు" రోషంగా లేచి నిలబడింది. "ఆయన నిర్ణయించిన సంబంధం ఉమ వద్దంటూన్నదని పట్టుదల వచ్చిందాయనకు అవతల వాళ్ళకు మాట యిచ్చానే అని బాధపడ్తూన్నట్లున్నారు. నేను నచ్చజెప్తాగా? నడవండి వెళ్దాం. ఇల్లు జాగ్రత్తమ్మా, ఉమా."

ఒకవిధంగా బలవంతంగానే కదలదీసింది మీనాక్షి. మెల్లమెల్లగా ఆమెకు పూర్వపు మనోస్థైర్యం వస్తూన్నది విధిలేక అసంతృప్తిగానే మీనాక్షిని అనుసరించింది మిసెస్ కైలాసం. రసవత్తరమైన నాటికను పూర్తిగా చూడలేకపోయాననే బాధ మిగిలిపోయింది ఆమెలో.

"అన్నట్టు. ఇప్పుడే వచ్చేస్తా వన్ మినిట్. అహ మీరు రానక్కర్లేదు. కూర్చోండి." బయలుదేరుతూన్న కారును ఆపి మీనాక్షి మరలా లోనికి పరుగెత్తింది.

'నువ్వు రావద్దు' అని స్పష్టంగా చెప్పాక యిక ఆమెను ఎలా అనుసరిస్తుందీ కైలాసం? తల్లి కూతుళ్ళు మళ్ళా ఏమి మాట్లాడుకుంటున్నారో తెలియదు కదా!' లోలోన కారాలు మిరియాలు నూరుకుంటూన్నది.


అయిదు నిముషాలు ఉమకు ఏమేమో చెప్పి, పరుగున వచ్చి కారులో కూర్చున్నది మీనాక్షి.

"ఖంగారు లేదనీ, తన యిష్టప్రకారమే పెళ్ళి జరిపిస్తాననీ ఉమకు ధైర్యం చెప్పి వచ్చాను." అన్నది చెమటలు తుడుచుకుంటూ.

ఆమె చెప్తూన్నది అబద్ధమని మిసెస్ కైలాసానికి తెలుసు.

"ఏం! అంతగా కానివాడినెవడినైనా కట్టుకుంటాననంటోందా ఏం?"

ఆలోచనలలో మునిగిపోయినట్లుగా మీనాక్షి సమాధానం చెప్పటంనుండి



తప్పించుకున్నది.

ఆమెకొరకే ఎదురుచూస్తున్నట్లుగా కారు ఆగగానే పరుగెత్తుకు వచ్చాడు సత్యమూర్తి.

"ఎలా వున్నది యిప్పుడు?" ఏ విధమైన తొట్రుపాటుగానీ, ఆత్రుతగానీ వ్యక్తీకరించకుండా, తన సహజ హుందాతనం కుంటుపడనీయకుండా జాగ్రత్తపడుతూ అడిగింది మీనాక్షి.

"ఇప్పుడిప్పుడే స్పృహ వస్తోంది."

"ప్రమాదస్థితి దాటిపోయిందా?"

"అనే అన్నారు డాక్టరుగారు."

"నేను డాక్టర్‌తో మాట్లాడ్తాను. నువ్వు త్వరగా మా ఇంటికి వెళ్ళు. పాపం, ఉమ ఒక్కతే ఏడుస్తూ కూర్చుని వుంటుంది. ధైర్యం చెప్పు."

"అలాగేనండి. ఇప్పుడే వెళ్తున్నాను."

పరబ్రహ్మంతో నాల్గు నిముషాలు మాట్లాడింది మీనాక్షి.

"ఇప్పుడాయన నానాహంగామా చేయడం. అందరూ విని విషయం రట్టు కావడమూ జరుగుతుంది. ఇంటికి తీసుకు వెళ్దాం. మీరు అక్కడికే వద్దురుగాని."

"కానీ....ఆయన...."

"పరబ్రహ్మంగారూ, పరిస్థితిని అర్థం చేసుకోండి." కఠినంగా ఆదేశించినట్లే అన్నది.

మీనాక్షిపై గౌరవంలేని పరబ్రహ్మం తర్కించలేదు.

"సరే. మీ ఇష్టం" అన్నాడు. "ఒక్క సలహా. ఉమ వివాహం వెంటనే జరిగేట్టు చూడండి. లేకుంటే నా ప్రయత్నమంతా బూడిదలో పోసిన పన్నీరే ఔతుంది."

"ఆయన విషయం నాకు తెలుసు."

తృంచివేసినట్లే అనేసింది మీనాక్షి.

అంతా డేగలాగా గమనించుతూన్న మిసెస్ కైలాసం, మీనాక్షి ధుమధుమలు గమనించి నోరు విప్ప సాహసించలేదు.

20

"ఉమాదేవిగారితో మాట్లాడాలి."

సత్యమూర్తిని ఎగాదిగా చూచాడు నౌఖరు.

"వారి గదిలో వున్నారు. ఇప్పుడెవరితోనూ మాట్లాడననీ, ఫోన్ వచ్చినా డిస్టర్బ్ చేయవద్దనీ చెప్పారు."

"వారి అమ్మగారే నన్ను పంపారు, అర్జంటుగా ఓ మాట చెప్పాలి."

"రండి."

ఉమ గదిని చూపి వెళ్ళిపోయాడు నౌఖరు

నెమ్మదిగా తలుపు తట్టిన సత్యమూర్తికి జవాబురాలేదు, లోనుండి ఎటువంటి శబ్దమూ వినరావడం లేదు.

ఈసారి కొంత గట్టిగా శబ్దం చేశాడు తలుపుల మీద, "ఉమగారూ" అని పిలుస్తూ.

ఇప్పుడూ జవాబు లేదు, ఎటువంటి అలికిడీ లేదు.

అనుమానంతో సత్యమూర్తి తలుపులను బలంగా త్రోయగా. అవి తేలికగానే తెఱచుకున్నాయి గడియవేయనందువల్ల.

ఎదురుగా కన్పించిన దృశ్యం అతడిని కొయ్యబారి నిలబడేట్లు చేసింది.

"ఏమిటి ఉమాదేవీ? ఏమిటా దారుణపు పని?" అని అడుగుతూ ఆమెను సమీపించాడు.

"కన్పిస్తోందిగా? ఉరి! ఉరివేసుకు ఛస్తున్నాను వెళ్ళు. నీకేం పని ఇక్కడ?"

"మీకో మాట చెప్పమని మీ అమ్మగారు పంపారు. ముందు క్రిందికి దిగి రండి ఆ టేబిల్ మీదినుండి "

"ఏమిటది?" కటువుగా అడిగింది.

"ముందు ఇలా రండి. ఆ త్రాడు ఇలా ఇవ్వండి " బలవంతంగానే పెనుగులాడి లాక్కున్నాడు ఆమె చేతిలోవున్న త్రాటిని.

"ఎందుకు నీకు నా గోల? ఎందుకొచ్చావసలు యిక్కడికి? నన్ను చావనియ్యి,

వెక్కి వెక్కి ఏడ్వసాగింది ఉమ. అనుకోకుండా ఎదురైన ఈ విషయ సన్నివేశం సత్యమూర్తిని తాత్కాలికంగా వివశుని కావించిన ఫలితంగా అతడు వివేక శూన్యుడైనాడు.

"ప్లీజ్. ఏడవకండి ఏమిటిదంతా? నాకేమీ అర్థం కావడంలేదు. అక్కడ మీ నాన్నగారేమో ." మాటలు ఎలా పూరింపవలెనో తెలియక ఆగిపోయాడు.

"ఔను." ఉమ శోకం అధికమైంది. "డాడీ నన్ను అసహ్యించుకుంటున్నారు. నన్ను క్షమించరు! చంపేస్తారు. అందుకే నేనే ఛస్తున్నాను."

"ఆత్మహత్య పాపం, వినలేదా? అయినా మీ నాన్నగారికి మీ మీద ఎందుకు కోపం?"

"నువ్వేం చేయగలవ్ ఇవన్నీ విని హేళన చేయడానికా?"

"కాదు. సాయం చేయడానికి."

"నువ్వా?" ఉమ స్వరంలో నేత్రాలలో హేళనా, నిరసనా, "నువ్వేం చేయగలవ్?"

సత్యమూర్తి గంభీరంగా జవాబిచ్చాడు, "ఏదైనా సరే, నేను చేయగలిగినది."

"త్వరపడి వాగ్దానం చెయ్యకు, నిభాయించుకోలేవు. నేనొక తప్పుచేశాను. అది నీ నెత్తిన వేసుకోగలవా?"

"నేను మాట ఇస్తే మాటే, ఏమిటో అది వివరంగా చెప్పండి" తొణకకుండా అన్నాడు.

ఉమ సూటిగా సత్యమూర్తి కనులలోనికి చూస్తూ అడిగింది. "నన్ను పెళ్ళి చేసుకోగలవా?"

అనుకోని అఘాతం తగిలినట్లే బ్రమాన్పడి చూడసాగిన సత్యమూర్తిని చూచి విరసంగా నవ్వింది ఉమ.

"చూశావా మరి? ఏమైంది నీ వాగ్దానం?"

"ఉమా! మీరు ?" మాటలు తడబడ్తున్నాయి సత్యమూర్తికి. భూమ్యాకాశాలు కలిపి గిర్రున తిరుగుతూన్నట్లు కన్పిస్తోంది.

"ఔను." ఉమ స్థిరంగా అన్నది. "నేను నా కడుపులో బిడ్డకు నువ్వు తండ్రివి కాగలవా? అని అడుగుతున్నాను. కాలేవు కదూ? ఇంకెందుకు ఈ డాంబికాలు?"

"ఉమా, తొందరపడకండి అతడెవరు?"

"నీ కనవసరం!"

"కాదు. అవసరమే, అతడితో మీ వివాహం ఎందుకు జరగలేదు?"

"అతడికి అనుకోకుండా మరొకరితో పెళ్ళైపోయింది."

"ఎంతపని చేశారు ఉమా?"

"నిప్పులలో నిలబడి కూడా నీతిని హేళన చేస్తున్నావా?"

"నీకు తెలియని హైసొసైటీ విషయాలగురించి అర్థం నీతులు చెప్పకు. వెళ్ళు. నా దారిన నన్ను చావనీయ్."

అంత చీకాకులోనూ నవ్వు వచ్చింది సత్యమూర్తికి "ఏమిటా హైసొసైటీ విచ్చలవిడితనమా? నీతిమాలి తనమా?

"నీ కనవసరం. వెళ్ళు!"

"ఈ ఆవేశం కట్టిపెట్టి అసలు విషయానికి పరిష్కారం ఆలోచించండి."

అంతలో క్రింద కారు ఆగిన శబ్దం వినవచ్చింది.

"బాబోయ్! డాడీ మమ్మీ వచ్చేసినట్లున్నారు." భయంతో కనుగ్రుడ్లు వెళ్ళ బెడుతూ అంటూన్న ఉమ ముఖంలోని భయాన్నీ ఆరాటాన్నీ జాలిగా చూస్తూన్న సత్యమూర్తికి క్రింద గల్లంతు విన్పడింది.

డ్రైవరూ, మీనాక్షీ భారంగా బలవంతంగా లోనికి తీసుకువస్తున్నారు శివరావును.

వస్తూనే హాలులోని సోఫాపై కూలబడిపోయాడు శివరావు.

నౌకర్లందరూ మీనాక్షి ఆజ్ఞానుసారం బయటికి పోయారు.

శివరావు బిగ్గరగా కేకలు పెడ్తున్నాడు.

"రాక్షసీ! వంశం పరువంతా మంట గలిపావుకదే? ఎందుకింకా నన్ను బ్రతికించావ్? ఏ ముఖంతో లోకాన్ని చూసేది? తీసుకురా గుప్పెడు విషం ఇద్దరం మింగి చద్దాం!!"

"చాల్లెండి. అందరికీ విన్పించేట్టు పరువు తీస్తున్నారు."

"రేపు అందరికీ కన్పించుతుంది కదా నీ పరువు భండారం? నీ సంస్కారం, నాగరికతా అన్నీ మరచి నువ్వూ మామూలు ఆడదానిలాగే డాక్టర్ల వెంట పడ్డావేం? నీ ఐశ్వర్యం, నీ విచ్చలవిడి భావాలూ ఈనాడు ఈ అక్రమ సంతానాన్ని ధైర్యంగా పెంచగలవటే డీయైజీ కూతురా?"

మీనాక్షి తల వాల్చుకున్నది.

"చెప్పు, సమాధానం చెప్పు. లేదా చావు,నన్నూ చంపిపారేయి." రౌద్రంగా లేచాడు సోఫానుండి. "ఏది, ఇంతకూ ఆ భూతం ఎక్కడున్నది?"

శక్తినంతా కూడదీసుకొని పడుతూ లేస్తూ అడుగులు వేస్తూ అల్మైరాలో బట్టల మడతల మాటున దాచిన పిస్టల్ చేతికి తీసుకుని ఉమ గది దెసగా నడుస్తూన్న భర్తను నిర్విణ్ణురాలై చూడసాగింది మీనాక్షి. భర్తలో యింత రౌద్రంకూడా వున్నదని ఆమె ప్రప్రథమంగా తెలుసుకున్నది.

బ్రమాన్పడి నిలబడినదల్లా, అంతలో తెలివి వచ్చినట్లుగా పరుగున పోయి శివ

వీడు మా మేనల్లుడోయ్!!
వాచీలు రిపేరు చెయ్యడంలో అందె వేసిన చెయ్యి!



రావు దారికి అడ్డుగా నిలబడింది, "ఏమండీ మీరు చేస్తున్నది? ఉమ మన బిడ్డ!" అన్నది ఉద్రేకంతో.

"కాదు! ఈ యింటికి చీడపురుగు." అంటూ దారికి అడ్డుగా వున్న మీనాక్షిని త్రోసి పారేశాడు

మెట్లమీద వినవస్తూన్న అతడి ఒక్కో అడుగు ధ్వనీ ఇక్కడ ఉమ ముఖంలో ఒక్కో రకపు ప్రేత కళను తీసుకు వస్తోంది.

"చూశావా? నన్ను నన్ను ఎందుకు చావనీయలేదు నీవు ముందే?" వివర్ణ వదనంతో కంపిత గాత్రంతో అడుగుతూన్న ఉమనూ, సరిగా అదే క్షణంలో వచ్చి గుమ్మం పొడవునా యమధర్మరాజులా నిలబడిన శివరావునూ మార్చి మార్చి చూచాడు సత్యమూర్తి

'ఏమికానున్నది? శివరావుగారు ఉమను చంపి తాను చావడం—లేదా కారాగారానికి పోవడం ఖాయమా? కాదు, వీల్లేదు. నా అన్నదాత, నా ప్రాణదాత —ఆయన కొరకు నేను చేయగలిగినదేమీ లేదా?'

'ఎందుకు లేదు? వున్నది. ఎటువంటి త్యాగమైనా సరే చేయి, నీ ఋణం తీర్చుకో' మనసు హెచ్చరించింది

ఉమ గదిలో సత్యమూర్తి ఎందుకు వున్నాడో అర్థం కాక అంతటి ఆవేశం లోనూ తికమక పడుతూ చూస్తూన్న శివరావు, సత్యమూర్తి ఉమచేయిపట్టి తీసుకు వచ్చి తన ఎదుట నిలబడడంతో మరింత అయోమయమైపోయాడు

"ఉమను క్షమించండి సర్ నేనూ ఉమా వివాహం చెసుకుంటాం."

శివరావు వదనంలో పరుగెత్తిన భావాలు భాషకందనివి.

మీనాక్షి యుక్తిగా మౌనం వహించి, తమాషా చూస్తూ నిలబడింది.

"సత్యం!" అతి బరువుగా అతి నెమ్మదిగా వస్తున్నాయి శివరావు మాటలు. "నువ్వు నువ్వు నేను నమ్మలేకుండా వున్నానే! నేను కలలో కూడా నీ వింత తొందర మనిషివని అనుకోలేదే?"

సత్యమూర్తి తల తిరిగిపోయింది. "శివరావుగారికి అర్థమైన దొకటి—ఉమ పరిస్థితికి కారకుడు తానని అనుకుంటున్నారు! కానీయ్—అదీ ఒకందుకు మంచిదేనేమో?"

వంచిన తల ఎత్తకుండానే మాట్లాడాడు! "క్షమించండి. నన్నేమీ అడగవద్దు, నేనేమీ చెప్పలేను" అంటూనే గబగబా పారిపోయినట్లే వెళ్ళిపోయాడు.

మీనాక్షి గర్వంగా నవ్వుకున్నది.

తల్లి చేసిన సైగ అర్థం చేసుకున్న ఉమ మెల్లగా ప్రక్కగదిలోనికి తప్పుకున్నది.

తన విభ్రాంతిపాటునుండి నెమ్మదిగా తేరుకున్న శివరావు వెను దిరిగి భార్య దెస ప్రశ్నార్థకంగా చూశాడు!

ముఖం నిండా ప్రసన్నతనూ నవ్వునూ పులుముకున్నది మీనాక్షి.

"ఏదో—వయసు పిల్లలు తొందరపడ్డారు. ఏం చేస్తాం—నోరు మూసుకు పెళ్ళి చేయడమే. ఎక్కడో ఎక్కడో ఆకాశంమీద రాకుమారుణ్ని తెద్దామనుకున్నాను నేను, అది యితగాడిని ఎన్నుకుంది ఏం చేస్తాం? తలవ్రాత!" నుదురు కొట్టుకుంది. "ఎప్పుడూ లేనిది ఇవాళ మీరు నా కంటే ఆవేశపడ్డారు ఇక ఏమీ మాట్లాడకండి—ఉమ చిన్నబుచ్చుకుంటుంది, తరవాత ఏర్పాట్లు చూడాలి."

"పేదవారిని మానవులుగానే గణించిన మీనాక్షి యిలా మాట్లాడుతూన్నదంటే ఇంక సందేహ మేమిటి? ఉమా సత్యం ప్రేమించుకున్నారన్న మాట!" గట్టి నమ్మకం కుదిరింది శివరావుకు.


అంతవరకూ ప్రేక్షకుడుగా వుండిపోయిన పరబ్రహ్మం విషాదంగా నవ్వుకుంటూ నిష్క్రమించాడు.

21

"ఏమిటి బాబూ యిదంతా? నాకేమీ అర్థం కావడంలేదు" ఆందోళనగా గద్గద గాత్రంతో అడుగుతూన్న తల్లి దెస సూటిగా తలెత్తి చూడలేక పోయాడు సత్యం.

"అమ్మా. శివరావుగారికోసం ఏమైనా సరే చేయమని నువ్వేకదా ఆజ్ఞాపించావ్?"

"అది సరే పోనీ యిద్దరూ యిష్టపడి వివాహం చేసుకుంటున్నారు. బాగానే వున్నది—కానీ ఆర్భాటం వద్దు, రిజిష్టర్ పెళ్ళి కావాలన్నావట? శివరావు



గారు బాధపడ్తున్నారు...."

సరిగా అదే సమయంలో శివరావు ప్రవేశించాడు. "ఆఁ అదేకాస్త మీరు నచ్చ జెప్పాలమ్మా ఇంట్లో ప్రథమంగా జరుగుతూన్న వివాహం....ఏం తక్కువనీ?"

"విన్నావా సత్యం?" బాబుగారిని నువ్వు ఏనాడూ నొప్పించడం నాకు అంగీకారం కాదు."

"నన్ను క్షమించండి." ఈ సత్యం ఏనాడూ మిమ్మ బాధించే కృతఘ్నుడు కాగలడని కలనైనా అనుకోవద్దు మీరు. నేను దైవ సమంగా గౌరవించే మీరు నా కాళ్ళు కడగడం నేను సహించలేను; నాకు ఈ పాత పద్ధతులు కూడా అంత యిష్టం వుండవు 'అందుకే సివిల్ మేరేజ్' అన్నాను.''

శివరావు చలించిపోయాడు. వర్ణనాతీతమైన ఆనందంతో తల మునకలౌతూ, మాటలు రాక సత్యమూర్తిని రెండుచేతులా పట్టుకొని చెంతకుతీసుకొని కొన్ని క్షణాలు కనులు మూసుకొన్నాడు.

"భద్రమ్మగారూ, ఏనాటి పుణ్యమో యిటివంటి ఆణిముత్యానికి జన్మనిచ్చారు. నా అదృష్టం కొలదీ యిటువంటి అల్లుడు దొరికాడు."

"బాబుగారూ! అంతపెద్ద మాటలు వద్దు, తండ్రిలేని వాడిని యింత చేశాను. ఇక మీ బిడ్డలలో ఒకడుగా చూచుకోండి, ఏ చిన్న పొరపాట్లున్నా మరచి పోయి." డగ్గుత్తికతో అన్నది.

"ఎంత మాట! మీకు అటువంటి శంకలు వద్దమ్మా....చూడు సత్యం....పెళ్ళి విషయంలో నీ మాటను నేను కాదనలేదు. మరి బ్రహ్మాండమైన విందు యివ్వదలచు

కున్నాను. ఇది మాత్రం నీవు కాదనరాదు. సరేనా?"

"మీ యిష్టం."

"మరి మనం ఏర్పాట్లు చేసుకోవాలి కదా ."

శివరావు వెళ్ళిపోయాక అన్నది భద్రమ్మ.

"వద్దమ్మా. ఏమీ వద్దు."

భద్రమ్మ నివ్వెరపోయింది. "ఒక్కగానొక్క ఓడ్డవు శక్తి కొలదీ "

"ఔనమ్మా " నిట్టూర్పుతో అన్నాడు సత్యమూర్తి. "ఈ ఒక్క కొడుకు పెళ్ళి చూడాలని నీవు ఎన్నాళ్ళనుండి తపస్సు చేస్తున్నావో నాకు తెలుసు కానీ క్షమించు. మన తరఫు నుండి ఏ ఆర్భాటమూ, అట్టహాసమూ వద్దు."

"సత్యం!"

"అమ్మా. ప్రస్తుతం నీకు నేనేమీ చెప్పలేను నీకింత నిరుత్సాహం కలిగించవలసి వస్తుందని నేనూ ఏనాడూ అనుకోలేదు."

కళాహీనవదనంతో, నీరసంగా అడుగులు వేస్తూ తన గదిలోనికి పోతూన్న కుమారుని ధోరణి ఏమీ అంతుపట్టలేదు భద్రమ్మకు.

'వివాహం అనగానే ఎక్కడలేని ఉత్సాహంతో ఉరకలు వేసేదిపోయి, ఇంత నిర్లిప్తంగా మారిపోయాడేమిటి?'

22

అంగరంగ వైభోగంతో, అతిథుల రాకపోకలతో, దివ్యాలంకరణతో విరాజిల్లుతూన్న భవనాన్ని విస్మయంతో చూస్తూ నిలబడిపోయింది సుందరి టాక్సీ దిగుతూనే!

సత్యమూర్తి ఇచ్చిన టెలిగ్రాం చూచుకొని ఆమె నిల్చున్నపాటున బయలుదేరి వచ్చింది ఏదో అశుభాన్ని శంకించుతూ, ఆమె రాకగురించి ఎవరికీ తెలియదు గనుకనే స్టేషనుకు కారు పంపలేదు

'హమ్మయ్య! ఏమీ కీడు జరగలేదు ' గుండె సవరించుకుని తృప్తిపడింది

'బహుశః మమ్మీ ఏదో బ్రహ్మాండమైన పార్టీ యిస్తూన్నదనుకుంటాను. ఏ విదేశంనుండి వచ్చిన పెండ్లికానున్న యువకులకో?'

హుషారుగా లోనికి నడిచింది.

ఆమె కనులు ముందు తండ్రికొరకు గాలించాయి.

అల్లుని మహోన్నత భావాలను సగర్వంగా అందరికీ చెప్తూన్న శివరావు సుందరిని గమనించలేదు

"ఆఁ. ఈ రోజుల్లో కూడా ఏమిటీ ఎక్కువ తక్కువలూ, నిప్పుచుట్టూ తిరగటాలూ, మంత్రాలూనూ? మనం సివిలైజ్డు అయ్యిండీ అటువంటి పాతపద్ధతులను ప్రోత్సహించకూడదు, అల్లుడి కాళ్ళు కడిగి పిల్లనివ్వడమంటే మనం తక్కువవాళ్ళమని చాటుకోవడమేగా? ఛ, ఎంత అవమానం అది తెలుసుకుంటే' అందుకే మేము ఇలా

మాంజి చేశాం."

అనర్గళంగా ఉపన్యాసమిస్తూన్న మీనాక్షి స్త్రీ బృందంలో కప్పడిపోయి ఉన్నది సుందరిని గమనించినవారూ, పలుకరించినవారూ లేరు.

'ఏమిటీ హడావుడి? ఏమి జరిగింది విశేషం?' ఒంటరిగా నిలచిన సుందరి అక్కడ తాను పరాయిదాననూ అక్కరలేనిదాననూ అనే న్యూనతాభావం కలి అంతలోనే ఆ బాధ ఎదిగిపోయింది కూడా.

'ఇంతటి వేడుకలో మైమరచి నా గురించి కారు కూడా స్టేషన్‌కు పంపలేదు పోనీ— నన్ను రమ్మని టెలిగ్రాం ఇచ్చిన సత్యమూర్తిగారేరి? ఆఫీస్‌లోని తదితః ఉద్యోగులూ, సిబ్బందీ అందరూ కన్పిస్తున్నారు కానీ సత్యమూర్తిగారు కన్పించరేం అక్క ఏదీ?'

అంతలో శివరావు అటుగా వచ్చాడు ఎవరో అతి గౌరవనీయ వ్యక్తిని లోపలి ఆహ్వానించటానికి

"డాడీ" సుందరి ఎనలేని ఉత్సాహంతో చిన్న పిల్లలా ఒక్క అంగలో తండ్రి వద్దకు దూకింది.

"వచ్చేశావామ్మా? నువ్వులేని ఇల్లు ఇల్లులాగే లేదసలు." అతి ప్రేమగ

ింక్కన జేర్చుకున్నాడు.

"టెలిగ్రాం చూడగానే మీ ఆరోగ్యం ఎలాగున్నదోనని ఖంగారుపడిపోయి. ద్చేశాను కూడా డాడీ." తండ్రిని రెండు చేతులా చుట్టివేసి కబుర్లు ప్రారంభించింది. ఇంతకూ ఏమిటీ హడావుడి డాడీ?"

"ఉమ పెళ్ళమ్మా!"

"ఇంత తొందరగా?" అతి ఆశ్చర్యం ప్రకటించింది.

"హల్లో సుందరమ్మా." అసలైన వ్యక్తి మిసెస్ కైలాసం ప్రత్యక్ష్యమైంది.

అలాటి అపురూప సమయాలలోనూ అతి ముఖ్యమైన ఘట్టాలలోనూ ఇద్దరి ండుమ ఆకస్మికంగా అవతరించడమూ, అసహ్యకరంగా మాట్లాడడమే ఆవిడ ప్రత్యేకత.

ఆమెను చూస్తూనే అసహ్యకరమైన వస్తువును చూచినట్లుగా శివరావు మరో సైపుగా నడిచాడు.

తప్పించుకోలేని సుందరి తప్పనిసరిగా ఆమె వాచాలతను వింటూ నిలబడింది.

"మీ అక్కయ్యలాగే నువ్వూ గప్‌చిప్‌గా చేసేసుకుంటావా, మమ్మల్నందర్నీ ిలిచి అక్షతలు వేయించుకుంటావా?"

'ఏమిటి వింటున్నాను? గప్‌చిప్‌గా చేసుకుందా అక్క పెళ్ళి? మమ్మీ క్షమించిందా అక్క అటువంటి పనిచేస్తే?'

మిసెస్ కైలాసం ఇంకా వాగుతూనే వున్నది.

"ఏమోలే, ఆ కుర్రాడి వెంట నువ్వు తిరగడం చూచి నువ్వేమైనా మోజులో పడ్డావేమో అనుకున్నాను కానీ ఇలా మీ అక్క ఎగరేసుకుపోతుందనుకోలేదు గడ్డిలాగా, పాపం అందుకే మరీ నువ్వు అంత 'డల్'గా వున్నావు!"

'ఏమిటి వింటూన్నది తాను?'

కొయ్యబారినట్లే అయిపోయింది సుందరి

"వచ్చావా సుందరీ?" అంటూ అటువచ్చిన మీనాక్షిని చూచి కైలాసం భార్య మాట మార్చింది.

"ఏరీ? కూతురూ అల్లుడూనూ? అతిధులంతా వచ్చేసినట్లున్నారు?"


"ఆఁ ఆఁ అదుగో వస్తున్నారు." అంటూ మేడ మెట్లదెస చూచింది

ఆ జంటను చూచిన సుందరి తాత్కాలికంగా మొద్దుబారినట్లుగా అయిపోయింది. కనులు కదలికను కోల్పోయాయి, మెదడు తన ధర్మాన్ని విస్మరించింది. సుందరి తన అస్థిత్వాన్నే మరచింది కొంత తడవు

'ఏమిటిది?'

'నా కనులు సరిగానే చూస్తున్నాయా?'

'ఇది యదార్థమేనా?'



'ఇలా ఎలా జరిగింది??'

తల తిరిగిపోతూన్నది భూతాలవంటి ప్రశ్నలతో, మరి క్షణం కూడా అక్క నిలబడలేక పరుగునపోయి తన గదిలో పడింది.

తనువూ మెదడూ కూడ మొద్దుబారినట్లే పోయాయి.

"ఏమిటలా పడుకున్నావ్? ఒంట్లో బాగుండలేదా? అవతల అంత విందు జరుతూంటే?"

తల్లి ప్రశ్నించుతూ లోనికి రావడం గమనించిన సుందరి చటుక్కున గ వైపు తిరిగింది అశ్రువులను దాచుకోవటానికి కాదు. తల్లిపై అసహ్యంతో, ఆ ముఖం చూడటానికి కూడా ఇష్టంలేక.

"పాపం, ప్రయాణంలో అలసి వచ్చింది. పోనీవే. రెస్టు తీసుకోనీయి." ష ష్ఠీ అనడమూ, ఇరువురూ ఆ గదిలోనుంచి వెళ్ళిపోవడమూ జరిగింది.

ఆలోచన వెంట ఆలోచన, ప్రశ్న వెంట ప్రశ్నా తరుముకు వస్తూన్నా సుందరి మస్తిష్కంలో.

'సత్యమూర్తీ, నేనూ కలసి తిరుగుతున్నామని తెలిసి మమ్మీ చెంపపెట్టు సత్కరించింది. నౌకర్లతో, బీదవాళ్ళతో చనువుగా వుండరాదని ఆదేశించింది

'మరి ఈ బీద యువకుని మమ్మీ అల్లునిగా ఎలా అంగీకరించింది?

'మమ్మీకంటే గర్విష్ఠి అయిన అక్క సత్యమూర్తిని ఎలా భర్తగా స్వీకరించింది? అసలు ఈ ఇరువురూ ఏనాడూ మాట్లాడుకోగా నేను చూడలేదు. మరి వివాహ

ుబరూ ఎలా వచ్చింది?

'నాకు అన్ని నీతులు బోధించిన సత్యమూర్తి, నా ప్రేమను కాదని ఎందుకిలా ువర్తించాడు?

'అసలు ఈ పెళ్ళి ఇంత హఠాత్తుగా ఎందుకు జరిగింది?'

అన్నీ ప్రశ్నలే. సమాధానాలు తెలియని ప్రశ్నలు.

హాలులో చప్పట్లు, కోలాహలం విపరీతంగా వినవస్తున్నాయి.

సుందరి లేచి వెళ్ళి కిటికీ తెర కొద్దిగా తొలగించి చూచింది.

ఉమ ముఖం మహానందంతో వెలిగిపోతోంది. సత్యమూర్తి గంభీరంగా న్నాడు. అభినందనలు చెప్తూన్న అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూన్న అతడి కనులు ప్రయత్నంగా గవాక్షం మీదికి మరలాయి.

క్షణకాలం సత్యమూర్తి చూపులూ, సుందరి చూపులూ కలుసుకున్నాయి.

సుందరి నేత్రాలలోని లక్షలాది ప్రశ్నలను ఆ ఒక్క క్షణంలోనే అతడు చదవ ుగాడు.

తీరని బాధాజ్వాలలతో దగ్ధమౌతూ, ఏడుస్తూన్న ఆమె హృదయ వేదనను ుడా చదవగలిగిన అతడి మనసు మూలిగింది.

ఖంగారుగా చూపులు త్రిప్పివేసుకున్నాడు.

ఇక్కడ కిటికీ తెర వాలిపోయింది.

సత్యమూర్తి కనులలో కదులాడుతూన్న క్షమాపణా అభ్యర్థనలను సుందరి హించలేకపోయింది.

వ్రక్కలౌతూన్న హృదయాన్ని చేతితో అదిమిపెడుతూ గోడకు జేరగిలబడి యిన ఆమెకు హాలులో వారి మాటలు కలగాపులగంగా వినవస్తున్నాయి.

"చిన్నచిన్న విషయాలకు కూడా అట్టహాసంగా పార్టీలు ఇచ్చే మీనాక్షి కూతురి ళ్ళి ఇక ఎంత బ్రహ్మాండంగా చేస్తుందో అనుకున్నాను. ఏమిటంటారు ఇంత చిప్‌గా ...?"

"ఏదో వుంటుంది. తర్వాత తర్వాత బయల్పడుతుంది." గుంభనమైన నవ్వు.

"తమక్రింద అంత చిన్న నౌఖరీ చేస్తూన్న వాడితోనా పెళ్ళి? అవ్వ!"

"నాకుగదా అసలు సంగతి తెల్సు!" అది మిసెస్ కైలాసం గొంతు అని ష్టంగా గుర్తించ గలిగింది సుందరి.

అతి జాగ్రత్తగా ప్రాణాలు ఉగ్గబట్టి వినసాగింది సుందరి.

కొంతసేపు మిసెస్ కైలాసం ఏవో గుసగుసలు పోతూన్న సవ్వడి. ఒక్క టూ స్పష్టంగా వినరాలేదు.

"వ్వాట్? నిజం??" శ్రోతలు తమ కొంపలేవో మునిగిపోయినట్టే విభ్రాంతితో

అడుగుతున్నారు.

"ఆc. ఏమనుకుంటున్నారు మీరు మరి? ముసలాడు మందు మ్రింగి ప్రాణం కూడా తీసుకోబోయాడు. ఆ పిల్లని పరీక్షగా చూడండి తెలియడంలా? బీదవాడు గనుక డబ్బుకు కక్కుర్తిపడి ముడిపెట్టుకుంటున్నాడు! అయినా మనకెందుకులెండి? గోడలకు చెవులుంటాయి!"

ఈ మాటల అంతరార్థం ఏమిటో ఎంత ఆలోచించినా బోధపడలేదు సుందరికి. 'ముసలాడు విషం మ్రింగటం'— అంటే ఏమిటి? తాను అంతగా పూసుకు తిరిగే తన హై సొసైటీ స్నేహితులంతా చాటుగా ఎలా విమర్శిస్తూ ఎంత అల్పంగా మాట్లాడు కుంటారో మమ్మీ వింటే బాగుండును!'

23

వివాహమై నాల్గురోజులైనది.

విందు వినోదాల అలజడీ, అతిధి అభ్యాగతుల తాకిడీ తగ్గింది.

ఎప్పటివలెనే మహారాణివంటి మీనాక్షి హంగామా, ఆగడమూ నిర్విఘ్నంగా, దరాగా సాగిపోతున్నాయి.

శివరావు వదనం పూర్వమెన్నడూ లేనంత ప్రశాంత సంతోషాలతో వెలిగి పోతోంది.

'ఏ ఆనందమూ, ఆహ్లాదమూ ఎరుగని దౌర్భాగ్యురాలను నేనే. నా జన్మ ఏమి జన్మ?' తననుతానే నిందించుకున్నది సుందరి.

కానీ తనవంటి దౌర్భాగ్యజీవి ఆ ఇంట మరొకరున్నారనీ, అయితే అతడు పురుషుడు కావటంవల్ల గరళాన్ని ధీరోదాత్తంగా దిగమ్రింగి గంభీరంగా కన్పట్టు తున్నాడనీ ఆమెకు తెలియదు.

సుందరి మాట్లాడవలెనని ఎంత ప్రయత్నించినా సత్యమూర్తి కావాలనే తప్పుకు తిరుగుతున్నాడు. ఆమె పరిసరాలలో వున్నదని తెలిస్తేనే ఆమడదూరం పారిపో తున్నాడు.

"ఉమ చక్కటి భర్తను ఎన్నుకున్నది. నాకు చాలా సంతోషంగా వున్నది. ఇటువంటి అల్లుడు వుంటే ఎవరికైనా నిశ్చింతే." అని శివరావు మనఃపూర్వకంగా ఇద్దరు ముగ్గురు ఆత్మీయులతో అనడం వినిన సుందరి మనసు మూగగా ఏడ్చింది.

'అలస్యం, అమృతం విషం' అన్న సామెత తన విషయంలో అక్షరాలా ఋజువైంది

'డాడీ మగవారు. నా మనసు గ్రహించకపోవచ్చు కాని మమ్మీ నా హృదయాన్ని తెలుసుకోలేదనడం అబద్ధం. తెలిసీ ఇలా ఎందుకు చేసింది?'

[సశేషం]

అంతర్యాలం

అదొక చిన్న పీ హెచ్ సీ. ఆ పీ. హెచ్. సీ ఉన్నదొక పల్లెటూరిలో ఆ హాస్పిటల్‌లో ఓ డాక్టరూ, తదితర పరివారమూ వున్నారు. ఆ పీ హెచ్ సీ. లో ఓ వేక్సినేషన్ డిపార్ట్‌మెంట్. అందులో ఓ ఉద్యోగి

ఉదయం ఎనిమిది గంటలయింది. ఓ ఇంటి ముందు ఆగి తలుపుతట్టాడు శంకర్రావు అతనే వేక్సినేషన్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగి.

తలుపు తెరుచుకుంది

"అమ్మా! అందరూ క్షేమమేనా?"

"ఆఁ! అందరూ బాగానే వున్నారండీ."

వెంట తెచ్చుకున్న లావుపాటి బౌండ్ పుస్తకంలో ఆల్ ఆర్ గుడ్ అండ్ హెల్తీ ఎక్కించబడింది.

మరో ఇంటికి

"ఏవేఁ! నీ ఇంట్లో అందరూ బాగేనా?" తేడా పలకరింపులో

"బాఁనే వున్నాడు బాఁవూ నీ దయ వల్ల."

మరో ఇంటికి. ఆ ఇంట్లో పల్లెటూరి వాతావరణం ప్రతిబింబిస్తోంది ఓ ప్రక్కన గొడ్లచావిడి. మరోపక్క ధాన్యంగాదె, వరండా స్తంభానికి కట్టబడిన ఓ బుల్లి ఆవూ, దాని మలమూత్రాలు ఇంకో ప్రక్క వంట చేస్తూన్నారనడానికి నిదర్శనంగా అక్కడ దట్టంగా పొగా అలాటి చోట రోగంతో పడుకున్న పిల్లవాడు

కడుపునొప్పితో మెలికలు తిరిగిపోతూన్న ఆ పిల్లవాణ్ణి శంకర్రావుకి తీసుకువచ్చి చూపించారు.

"అరరే! ఎప్పట్ణించమ్మా వీడికి " సంగతీ సందర్భాలు తెలుసుకొని, "వీడికీ మందు పట్టండి మూడు పూటలా. ఇదిగో ఈ ఇంజక్షన్ యిస్తాను. రాత్రికి తగ్గిపోతుందిలే." భరోసా ఇచ్చాడు.

* * *

"ఏమండీ! రాజుకి పొద్దున్న అన్నం తిన్నదగ్గర్నుండీ కడుపులో నెప్పటండీ. పొద్దున్న యిలా అన్నం తిని వెళ్ళాడో లేదో వెంటనే వచ్చి కడుపులో నొప్పని ఒకటే ఏడుపు "

రాజు శంకర్రావుకి లేకలేక కలిగిన కొడుకు. అతనికేమయినా అయితే శంకర్రావు ప్రాణాలు విలవిలలాడిపోతాయి.

గాభరా పుట్టింది అపెండిసైటిస్ యేమోనని భయం. ఇరవై నాలుగ్గంటల లోగా ఆపరేషన్ చేయకపోతే పిల్లవాడి ప్రాణానికే ప్రమాదం ఏం చెయ్యాలి? తనదగ్గర మందులిస్తేనో. అమ్మో? టైము రాత్రి ఎనిమిది. ఇపుడు కర్తవ్యమేమిటి?

శంకర్రావు భుజాన పిల్లవాణ్ణి వేసుకొని డాక్టరుగారింటికి బయలుదేరాడు.

కాని

సాయంత్రం అయిదుగంటలకే డాక్టరుగారు విశాఖపట్నం కే జీ. హెచ్.కి వెళ్ళేరుట.

కారణం. ఆయన మూడో కొడుక్కు కడుపునొప్పి విపరీతమైపోతే పట్నంలో పెద్ద డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళేరుట

—వేణు



ఫుట్‌బాల్

ఇచ్ఛాపురపు రామచంద్రం

"అయ్యగారు రమ్మంటున్నారండీ" శుభ వార్త కాస్తా చెప్పేసి వెళ్ళిపోయాడు వెంకటస్వామి.

విసుక్కుంటూ సీటులోంచి లేచాడు గోపాలం.

అతనికి ఆకలిగా వుంది.

ఆఫీసరు పిలిచాడంటే భయంగా వుంది.

జంకుతూ గడియారం చూసుకున్నాడు. లంచ్ టైముకింక పది నిముషాలే వుంది.

భోజనానికి వేళ ఔతూంటే యిప్పుడే పిలవాలా?

మధ్యాహ్నం పిలవరాదూ? ఆఫీసర్లకి ఆకలుండదు. హృదయమూ ఉండదు.

తలుపులు మెల్లగా తోసి ఆఫీసరు ముందు నిలబడ్డాడు నేరస్థుడిలా.

"ఏమిటీ డ్రాఫ్టు హెడ్డాఫీసుకి వెళ్ళే కాగితాలయినా ఒక్క దగ్గరపెట్టుడు రాయక పోతే ఎలాగ?" అలా మొదలుపెట్టి ఇరవై నిముషాలపాటు నానా చీవాట్లూ పెట్టి—ఎత్తిపొడిచి — చివరకు — "భోం చెయ్యడానికి తప్ప మరెందుకూ పనికి రా"వని సెలవిచ్చాడు లంచ్ టైములో గోపాలానివి పది నిముషాలు పైగా తినేసి.

గుండెలో అవమానం

కడుపులో ఆకలి

రెండూ మండించేస్తున్నాయి గోపాలాన్ని. ఇలా జరిగాక యింటికెళ్ళి అన్నం తిని వచ్చి—లేటయినందుకు మళ్ళీ చీవాట్లు తినవలసివస్తుందని—ఇంటికెళ్ళే ఆలోచన మాని (ఆఫీసరు పుణ్యమా అని)హోటలు వేపు నడవసాగాడు.

ఎండ మండిపోతూంది

గోపాలం గుండె మండిపోతూంది.

తన పుణ్యకాలం (లంచ్ టైము)లో అన్యాయంగా పది నిముషాలు తినేసిన ఆఫీసరుమీద స్వగతంలో శాపాలు విసురుతూ మహచెడ్డ ఆకలిగా హోటల్లోకి వచ్చి భోజనం టికెట్టు (ఫుల్ మీల్) కొనుక్కుని కుర్చీలో కూలబడ్డాడు నీరసంగా, నిస్త్రాణగా.

చద్దన్నం తిన్నమ్మకి మొగుడాకలి తెలియదట. సర్వర్‌కి గోపాలం ఆకలెలా తెలుస్తుంది?

తాపీగా ఆకువేసి—నీళ్లు పెట్టాడు. ఆ సర్వరేశ్వరుడిది నిదానమే ప్రధానమన్న ప్రిన్సిపల్‌లా ఉంది. ఫస్ట్ ఐదు నిముషాలు తీసుకుని అన్నీ వడ్డించి—అప్పుడు తీసుకువచ్చాడు అన్నం.

అంతవరకూ గోపాలం ఎలా నిగ్రహించు కున్నాడో అతనికే తెలియదు. సర్వరు అన్నం కప్పు ఆకులో బోర్లించడమే తడవు ఆత్రుతగా దండయాత్ర



"ఒద్దు బాబూ నా మాట విని తిరిగిపో. ఏం లాభంలేదు. మధ్యాహ్నమే ఇన్కంటాక్స్ వాళ్ళొచ్చి పోయారు."

ప్రారంభించాడు.

ఆకలి రుచి ఎరుగదన్నది-అతని విషయంలో ఓడిపోయింది. గోపాలానికి—

అన్నం—అధ్వాన్నంగా ఉంది.

పప్పు—ఉప్పు నిండిపోయింది.

సాంబారు—బోరుగా ఉంది.

రసం—నీరసంగా ఉంది.

పచ్చడి—చప్పగా ఉంది.

కూర—ఘోరంగా క్రూరంగా ఉంది.

సర్‌ప్రయిస్ విజిట్‌కి వచ్చిన ఆఫీసరుకి—ఒక్క గుమాస్తా కూడా పని చెయ్యకుండా కనిపిస్తే ఎంత కోపం వస్తుందో గోపాలానికి ఆకులోని అన్ని పదార్థాలమీదా అంత కోపమూ వచ్చింది.

కాని—

ఆ పదార్థాలు — నిర్జీవాలు.

"సర్వర్ —" కసిగా కేకవేశాడు.

తన ధోరణి తనదే అన్నట్లు నిదానంగా నిముషం నడచివచ్చాడు సర్వర్.

"ఏమిటీ తిండి? తినమనా, తగలెయ్యమనా?" అరిచాడు గోపాలం.

ఆకలి—కోపాన్ని పదమూడు పెట్టి హెచ్చవేసేస్తుంది.

"నేను సప్లయర్ని. మీ సగభాగాన్ని కాను. ఇది—హోటలు. మీ ఇల్లు కాదు. కనుక—మీరలా గొంతుచించుకోడం పద్ధతికీ. సభ్యతకీ కూడా విరుద్ధం. వడ్డించడం వరకే నా డ్యూటీ. అది నేను సరిగానే నిర్వర్తించాను. తినడం మీ విధి. అది మీరు నెరవేర్చలేకపోతే నేను చేయగలిగేదేమీలేదు. మీ టికెట్ నంబరు రెండు వందల పదహారు. మీరు కంప్లయింట్ చేయదలచుకుంటే—చెయ్యి కడుక్కుని మానేజర్ని కలుసుకోండి."

హుంకరించి—ఆకు మడిచేసి — లేచిపోయాడు గోపాలం.

పేదవానికోపం పెదవికి చేటు.

హోటలుమీద కోపం హంగర్‌కి చేటు.

గోపాలం ఆకలి తీవ్రస్థాయినందుకుంది. ఆకలినీ, అవమానాన్నీ భరించడం ఎవరి తరం?

అవసరమయితే శంపు చీటి గీకి పారెయ్యొచ్చులే అనుకుని యింటికి నడిచాడు.


ఆకలి. ఆకలి. ఆకలి.

కోపంగా తలుపు తట్టాడు.

విసుక్కుంటూ—"ఎవరు?" అంటూ కేకవేసింది శ్రీమతి.

"నేనే." అరిచాడు గోపాలం.

"నేనంటే?"



"నేనంటే — గోపాలాన్ని. నీ మొగుణ్ణి."

విమల తలుపుతీసింది.

"ముందు అన్నం పెట్టు. కడుపు మండిపోతూంది."

తెల్లబోయి — "ఇంతవరకూ మీరు రాకపోతే యిక రారేమో అనుకుని పని మనిషికి వేసేశాను. చద్దెన్నం ఉన్నట్లుంది. చూసొస్తా " అందామె.

విసురుగా ఆమె చెయ్యందుకుని — "నాకు చద్దెన్నం పెడతావా!" అని గర్జించాడు గోపాలం కీ. శే. వేమూరి గగ్గయ్యలా.

"మరేం చెయ్యమంటారు? మీ ఆకలి నాకు తెలుసు ఇప్పుడు బియ్యం పడేసినా ఉడికేవరకూ ఆగలేరు."

"మొగుడికి — కట్టుకున్న మొగుడికి వేడన్నం పెట్టాలన్న వివేకమేనా లేకపోయిందన్న మాట నీకు!"

"వేళాపాళా లేకుండా వచ్చేవాళ్ళకి వేడివేడిగా వడ్డించగలగడానికిది యిల్లా? హోటలా? నేను యిల్లాల్ని. హోటలు వాణ్ని కాను. పోనీ, హోటల్లోనే తిని రాలేకపోయారా యీ పూటకి?"

గోపాలం అవాక్కయిపోయాడు.

తనకి తెలియకుండానే విమల చెయ్యి వదిలేశాడు.

విమల వంటింట్లోకి వెళ్ళిపోయింది.

హోటలువాడు ఇంటికి పొమ్మన్నాడు.

ఇల్లాలు హోటలుకి పొమ్మంటూంది.

అటు హోటలు

ఇటు ఇల్లు

రెండిటికీ మధ్య తనో ఫుట్‌బాల్.

అసలు — మగవాడికి అధికారమూ, స్వేచ్ఛా ఎక్కడున్నాయ్?

ఈ ప్రపంచం అనే గ్రౌండులో మగవాడు వొట్టి ఫుట్‌బాల్ మాత్రమే.

"సరే. ఆ చద్దెన్నమే తగలెయ్ నా మొహానికి." అంటూ వంటింట్లోకి నడిచాడు గోపాలం

పాపం, గోపాలం!

★

సమాధి-పునాది

ప్రకాశం కళ్ళు తెరచి చూసేసరికి ఎదురుగా చెల్లెలు మాలతి! యథాలాపంలో అదాటుగా చూశాడేమో తన కంటే కూడా పెద్దదిగా కనిపించింది ఆమె! చిన్నప్పుడు తను మాలతిని ఎత్తుకొని మోశాడు. బొమ్మలు ముందుపెట్టి ఏడవకుండా ఆడించాడు! నిన్న మొన్నటి వరకు పరికిణీలు, జాకెట్లు-ఇప్పుడు ఆరేసి గజాల చీరలే కట్టేస్తోంది! నిజంగా ఆడపిల్లలు ఎంతలో ఎంతెదిగిపోతారు!

సావిత్రీ అంతేనేమో! చూసి యాడాదిపైనయింది మాలతికంటే కూడా కొంచెం భారీ మనిషి మరి. ఇపుడు తను గుర్తుపట్టగలడో లేదో ఆమెను!

హరి పర్సనాల్టీ బాగుంటుంది. అందుకు తగ్గట్టే తెలివితేటలు కాబట్టే ఈ గడ్డు కాలంలో కూడా తేలిగ్గా ఉద్యోగం దొరికింది. ఎంతటి అదృష్టం వాడిది!

"నాకు ఉద్యోగం దొరికింది ప్రకాష్ నిన్ను గురించీ నేను ఆలోచిస్తూనే ఉన్నాను. మొదట్నుంచీ మామయ్య మా కుటుంబానికి చేసిన సహాయం జన్మ జన్మలకూ మరువరానిది. ఆయన మీద గౌరవం కొద్దీ నేను మాలతిని చేసుకోవటానికి ఇప్పటికీ సిద్ధంగా ఉన్నాను అయితే, నువ్వూ నా చెల్లెలు సావిత్రిని చేసుకు తీరాలి. మన రెండు పెళ్ళిళ్ళూ ఒకే ముహూర్తాన ఒకే వేదికమీద జరగాలి ఇది అనారోగ్యంతో బాధపడుతున్న మా అమ్మ కోర్కె. బహుశా అత్తయ్యా కూడా ఇలాగే భావిస్తూ ఉంటుందను కొంటున్నాను." అంటూ రెండు మాసాల క్రితం హరి ఉత్తరం వ్రాశాడు. నిజంగా వాడిదెంత మంచి మనసు!

"ఈ వేళ నీపుట్టిన రోజు గుర్తుందా అన్నయ్యా?" మాలతి ప్రశ్నకు ఉలిక్కిపడ్డాడు ప్రకాశం.

గుర్తుఉంది కాని ఆ వుత్సాహం లేదు ప్రకాశానికి 'అయినా, ఆ ఆడంబరాలన్నీ ఉన్నవాళ్ళకుగాని నిరుద్యోగి తనకేమిటి?' అనే మౌనంగా ఊరుకుండిపోయాడు అతడు.

"అన్నాయ్! నిరుద్యోగం, దారిద్ర్యం-ఇది మన జీవిత సమస్యలు ఒక్క-రోజులో తీరిపోవాలంటే తీరిపోవు అందుకని కనీసం ఈవేళ్టికైనా నీ నిరాశ-నిట్టూర్పులను కట్టిపెట్టి త్వరగా తెమిలి తలంటి పోసుకో." ఆరిందాలా చెప్పింది మాలతి.

రూపంలోనే కాదు. గుణంలో కూడా చెల్లాయి తనకంటే పెద్దదేమో అనిపించింది ప్రకాశానికి.

"ఒరేయ్ అబ్బాయ్, ఈవేళ నీ పుట్టిన రోజు కట్టెపుల్లలు అయిపోయాయి

మరి వేణ్ణీళ్ళు పెట్టలేదురా." స్నానానికి నీళ్ళు పెడుతూ అంది ప్రకాశం తల్లి బాధగా స్వరంపెట్టి.

"పరవాలేదులే అమ్మా కాసిని కుంకుడునీళ్ళు నెత్తిన పోస్తే- చన్నీళ్ళే పోసుకుంటాను వేణ్ణీళ్ళకు ఇదేమయినా చలికాలమా?"

తల్లిని తాత్కాలికంగా తృప్తిపరచ టానికి అలా మాట్లాడినా ప్రకాశం గొంతు బొంగురుపోక మానలేదు చివరిలో.

* * *

"అన్నయ్యా ఉత్తరం" మాలతి ఉత్తరం తెచ్చి ఇచ్చి లోపలికెళ్ళింది మళ్ళీ.

ఆతృతగా ఉత్తరాన్ని చింపాడు. అది సావిత్రి దగ్గర్నుంచీ వచ్చింది తన సావిత్రే!

అక్షరాలు చక్కగా ఉన్నాయి. దృష్టి చకచక పారింది.

"ప్రకాశం బావకు,

నమస్కారాలు. బావా ఇక్కడొకచోట ఏదో ఉద్యోగం ఖాళీగాఉందట వెంటనే బయలుదేరి రావలసిందిగా అన్నయ్య నీకు వ్రాయమన్నాడు మాలతిని అడిగినట్లు చెప్పగలవు. అత్తయ్యకు నా వందనములు తెలుపగలవు అమ్మ ఒంట్లో ఇంకానలతగానేఉంటోంది. నీవు వెంటనే బయలుదేరి వస్తావుకదూ? ఎదురుచూస్తూంటాం.

సావిత్రి."

చాలా క్లుప్తంగానే ఉన్నా ఆ ఉత్తరం ప్రకాశాన్ని సంతోషంలో ముంచివేసింది. తనకు ఉద్యోగం దొరకబోతోంది! అతడి కాళ్ళ క్రింద ఆనటంలేదు.

"అమ్మా! చెల్లాయ్!" అక్కణ్ణుంచే పెద్దగా అరిచాడు పట్టలేక.

అతడి ఆ పిలుపుకు అదిరిపడి వంటింట్లో చేస్తున్న పనులు ఎక్కడివక్కడ వదిలివేసి హాలులోకి పరుగెట్టుకొచ్చారు మాలతి,



సరస్వతమ్మలు.

* * *

ప్రకాశం ఎక్కిన రైలుపెట్టె అంత రద్దీగా లేదు కూర్చోవటానికి తేలికగానే సీటు దొరికింది. తాపీగా కూర్చున్న తర్వాత కలిసొచ్చే రోజువస్తే నడిచొచ్చే కొడుకు పుడుతాడన్న సామెత టక్కున గుర్తు వచ్చిందతడికి. మరి లోగడ ఎన్ని సార్లు గంటల తరబడీ నిలబడి ప్రయాణం చేయలేదు అదే రైల్లో.

విండో ప్రక్కన సింగిల్ సీటులో కూర్చున్నాడు ప్రకాశం. బయటకు చూస్తే టెలిగ్రాఫ్ స్థంభాలు, చెట్లు, కొండలు అన్నీ గిర్రున తిరిగిపోతున్నట్లు కనిపిస్తున్నాయి. అంతకు మించిన వేగంతో ఆలోచనలు.

తను ఉద్యోగంలో చేరి నిండా రెణ్ణెల్లయినా కాలేదు! అప్పుడే మరోళ్ళకు బ్రతుకు తెరువుచూపే స్థితిలోకి వచ్చాడంటే నిజంగా హరి ఎంత తెలివికలవాడు! తనని గురించి ఇంత తొందరగా ఉద్యోగ ప్రయత్నం చేయటం- ఇది వాడి స్వార్థం కదూ?

ఎలా అవుతుంది? తన చెల్లెల్ని వాడు చేసుకోవటం లేదూ మరి? ఇవేం కావు. వస్తుతః వాడికి బంధుప్రీతి ఎక్కువ ముఖ్యంగా చనిపోయిన తన తండ్రిపట్ల వాడికి కల అచంచల విశ్వాసం.

మామయ్య హరికి చిన్నతనంలోనే పోయాడు. ఎటూ దిక్కుతోచని స్థితితో ఉన్న పార్వతి అత్తయ్యను, ఆమె బిడ్డలను తన తండ్రి ఆదుతున్నాడు. నెలనెలా కొంత డబ్బు ఇస్తూండేవాడు. కేవలం ఆ డబ్బుతోనే బ్రతకలేదని ఆమెకు ఒక కుట్టుమిషన్ కొనిపెట్టాడు. కుట్టుపనిలో లోగడ కొంత అనుభవం ఉండటంవల్ల అత్తయ్యకు అదో చేదోడు వాదోడు అయింది. అలాగే కష్టపడి తన బిడ్డలను చదివించింది. ఏ కారణం వల్లో సావిత్రి స్కూల్ఫైనల్ వరకు చదివింది కానీ పరీక్షలు వ్రాయలేదు. హరి మాత్రం డిగ్రీ సంపాదించాడు.

తన కొడుక్కు ఉద్యోగం దొరికింది. కూతురికి పెళ్ళి కాబోతోంది. ఇంకేమిటి అత్తయ్యకు తక్కువ?

అమ్మ? ఆవిడకు మాత్రం ఇంకేం లోటు? తనకు ఉద్యోగం దొరకబోతోంది. చెల్లాయిని హరి చేసుకోబోతున్నాడు!

అయితే, నాన్న అకస్మాత్తుగా గుండె ఆగి చనిపోయిన తర్వాత- ఈ రెండేళ్లుగా తాము నరకమే అనుభవించారు. ఏదో నాన్న పేర ఉన్న ఇన్సూరెన్స్ డబ్బు కొంత రావటంవల్ల ఇంతకాలమూ అదోలా గడిచింది. ఇపుడు ఆ డబ్బూ అయిపోయింది. బ్రతుకే సమస్య.

ఇటువంటి కష్టసమయంలో తమ కుటుంబాన్ని ఆదుకోబోతున్నాడు హరి. నిజంగావాడు తన పాలిట దైవం.

* * *

ఆ ఇంట్లో అడుగుపెట్టిన ప్రకాశానికి ముందుగా మంచంలో ఉన్న పార్వతమ్మ కనిపించింది.

"ఎవరూ? ప్రకాశమా? రా బాబూ." ఆవిడ కంఠం చాలా నీరసంగా ధ్వనించింది.

ప్రకాశం వెళ్ళి పార్వతమ్మ ప్రక్కన

కూర్చొని, "నువ్ మంచంలోంచీ లేవటం లేదా బొత్తిగా?" అడిగాడు.

"అంత లేవలేని స్థితి ఏంలేదు. ఏదో ఒంట్లో నీరసంగా ఉంటే పడుకున్నాను." మామూలుగానే అన్నది పార్వతమ్మ

అప్పుడే లోపల్నుంచీ వచ్చింది సావిత్రి

"నువ్వా బావా! ఇదేనా రావటం?!" అడిగింది తలుపువార నిలబడి.

"అవును సావిత్రీ బాగున్నావా? నువ్వు వ్రాసిన ఉత్తరం నిన్ననే అందింది" అంటూ లేచి సావిత్రికి దగ్గిరగా వచ్చాడు ప్రకాశం.

"వెంఎనే బయిలుదేరి వచ్చేశావన్న మాట!" అంది సావిత్రి అదోమాదిరి నవ్వుతూ

"నువ్వెప్పుడు ఉత్తరం వ్రాశావే ప్రకాశానికి?" అయోమయంగా అడిగింది పార్వతమ్మ.

"మొన్న వ్రాశాలే. అయినా అన్ని విషయాలూ నీకెందుకు?" అని తల్లిని విదిలించికొట్టి, "వంట చేస్తున్నాను. లోపలకు రా బావా మాట్లాడుకొంటూ కూర్చుందాం" అంది సావిత్రి

ఇక తనకు ఏమీ పట్టనట్లు ఊరుకొంది పార్వతమ్మ. పెరట్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కువచ్చి సావిత్రివేసిన పీటమీద గోడకు ఆనుకొని కూర్చున్నాడు ప్రకాశం

"హరి ఏడి సావిత్రీ? ఈ రోజు ఆదివారం ఆఫీసుకు శలవుకదా?" అడిగాడు

"ఏమో ఎక్కడికి వెళ్ళాడో చెప్పి వెళ్ళలేదు, ఎప్పుడు వస్తాడో తెలియదు." జవాబిచ్చింది



"అద్సరే గాని... ఆ బాకెట్ పీస్ ఎక్కడ తీశావు? చెవి రింగులు బంగారమేనా?? చీర డిజైన్ బాగుంది...
ఎంతండి...???"

తర్వాత సంభాషణ ప్రకాశం తల్లి, చెల్లెలు. వాళ్ళ యోగక్షేమాల మీదకు మళ్ళింది.

"అత్తయ్యనూ, మాలతినీ కూడా తీసుకువస్తే బాగుండేది."

"నీ ఉత్తరంలో వాళ్ళను రమ్మని లేదుగా!" నవ్వుతూనే అన్నాడు.

సావిత్రి ముఖం అదోమాదిరి మారింది.

అంత కలుపుగోలుగా మాట్లాడుతున్న ఆమెతో ఇంకేమేమో మాట్లాడాలని పరుగులు తీస్తున్నది ప్రకాశం ప్రేమ హృదయం.

* * *

మధ్యాహ్నం మూడుగంటలకు ఆదరాబాదరాగా వచ్చాడు హరి. నట్టింట్లో సావిత్రితో మాట్లాడుతూ కూర్చున్న

ప్రకాశాన్ని చూసిన అతడి ఆశ్చర్యానికి అంతులేదు.

"ప్రకాష్! నువ్వెప్పుడు— ఎలా వచ్చావ్!"

హరి విగ్రహాన్ని చూసిన తొలి క్షణంలో పట్టరాని ఆనందం కలిగినా, మరుక్షణం అతడు వ్యక్తంచేసిన ఆశ్చర్యానికి విస్తుబోయాడు ప్రకాశం.

ప్రకాశంలో వస్తున్న మార్పుల్ని గమనించి వెంటనే అందుకొంది సావిత్రి.

"అదేమిటి-నువ్వేగా ఉత్తరం వ్రాయమంది? నేనే వ్రాశాను. నువ్వు ఇప్పిస్తా నన్న ఉద్యోగం మీద గంపెడు ఆశపెట్టుకొచ్చాడు బావ" అని వెనక్కు తిరిగి చూడకుండా లోపలకు వెళ్ళింది ఆమె

"ఓహో" అని ఊరుకున్నాడు హరి. అతడి ముఖం ఎలాగో ఉందప్పుడు.

"ప్రొద్దుననగా వెళ్ళావు ఇప్పుడా వచ్చేది? సెలవురోజుకద? ఇల్లు, తల్లి, చెల్లి ఎవరూ నీకు అక్కరలేదన్నమాట!" పార్వతమ్మ కొడుకుమీద నిష్టూరాలాడింది.

తల్లివైపు ఒకసారి చూశాడు కానీ మారు మాట్లాడలేదు హరి.

"నీ మౌన వ్రతమేమిటో అంతుబట్టకుండా ఉంది. సరే ఫోంచేయలేదు గామలు వెళ్ళు. అమ్మాయ్ సావిత్రీ" లోపలకు కేక వేసింది పార్వతమ్మ.

"అన్నీ సిద్ధం చేసిపెట్టాను, వెళ్ళి తినమను" అంటూ తిరిగి అక్కడికే వచ్చింది సావిత్రి.

"వాణ్ణి వెళ్ళి తినమంటున్నావా? మొగవాడు వాడెలా పెట్టుకుతింటాడే? రాను రాను నువ్వు మరీ పెంకిఘటానివై పోతున్నావ్" కోపంగా చూసింది పార్వతమ్మ కూతురివైపు.

"అమ్మా! .. నీకెన్నిసార్లు చెప్పాలి? నా విషయంలో సావిత్రి ఎలా ప్రవర్తించినా నువ్వు కలిగించుకోవద్దు" అని త్వర త్వరగా వంటింటివైపు వెళ్ళాడు హరి.

హరి అవస్థను చూసిన ప్రకాశానికి ఎంతో జాలి అనిపించింది. ఆ వెంట మాలతి గుర్తుకు వచ్చింది. ఏవేళకు ఇంటికి వచ్చినా చెల్లాయయితే తననలా అనగలిగేదా? మరి ఎక్కడొచ్చింది సావిత్రిలో లోపం? ఆమె పెరిగిన వాతావరణమా? హరి మనస్తత్వం నచ్చక అలా ప్రవర్తిస్తోందా?


పైగా సావిత్రి తనకు వ్రాసిన ఉత్తరం గురించి అత్తయ్యకు తెలియనే తెలియదట! మరి హరికీ తెలుసో తెలియదో? అటూ ఇటూ కాకుండా ఉంది వాడి సమాధానం. అయితే ఆమె తనని ఇక్కడకు ఎందుకు రప్పించినట్లు. ఆలోచిస్తున్నాడు ప్రకాశం.

* * *

సాయంత్రంఅలా షికారుగా పార్కుకు వెళ్ళారు ప్రకాశం, హరీ.

చక్కటి ఉద్యోగం దొరికింది. సావిత్రి పెళ్ళికి ఇబ్బందిలేదు అయినా హరి అదోమాదిరి నలతగా, ఏదో పోగొట్టుకున్నట్లు దిగులుగా కనిపించటం చూసి ప్రకాశం రకరకాలుగా ఊహిస్తూనే వున్నాడు.

ఒకవేళ వాడు ఏమైనా ప్రేమ వ్యవహారంలో పడ్డాడా? సావిత్రి అందుకు ప్రతిబంధకం అయిందా? మాలతిని చేసుకోవటం ఇష్టంలేదా? అవును. అంతే



అయివుంటుంది. సావిత్రిని తను చేసుకొంటే మాలతిని వాడు చేసుకు తీరాలి. ఈ నిబంధనకు కట్టుబడకపోతే తను సావిత్రిని చేసుకోడు. అన్నగా బరువు బాధ్యతలు తీరవు అనుకున్నాడేమో? అది వాడి భ్రమే. ఇష్టంలేని పెళ్ళిచేసి చెల్లాయి బ్రతుకును నరకం చేయగలడా తను?.... ఇక సావిత్రి అంగీకరిస్తే నిర్నిబంధంగా తను చేసుకోవటానికి సిద్ధం ఆమెను....

తన ఊహలను, నిర్ణయాలను హరి ముందు పెట్టాడు ప్రకాశం.

"ఛ. ఛ. అదేంలేదు ప్రకాష్. నా మనసు మరొకరిదైతే నీకు లోగడ అలా ఉత్తరం వ్రాసేవాణ్ణే కాదు" అన్నాడు హరి.

"ఇది పైమాట ముఖస్తుతికొద్దీ అలా అంటున్నావేకానీ నీ ఆంతర్యంవేరు."

"లేదు....నీ వూహ పొరబాటు."

"నేన్నమ్మను. నీ పరధ్యానము, ఆ దిగులు నన్ను మభ్యపరచాలని చూడకు హరీ. జీవితాలతో మనం చెలగాటలాడుకో కూడదు." తీక్షణంగా చూశాడు ప్రకాశం.

"సరే. నీవు ఏ విధంగానైనా ఊహించుకోనన్ను...." అని నిట్టూరుస్తూ లేచాడు హరి. అతణ్ననుసరించాడు ప్రకాశం.

"నీ ఉద్యోగం గురించి ప్రయత్నిస్తాను. అప్పుడే వెళ్ళకు. నాలుగు రోజుల పాటు ఉండు ప్రకాష్" అన్నాడు హరి నడుస్తూ. తర్వాతా అతడే "నేను ఒక మిత్రుణ్ణి కలుసుకోవాలి ఆరు గంటలకు. నువ్వు ఏదైనా పిక్చరుకు వెళ్ళు. థియేటర్ దగ్గరకు వచ్చి కలుస్తాలే" అన్నాడు.

సరే అని పిక్చరుకు వెళ్ళాడు ప్రకాష్. షో వదిలిన తర్వాత థియేటర్ బయటకు

వచ్చి హరికోసం చూశాడు కాసేపు నిల బడి. జాడలేదు. ఒక్కడే ఉస్సూరంటూ ఇంటికి తిరిగివచ్చాడు.

తలుపులు దగ్గరకు వేసి వున్నయ్ పార్వతమ్మ వంటరిగా పడుకొనివుంది. సావిత్రి కనిపించలేదు లోపల

"సావిత్రి ఎక్కడకు వెళ్ళిం దత్తయ్యా!" అడిగాడు మెలకువలోనే ఉంది పార్వతమ్మ.

"ఎవరో స్నేహితురాలింటికట మీరటు వెళ్ళారు. అదిటు వెళ్ళింది ఏమిటో వీళ్ళ తిరుగుళ్ళు? ఈ చివరిదశలో నన్ను క్షోభ పెడ్తున్నారు ప్రకాష్. వీళ్ళిద్దరూను " కన్నీటి పర్యంతమైంది ఆమె.

అత్తయ్యవైపు జాలిగా చూడటం మినహా పెదవి కూడా కదపలేదు ప్రకాష్.

" నువ్వు అన్నం తినలేదుగా పద ప్రకాష్. నేను వడ్డిస్తాను" అంటూ లేవ బోయింది పార్వతమ్మ

"వద్దులే అత్తయ్యా హరి, సావిత్రి వచ్చాక ముగ్గురం కలిసి తింటాంలే" అని ప్రక్కనే వున్న వాలుకుర్చీలో చేరగిలబడి రోడ్డుమీదకు చూస్తూండిపోయాడు ప్రకాష్

పార్వతమ్మ అతణ్ణి మరి వత్తిడిపెట్ట లేదు భోజనానికని

అలా చూస్తూ చూస్తూండగానే ప్రకా శానికి కునుకుపట్టింది. ప్రక్కింటి గోడ గడియారం టంగ్‌టంగ్‌న పదకొండుసార్లు మ్రోగింది అప్పుడే రోడ్డుమీద సైకిల్ రిక్షా బెల్ గణగణమని చప్పుడైంది. అఘాటున మెలకువ వచ్చి కళ్ళు తెరిచాడు ప్రకాశం.

రిక్షావాడికి డబ్బులిచ్చి లోపలకు వస్తోంది సావిత్రి.

"సాయంత్రం ఒక్కదానికీ ఇంట్లో ఏమీ తోచక అలా ఒక స్నేహితురాలింటికి వెళ్ళాను. దాని బలవంతంమీద సినిమా తప్పలేదు అయితే ఏం? ఒక దెబ్బకు రెండు పిట్టలు. నా స్నేహితురాలు ఉందే- దాని తండ్రి ఒక పొలిటిషియన్. మంచి లీడరు నీ పరిస్థితి అంతా చెప్పాను. అందుకు అదెంతో జాలిపడింది. డెఫ నెట్‌గా రికమండ్‌చేసి వాళ్ళ నాన్నగారి ద్వారా నీకు ఏదో ఒక ఉద్యోగం ఇప్పించి తీరుతానంది. ఇది ఖాయం. నువ్వింక నిశ్చింతగా ఉండొచ్చు బావా!" అంది ఆమె తనకు తానుగా కల్పించుకొని.

ఆ మాట, ఆ తీరు—సావిత్రి చెప్పిన దాంట్లో వీసమెత్తు అబద్ధం లేదనిపించింది ప్రకాష్‌కు. బ్రతుకుమీద ధైర్యం పూర్తిగా ఏర్పడింది అతడిలో అప్పుడే

అప్పుడే హరి వచ్చాడు?

"సారీ ప్రకాష్! నే వెళ్ళిన పని తెమల లేదు ఎంతకూ అందుకే థియేటర్ దగ్గర నీకు కలవలేకపోయాను." అన్నాడు.

"దానిదేముందిలే హరీ! దట్సాల్ " అని ఊరుకున్నాడు ప్రకాశం.

గుట్టు వప్పగించి అందర్నీ కనిపెడు తున్నదేమో పెదవి విప్పటంలేదు పార్వ తమ్మ

* * *

మూడు రోజులు అదోమాదిరి గడిచి పోయాయి.

గడిచిన ఆ మూడురోజుల్లోనూ ఉదయం ఆఫీసుకని నాలుగు మెతుకులు తిని వెళ్తున్న హరి రాత్రి ఏ పది పదకొండు

గంటలకో ఇంటికి వస్తున్నాడు. సావిత్రి కూడా సాయంత్రం ఆరు అయ్యేసరికి తన మిత్రురాలి ఇంటికని వెళ్ళి దాదాపు హరి వచ్చేసమయానికే గూటికి చేరుకొంటోంది

ఇంట్లో ఒంటరిగా మిగులుతున్న ప్రకాష్ పార్వతమ్మ గోడు వినలేకుండా ఉన్నాడు.

నాలుగోనాడు ఇలా కాదని హరి అయిష్టంగా మొహంపెట్టినాగాని లెక్క చేయకుండా అతడివెంట ఆఫీసుకు వెళ్ళాడు ప్రకాష్.

ఆఫీసులో కూడా హరి అంత ఉత్సాహంగా కనిపించలేదు. మౌనంగానే తన పనులు ముగించుకో సాగాడు. సాయంత్రం ఆఫీసు వదిలాక "సరేపద. నేనూ ఇంటికే వస్తున్నాను" అని ప్రకాష్‌తో కలిసి ఇంటికి వచ్చాడు

సావిత్రి అంతకుముందే బయటకు వెళ్ళినట్లు చెప్పింది పార్వతమ్మ.

"అహఁ" అని ముభావంగానే ఊరుకుండిపోయాడు హరి

ఇద్దరూ గదిలో ప్రశాంతంగా కూర్చున్నారు.

"ఒరేయ్ హరీ, నేను వచ్చిందగ్గర్నించీ చూస్తున్నాను నువ్ చాలా మారిపోయావురా. ఆ మార్పు ఎందువల్ల వచ్చిందో తెలియటంలేదు నన్నే మిటో దూర దూరంగా నెట్టిపారేయాలని చూస్తున్నావు ఎక్కడికక్కడ" అన్నాడు మనసులో ఉండబట్టలేక ప్రకాష్.

హరి ముఖం పేలవంగా మారింది. అయినా మౌనాన్ని వదల్లేదతడు.

అదే అదును అనుకొని ఇంకా చాలా



"అయ్యో... మళ్ళీ... ఆఁ... నాకిక ప్రమోషన్లూ ఇంక్రిమెంట్లూ లేకుండా చేశావు గదా!"

మాట్లాడాడు ప్రకాష్. "నీవల్ల అత్తయ్య ఎంత వేదన చెందుతోంది? వేళకు ఇంటికివస్తే ఆవిడ మనసుకెంత శాంతి లభిస్తుంది? నీవు ఇంట్లో ఉండి కులాసాగా కబుర్లు చెబుతుంటే ఆ స్నేహితురాలనీ, ఈ స్నేహితురాలనీ సావిత్రి ఎందుకు వెళ్తుంది?" అనడిగాడు

"అమ్మ చేసుకున్న పుణ్యంఅలాంటిది. నువ్వు అనుకుంటున్నావుగానీ, ప్రకాష్, నేను ఎటూ వెళ్ళకుండా ఇంట్లోనేవున్నా, చెల్లాయి తన స్నేహితురాండ్ర ఇళ్ళకు వెళ్ళకుండా ఉన్నా ఈ ఇంటి పరిస్థితింతే. దీన్నిమించి అడక్కు. నేను చెప్పలేను" అన్నాడు హరి కంటతడితో.

ఆ మాటలు ప్రకాష్‌కు బోధపడలేదు. ఏమనుకున్నాడో హరి, వెంటనే తన మాటలను తిప్పేసుకున్నాడు.

"నా అంతర్యమేమిటంటే త్వరగా

నీకు ఉద్యోగం దొరకాలి. చెల్లాయికి పెళ్ళి కావాలి. ఈ ఇంటికి మాలతి రావాలి అప్పుడే మాకు ప్రశాంతత లభించేది నేను ప్రస్తుతం మాస్పుకోరే మనిషిని ప్రకాష్" అంటూ

ఆ రాత్రి కొంచెం తొందరగానే ఇంటికి వచ్చింది సావిత్రి వచ్చిన చాలా సేపటివరకు ఆమె ఎవరితోనూ ఏం మాట్లాడలేదు. చివరకు ఏదో తప్పదన్నట్లు ప్రకాష్‌ను అన్నానికి పిలిచింది. అతనితో పాటు హరీ వచ్చాడు ఇద్దరికీ వడ్డించింది

అందరూ పడుకున్నారు. నట్టింట్లో వరుసన మంచాలు వేసి వున్నాయి.

అప్పుడు టైమెంతయిందో తెలియదు. ఎవరిదో చేయి తన మీద పడేసరికి ఉలిక్కిపడి లేచాడు ప్రకాశం

"నేనే బావా!" సన్నగా అంటూ చనువుగా ప్రక్కన కూర్చొంది సావిత్రి

ఖంగారుపడి అటూ ఇటూ చూశాడు ప్రకాశం. ఒక ప్రక్క పార్వతమ్మ మరో ప్రక్క హరి పడుకొని ఉన్నారు, నిద్ర పోతూ

"నీతో ఒక విషయం చెప్పాలి మా స్నేహితురాలి తండ్రిని కలిసి మాట్లాడాను ఆయన ఈవేళే ఢిల్లీ వెళ్తున్నారట పదిరోజులవరకు రాకపోవచ్చు తిరిగి వచ్చాక మాత్రం నీ సంగతి తప్పక చూస్తానన్నారు. చూడటమేమిటి! నీకు ఉద్యోగం ఖాయమే. ఇక ఈ పదిరోజులూ ఇక్కడ ఉన్నా సరే. లేదా మీ వూరు వెళ్ళి వచ్చినా సరే నీ ఇష్టం ఇది చెప్పటానికే నిన్ను లేపాను" అంటూ లేచింది సావిత్రి.

"సరే సావిత్రీ అయితే నేను ఇంటికే వెళ్తాను. మీ స్నేహితురాలి తండ్రి వచ్చాక ఒక ఉత్తరం వ్రాయి తప్పకుండా వస్తాను" అన్నాడు ప్రకాష్.

"అలాగే" అని వెళ్ళి పడుకొంది సావిత్రి

* * *

"పోస్ట్!" అన్న కేక విని బయటకు టకు వచ్చాడు ప్రకాష్ ఓ కవరు ఇచ్చి వెళ్ళిపోయాడు పోస్టుమాన్.

'సావిత్రి వ్రాసిందా! తను వచ్చినిండా మూడు రోజులైనా కాలేదు. అప్పుడే! ఆ మిత్రురాలి తండ్రి ఢిల్లీనుంచీ పదిరోజుల దాకా రారని చెప్పింది. మరి! ఏమిటో విశేషం' అని ఆశ్చర్యంగా కవరుచించి ఆతృతగా చదువసాగాడు.


"ప్రకాశం బావకు,

నమస్కారములు. నాకు తెలుసు. నీవు ఈ వుత్తరం చూసి ఎంతో ఆశ్చర్య పోతావ్. నా స్నేహితురాలి తండ్రి ఢిల్లీ నుంచీ పదిరోజుల దాకా రారని చెప్పి నీవు మీ వూరు వెళ్ళిన మర్నాడే దీన్ని వ్రాస్తు న్నాను. అవసరం అనిపించింది మరి__

అదృష్ట దురదృష్టాలు 'టైమ్'నుబట్టి బయట పడుతూంటాయి. కాలానికి ఎదురీదాలను కోవటం వ్యర్థ ప్రయాసే. కాదంటావా'

బావా! నిన్ను నేనేమిటి. అన్నయ్యే మిటి ఇద్దరం మభ్యపరిచాం. నీ ముందు నటించాం. అమ్మ మాత్రం ఏ పాపం ఎరుగని పుణ్యాత్మురాలు. ఆమెను అపార్థం చేసుకోకు. అసలు విషయం చెప్పబోయే ముందు దానికి అనుసంధింపబడియున్న మా యింటి పరిస్థితి కొంత ప్రస్తావించక

నడుం నొప్పి డాక్టర్!!



తప్పదు.

నీకు తెలుసు. మాది పేద సంసారం. మీనాన్న సహాయ సహకారాల మీదే నాన్న పోయింది మొదలు మేం బ్రతుకుతున్నాం. అమ్మకూడా ఒళ్ళు దాచుకోకుండా మిషను కుట్టి అంతో ఇంతో సంపాదించేది. నాన్న బ్రతికున్నప్పుడు అన్నయ్య గారాల బిడ్డగా పెరిగాడు. అమ్మ కూడా వాణ్ని పల్లెత్తు మాట అనకుండా చూసేది. మరి వాడిది ఏ రాతితో చేసిన హృదయమో మా పేదరికాన్ని, అమ్మ రెక్కల కష్టాన్ని గుర్తించే వాడు కాదు. ఎంత డబ్బూ వాడి ఖర్చులకే సరిపోయేది కాదు. నేను స్కూల్‌ఫైనల్ వరకు చదివాను. అయితే పరీక్షలు వ్రాయలేకపోయాను. ఎందుచేతనంటావ్? పరీక్ష ఫీజు కట్టకపోవటమే. నా పరీక్షల ఫీజుకని దాచిన డబ్బును వాడు ఎక్స్‌కర్షన్ పేరిట ఏదో ఊరు వెళ్ళటానికి అమ్మమాట వినకుండా, నా పరిస్థితిని గురించి ఆలోచించకుండా వెళ్ళాడు. ఆ తర్వాత నేను ఆ పరీక్ష పూర్తిచేయలేక పోయాను.

అన్నయ్య చదువులు పూర్తయ్యాయి. ఈలోగా అమ్మ ఆరోగ్యం చెడిపోయింది. అది వరకులా నెలనెలా డబ్బు పంపటానికి మామయ్యలేడు. పేదరికం అంటే ఎట్లా వుంటుందో నెమ్మది నెమ్మదిగా వాడి అనుభవంలోకి రాసాగింది. అదివరకు లక్షాధికారి బిడ్డలా విలాసంగా బ్రతికిన వాడు ఇప్పుడు కూటికి గతిలేనివాడుగా చలామణికావటం-ప్రిస్టేజీ ప్రశ్నవచ్చింది. బయట నలుగురిలో ఏదో ఉద్యోగం సంపాదించి తీరాలని విశ్వప్రయత్నం చేశాడు. వాడి ప్రయత్నం ఫలప్రదం కాలేదు.

పరిస్థితులు ఇలా వుండగానే ఒకరోజు ఇంటికి ఎంతో హుషారుగా వచ్చాడు. "చెల్లాయ్! రేపు మనమిద్దరం ఒకచోటుకు వెళ్ళాలి, రడీగా ఉండు" అన్నాడు. 'ఎక్కడికి?' అంటే, 'నీకు ఉద్యోగం

దొరకబోతోంది' అన్నాడు. 'బి. ఎ. లు, ఎం. ఎ. లు చదివిన నీలాంటి వాళ్ళకే గతిలేదు. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష కూడా ప్యాసుకాని దానికి- నాకెవరిస్తారు?' అన్నాను. 'అదికాదు చెల్లాయ్. ఒక ప్రైవేట్ కంపెనీ, వా ... లేడీ క్యాండిడేటు కావాలిట. స్కూల్ ఫైనల్ వరకు చదివి ఉంటే చాలు ప్యాసయి తీరాలన్న నిబంధనలేదు. నీకెందుకు- నేను చెప్పినట్లు విను. అటు అమ్మ మంచంలో ఉంది. నాకు ఎక్కడా ఉద్యోగం దొరికేట్లు లేదు. కనీసం నీకయినా ఈ జాబ్ దొరికితే మన కష్టాలు కొంతవరకు తీరతాయి ' అన్నాడు జాలిగా ముఖంపెట్టి. ఇక నేనేం మాట్లాడలేదు. పైగా అనుకోని అదృష్టంగా ఉద్యోగం దొరకబోతోంది! ఆ రాత్రి నాకు దొరకబోయే ఉద్యోగం గురించీ, అక్కడ నేను నడుచుకోవలసిన రీతుల గురించీ ఆలోచిస్తూ పడుకున్నాను.

మర్నాడు సాయంత్రం ఆరుగంటలు ప్రాంతంలో నన్ను ఒక ఇంటికి తీసుకు వెళ్ళాడు. ఆ ఇంట్లో ఒక నడివయస్కుడు- అతడే ఆ ప్రైవేట్ కంపెనీకి మేనేజరు అని పరిచయం చేశాడు అన్నయ్య. నన్ను అక్కడ కూర్చోబెట్టి 'ఇప్పుడే వస్తాను ఉండు చెల్లాయి' అని ఏదో పని వున్నట్లు బయటకు వెళ్ళాడు. అయిదు నిమిషాలు. వాడు తిరిగిరాలేదు.

బావా! నిజంగా అన్నయ్య అంతటి స్వార్థపరుడు మరొకడు ఈ భూమ్మీద ఉండడేమో. తను స్వర్గశిఖరాలను చేరుకోవాలని నన్ను యమకూపంలోకి తోసేశాడు. అక్కడ వంటరిగా మిగిలిన నా స్థితిని గురించి ఏం చెప్పమంటావు? కామాంధుడైన ఆ నడివయస్కుడి చేతిలో నా బ్రతుకే బలైంది. జీవితమే శూన్యమయింది.

రాత్రి పదిగంటలకు ఒళ్ళు తెలియని స్థితిలో రిక్షామీద ఇంటికిచేరాను. అన్నయ్య ముఖం చాటువేసి గదిలోంచీ బయటకు రాలేదు. ఆనాడే నేను బలవంతానా ప్రాణం తీసుకోవలసింది. కానీ, విపరీతమయిన చలిజ్వరం ఇంటికి వచ్చి అలా మంచం మీద పడిపోయాను. అంతే వారంరోజుల వరకు లేవలేదు. నేను జ్వరంనుంచీ తేరుకొనే సరికే అన్నయ్యకు ఉద్యోగం వచ్చినట్లు తెలిసింది. అప్పుడే వాడి ప్లాను ఏమిటో నా కర్థమైంది. ఆంతర్యం తెలిసీ వాడితో నేనిక ఏంమాట్లాడలేదు ఉద్యోగం దొరకలేదని మాత్రమే అమ్మకు తెలుసు. నా పతనం ఆమె ఊహకుకూడా అందని విషయం.

ఎప్పటికప్పుడు ఈ బ్రతుకుమీద విరక్తి కలిగి చనిపోదామనుకుంటాను. కానీ, ఏమిటో బలహీనత, దానికి మూలం మంచంలో ఉన్న అమ్మ. అయినా మనిషి ఏ పనిచేసినా ఒకానొక ఆవేశంలో చేస్తాడు. ఆ సమయం దాటిపోతే అది చెయ్యలేడు. అలాగే తయారయింది నా జీవన్మరణ సమస్య.

ఒకరోజు నాఆలోచనలలోకి అత్తయ్య, మాలతి, నీవు అందరూ వచ్చారు మామయ్య పోయాడు. పాపం నీవు ఉద్యోగం దొరక్క అవస్థపడుతున్నావు. ఎలాగో నేను చెడిపోయినదాన్నే. పగిలిన అద్దాన్ని నేను. నా సమాధిమీద స్వార్థ

పరుడు అన్నయ్యే పునాది వేసుకున్నాడు. నీ సంగతి నాకు తెలుసు. నువ్వు ఉత్తము డవు. అలాంటి నీకు నా చేతిలో పనిచేసి పెడితే? అందుకే రప్పించాను. ప్రయ త్నాలు చేశాను. కానీ ఫలించకపోయాయ్ అవి. ఇక లాభంలేదని నిన్ను మాయ పుచ్చి మీ వూరు వెళ్ళిపోమ్మన మన్నాను.

తను దిగజారిపోయిన అన్నయ్య నిన్నూ దిగజార్చాలని చూశాడు. అందుకే మాలతిని తను చేసుకోవటానికి మనిద్దరి పెళ్ళి అడ్డుపెట్టి ఉత్తరం వ్రాశాడు వాడు. నా సలహా ప్రకారం మాలతిని అన్నయ్యకు ఇచ్చి చెయ్యకు. ఇతరంగా సంబంధాలు చూడు. ఎందుకంటే ఈవేళ స్వంత చెల్లెల్నే తన అవసరానికి ఉపయోగించు కున్నవాడు, రేపు మరోకారణాన తాళికట్టిన పెళ్ళాం అనికూడా చూడకుండా భార్యను కూడా అమ్ముకోగలడు!

బావా! బయటి పరిస్థితులు నీకూ తెలుసు లక్షలకొలదీ నిరుద్యోగులు పేరుకు పోతున్నారు దేశంలో. వీళ్ళందరికీ ఉద్యో గాలు దొరకటం ఇప్పట్లో జరిగే పనికాదు. ఉద్యోగం దొరకలేదని నిరుత్సాహపడి చదివిన చదువును వ్యర్థం చేసుకోకు. కష్టపడి ఏదో కితిన సంపాదించి నీ వాళ్ళను పోషించి సంతోషపెట్టు. నా అన్నయ్య తనపిచ్చి ఊహలకు స్వస్తిచెప్పి ఏ రిక్షానో త్రొక్కి- ఇంట్లో గంజినీళ్ళు త్రాగినా నేను ఎంతో ఆనందించేదాన్ని. కానీ వాడు నా జీవితానికే కళంకం తెచ్చాడు. ఏ అన్నా తన చెల్లెలి విషయంలో ప్రవ ర్తించనంతటి అమానుషంగా ప్రవర్తిం చాడు దుర్మార్గుడు.



"ఎక్కువ మంది పిల్లల్ని కనడమే ఓ పెద్ద శిక్షయినప్పుడు... ఇంకా వేరే శిక్షలూ... జరిమానాలూ ఎందుకండీ?!"

ఇక వెనక ముందు ఆలోచించకు బావా! కార్యోన్ముఖుడవుకా. నీ చెమట బిందువులను డబ్బుగా మార్చుకో. అత్తయ్య,మాలతిలను సుఖపెట్టు. అప్పుడే నా ఆత్మకు శాంతి లభిస్తుంది.

ఇట్లు,
నీకు మళ్ళీ కనిపించని,
నీ సావిత్రి."

ఆ వుత్తరం చదివిన ప్రకాష్ కళ్ళు గిర్రున తిరిగిపోయాయి. భూమి తల్ల క్రిందులైపోయినట్లు తోచింది.

"ఏమిట్రా అన్నాయ్? ఎక్కణ్ణుంచీ ఉత్తరం?" అడిగింది మాలతి వచ్చి.

"ఒక ఫ్రండ్ దగ్గర్నుంచీ మాలతీ." అంటూ జేబులో పెట్టుకున్నాడు దాన్ని.

"భోజనాలకు రండిరా వడ్డించాను" లోపల్నుంచీ తల్లిపిలుపు విని లోపలకు

వెళ్ళారు ఆ అన్నా చెల్లెళ్ళు.

* * *

"అమ్మా! ఈ మూడు రూపాయలూ తీసుకో. ఇది నా ఈరోజు సంపాదన" అన్నాడు ప్రకాష్ తను తెచ్చిన డబ్బులను సంతోషంగా తల్లి చేతిలో పెడుతూ.

సరస్వతమ్మ, మాలతి ఇద్దరూ ఆశ్చర్య పోయారది చూసి.

"అవునమ్మా. ఉద్యోగం దొరకటం లేదని ఎంతకాలం ఖాళీగా కూర్చోవటం? ఏదో పని.... ఫ్యాక్టరీలో కూలీపనికి వెళ్ళాను." అన్నాడు సగర్వంగా.

"చెల్లాయ్! నువ్వుమాత్రం ఇంట్లో ఎంతకాలం ఇట్లా కూర్చుంటావ్? కాలేజీల్లో చదివి లాభంలేదు. పోనీ, టీచరు ట్రైనింగ్‌కు వెళ్ళకూడదూ?" అన్నాడు ప్రకాష్ మాలతితో.

"అదేమిట్రా? హరి ఉత్తరం వ్రాశాడు కద? నిక్షేపంగా పెళ్ళిచేసుకొని అత్త వారింటి వెళ్ళవలసిన దాన్ని ఏట్లుక ఏ చదువులంటావ్?" సరస్వతమ్మ విసిగింది.

"అవన్నీ నాకు తెలుసులే అమ్మా. అన్నీ ఆలోచించే నేనీ నిర్ణయానికి వచ్చాను. ముందు మాలతిని చెప్పనీ... ఏమంటావు చెల్లాయ్?" అడిగాడు మాలతి ముఖంలోకి చూస్తూ.

"నీవు ఎలా అంటే అలా.... అట్లాగే. ఆ ఏర్పాటు చేస్తే తప్పకుండా చదువు కుంటాను" అంది మాలతి.

"మరి పెళ్ళి మాటేమిటిరా?" అసహనం వల్ల కొంచెం గట్టిగానే ధ్వనించింది సరస్వతమ్మ సర్వం.

"ఆ మాట నేను ఏమీ చెప్పలేను. ఉండండి. మీకొక ఉత్తరం ఇస్తాను. అది చదువుకున్న తర్వాత మాట్లాడుదురుగాని" అంటూ తన గదిలో భద్రంగా దాచిన సావిత్రి ఉత్తరం తేవటానికని వెళ్ళాడు ప్రకాశం.

***

సీరియల్

జై మంగళా

ఎ. శ్యామలారాణి

జరిగిన కథ: చిన్నతనంలోనే తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్న మంగళకు అండగా నిలిచి ఆమె ఆస్తిపాస్తుల్ని సంరక్షించి ఆదరించాడు చౌదరి రామం కుటుంబంలో దాదాపు ఒక మనిషిగా మసలేది మంగళ. రామం భార్య గౌరి అంటే ఎంతో అభిమానం. రామం తమ్ముడు రాజంటే ఎంతో అనురాగం ఆమెకు. హఠాత్తుగా రామం మరణించాడు. ఆ బాధ తట్టుకోలేని రాజు మనశ్శాంతికోసమని చెప్పి గమ్యంలేని యాత్రకు బయల్దేరాడు. కన్నకు ప్రమాదకరమైన జబ్బు చేస్తే మురళీబాబు వైద్యంచేసి ఆదుకొన్నాడు. గౌరిని వివాహం చేసుకొని మురళీబాబు గౌరినీ, కన్ననూ తీసికెళ్ళిపోయాడు. రాజు తిరిగొచ్చాడు. చెప్పుడు మాటలు విని గౌరిని అపార్థం చేసుకున్నాడు. చౌదరి కొడుకు గోవిందుకు పెద్ద సంబంధం చూస్తుండగా గోవిందు, తను ప్రేమించిన కృష్ణవేణిని రహస్యంగా పెళ్ళి చేసుకొన్నాడు. అందుకు మంగళ సహకారం వుందని తెలిసి చౌదరి మంగళపై మండిపడ్డాడు. రాజుకి మంగళపై కోపమొచ్చింది. హఠాత్తుగా మంగళ తాతగారు రంగంలోకి వచ్చారు. అనాథ అనుకొన్న మంగళ లక్షలకు వారసురాలని తెలియడంతో తన ప్రేమ వెల్లడిచేస్తే అపార్థం చేసుకొంటుందని భయపడి రాజు ఊరు విడిచి వెళ్ళాడు. కొత్త ప్రదేశంలో మంగళకు ఏమీ తోచడంలేదు. కృష్ణతో స్నేహం కలిసింది. మంగళను చేసుకోమని కృష్ణతో తాతగారు చెప్పడం విన్న మంగళ కల్లోలపడింది. అక్కడ రాజు ప్రొఫెసర్ తన కూతురు శారదను రాజుకిచ్చి చేసే ఉద్దేశ్యం వ్యక్తపరిచాడు. రాజు తనకా ఉద్దేశ్యం లేదని చెప్పాలని ప్రయత్నించే లోపలే శారద తన బావనే చేసుకొనే ప్రయత్నంలో వుందని తెలిసి, వారి పెళ్ళికి తమ సహకారం అందించాడు.



చదువే తనపాలిటి పీడ అనుకుంటే మంగళకు అంతకు మించిన అవాంతరం మరోటి వచ్చిపడింది. చాలా ఉదాసీనంగా మారిపోయిందామె

ఆ మాటకొస్తే రంగారావు ఈ మధ్య మంగళ చదువు ప్రసక్తి తేవటమే మానేశారు. మంగళ చదువు నెలాగైతే తప్పించుకుందో, అలాగే కృష్ణనూ తప్పించుకునే తిరుగుతూంది. తాతతో కూడా సంభాషణలు తగ్గించేసింది.

ఆయన పెళ్ళి సంగతి ఎత్తిననాడు, మంగళ ఓ కాలు మడిచి స్తంభాని కానుకుని, ఓ కాలిమీద నిల్చుని, కాలి బొటన వ్రేలితో పిచ్చిగీతలు గీస్తూ తల వంచుకుంది. దాని అర్థం చౌదరికయితే బాగా బోధపడేది—కాని రంగారావుకి ఏమాత్రం అనుభవంలేదు సిగ్గుక్రింద జమ కట్టుకున్నాడాయన. కాని, రానురాను ఆయనకో సంగతి బోధపడింది.

—మంగళపూర్వంలా కలివిడిగా ఉండటంలేదు. పట్నవాసపు నాగరికతకు అలవాటుపడాలని, కృష్ణ, తను దగ్గరుండి ఎక్కడెక్కడ జరిగే సమావేశాలకి, పార్టీలకి తీసుకెళ్ళేవారు. ఇప్పుడు ప్రతిదానికీ ఏదో సాకుతో తప్పించుకుంటూంది.


కృష్ణకూడా 'ఇంటికంటే గుడి పదిల' మన్నట్టు వీలయినంతవరకు ఆఫీసు, ఫ్యాక్టరీ విషయాలే చూసుకుంటూ తిరుగుతున్నాడు. ఇద్దరూ నోరు విప్పి ఏమీ చెప్పరు. చివరికాయన ఓ నిశ్చయానికొచ్చారు. 'కొద్దికాలంపాటు వాళ్ళిద్దరి మధ్యనుంచీ తను తప్పుకుంటే ఒకరికొకరు బాగా దగ్గరయ్యే అవకాశముంది' అనుకోగానే విచిత్రంగా మారిన తన స్వభావానికి ఆయనకే నవ్వొచ్చింది ఒకసారి పార్వతిని, గోపాలరావుని విడదీయడానికి ప్రయత్నించింది తనే! ఈసారి మంగళను, కృష్ణను కలపాలని ప్రయత్నిస్తున్నదీ తనే!

బొంబాయిలోనున్న తన ఫ్యాక్టరీ పార్టనర్స్‌ని అర్జంటుగా కలుసుకోవాలన్న మిషతో ప్రయాణం పెట్టుకున్నాడాయన. ఆ కబురు మంగళ చెవిని పడింది. మరునాడే ప్రయాణం. అప్పుడే ఆయన పెళ్ళి సందడంతా పులుముకుని అక్కడ్నించి. "ఇది తేవాలి,అది తేవాలి" అంటున్నారు.

కృష్ణతో పెళ్ళి తన కిష్టంలేదని చెప్పేయాలని చాలా ప్రయత్నించిన మంగళ, ఆయన గుండె బలహీనత జ్ఞాపకం తెచ్చుకుంటూ ఏమీ చెప్పలేక పోయింది. మిగిలిన విషయాల్లో కృష్ణని ఆత్మీయుడ్ని చేసుకుని తన మనసులో మాట చెప్పగలిగినంత తేలిగ్గా ఈ విషయంలో చెప్పలేక సతమతమవుతూంది.

కొన్ని సమస్యలకు విధి చేసే పరిష్కారాలు చాలా వింతగా ఉంటాయి. ఏదో ఒకలా పరిష్కారంకానీ! అని తెగించి సిద్ధపడ్డవాళ్ళు కూడా ఏ విధంగానూ సరిపెట్టుకోలేనంత విచిత్రంగానూ, బాధాకరంగానూ కూడా ఉంటాయి. మనుష్యులకు ఇష్టమైనా, కష్టమైనా, వాటి నడ్డే చేవ మాత్రం ఎవరికీ ఉండదు.

సరిగ్గా అలాగే జరిగింది



రోజూ తెల్లారి ఐదుగంటలకే లేచి, పార్కువరకూ నడచివచ్చే అలవాటున్న రంగారావు ఆరున్నర, ఏడుగంటలయినా తలుపులు తెరుచుకుని రాలేదు.

కృష్ణ ఈలోగా ఎన్నోసార్లు తలుపు వరకూ వచ్చి, 'ఆయనే లేస్తారులే! రాత్రి నిద్రపట్టలేదేమో, లేపేయటం ఎందు'కనుకుని వెనుతిరిగిపోయాడు. సుమ్మారు వంటామె వచ్చి చూసిపోయింది.

మంగళ వంటరిగా మేడమీద కూచుని ఏమేమో ఆలోచించుకుంటూంది. చివరికామెకి ఒక్కటే తట్టింది. తనకు ఉన్న పాటున చౌదరిగార్ని చూడాలనుందని వంకపెట్టి పాలెం పారిపోయి తిరిగి రాకూడదు!

"మంగళా!" ఆతురతగా హడావిడి పడుతూ వచ్చాడు కృష్ణ.

ఆ కంఠధ్వనికి అదిరిపడి లేచింది మంగళ. "బాబుగారు పిల్చినా పలకటం లేదు మంగళా! నాకేమిటో భయంగా ఉంది" అంటూ తిరిగి పరుగున ఆయన గది దగ్గరికి చేరుకున్నాడు.

మంగళ కూడా కంగారుగా పరుగెత్తింది. ఇరుగు పొరుగులు ఇంట్లో పనివాళ్ళు అంతా భయభ్రాంతులవుతూ చుట్టూ మూగేరు.

కృష్ణ ఎక్కడలేని బలం తెచ్చుకుని పదడుగులు వెనక్కి వెళ్ళి పరుగున వచ్చి తలుపుని బలంగా తన్నేడు. లోపల వేసి ఉన్న బోల్టు ఊడి, తలుపులు తెరుచుకున్నాయి.

లోపల రంగారావు చలనం లేకుండా పక్కమీద పడిఉన్నారు. పరీక్షగా ముఖంలోకి చూసి "బాబుగారూ!" అంటూ గొల్లుమన్నాడు కృష్ణ.

ఇంట్లో నౌకర్లంతా ఏడుపులు మొద



లెక్టేరు. డాక్టరొచ్చి పరీక్షించి 'హెమరేజి' వలన ఆయన ఏ అర్ధరాత్రి వేళప్పుడో మరణించి ఉండాలని చెప్పేడు. ఫ్యాక్టరీ పనివాళ్ళతో, తెలిసినవాళ్ళతో ఇల్లంతా కిటకిటలాడిపోయింది.

మంగళకంతా అయోమయమై పోయింది. ఎంతోమంది ఏడుస్తున్నా తన కళ్ళంట ఒక్క నీటిబొట్టయినా రాలక పోవడం ఆమెకే ఆశ్చర్యమనిపించింది. తన స్వంతతాత-తన తల్లిని కన్నతండ్రి-దిక్కూదివాణం లేకుండా పడివున్న తనను ప్రేమతో చేరదీసి, తన సౌఖ్యం కోసం ఎన్నో పాట్లుపడ్డ దయామయుడు—ఇలా ఇలా ఎన్నుకున్నా కూడా ఏడుపు రాలేదు. కాని ఆయన శరీరంమీద పడి పరితాపించే హీనంగా రోదిస్తున్న కృష్ణను చూస్తే మాత్రం మంగళకి నవ్వు తన్నుకొచ్చింది. తన కన్నీళ్ళు చూసి ఒంపుతూ ఓదార్చటం ప్రారంభించాక చాలా హాస్యాస్పదంగా తోచింది మంగళకది

ఆయనకు బంధువులన్న వారెవరూ ఈ సంగతి తెలిసినా రాలేదు కారణం అతని ఆస్థిపాస్తులకు వారసురాలైన మంగళ రావడమే! కృష్ణ కుటుంబమంతా వచ్చారు యథావిధిగా కర్మకాండ జరిపించాక, అస్థికలు తీసుకుని కాశీ బయలుదేరాడు కృష్ణ.

* * *

రాజుకి ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చింది. జీతం పెరిగింది. కాని అతనిలో రవంత సంతోషంకూడా కలగలేదు. వంటరివాడినన్న భావం అనుక్షణం పీల్చి పిప్పి చేస్తూంటే ఏ ఆనందాన్ని ఆస్వాదించలేకపోతూందతని హృదయం. రోజు రోజుకీ బ్రతుకు దుర్భర మౌతూందనిపించిన రాజుకి 'నా' అన్నవాళ్ళు లేకుండా ఇక ఉండలే ననిపించింది వెంటనే వెళ్ళి మంగళను చూసితీరాలనిపించింది. కాని, మంగళ తనకేసి కన్నెత్తయినా చూడదు. ఇదివరకులాగ సాధించో, ఆజ్ఞాపించో, చనువును ప్రదర్శించగల అర్హత కోల్పోయాడిప్పుడు. కావాలని వదినకు దూరమయ్యాడు. చివరకు తనకు మిగిలిన దేమిటి? అశాంతి. పోనీ తనకు తానుగా వెళ్ళి ఒక్కసారి వదినను, కన్నను చూస్తేనేం? 'నా అన్నభార్య, నా వదిన మరొకర్ని వివాహం చేసుకుందా!' అన్న అసహన భావనతో నే లానలమటించి పోయాడు తప్ప, ఏ పరిస్థితులామెను బందీని చేశాయో ఎప్పుడైనా యోచించ గలిగాడా?' అనుకుంటూంటే ప్రక్కవాటాలోంచి పెద్ద పెద్ద కేకలు వినిపించాయి

అది ఇంచుమించుగా రాజుకి రోజూ వినడం అలవాటే. కాని, ఈవాళ మరి కాస్త స్థాయి హెచ్చింది ఆ వాటాలో ఉండే విజయ, ఆమె సవతితల్లి ఆ ఇంట్లోకి వచ్చి కొంచెం రోజులే అయింది ఇద్దరూ భర్తలను కోల్పోయిన వాళ్ళే. అంత చిన్నవయసులో భర్తను పోగొట్టుకుని, పొట్టగడవటం కోసం విజయ కష్టించి పనిచేస్తూందని తెలిసిననాడు రాజుకి చాలా బాధనిపించింది

రాజు సంపాదన వారిద్దరికి చాలదు. ఇంట్లో అసంతృప్తి, అశాంతి, ఏమీ చేత కాని సవతితల్లి విజయను మాటి మాటికీ ఏదో ఫేరు పెట్టి సాధిస్తూంటుంది.

ఇప్పుడు కొత్తగా తిట్టడానికి ఆమెకు మరొక అవకాశం దొరికింది. విజయ తన తోటి క్లర్కు శర్మ అనే అబ్బాయితో చాలా చనువుగా తిరుగుతూంది. అతను కూడావాళ్ళింటికిఅప్పుడప్పుడువస్తున్నాడు. అతన్ని చూడగానే విజయ తన బ్రతుకు లోని విషాదమంతా మరచిపోయి కబుర్లు చెప్తూ కూచుంటుంది. అది సవతి తల్లికి కిట్టలేదు.

"పాపిష్టిదానా! దుక్కలాంటి మొగుడిని మింగి పరాయి మగాళ్ళతో తిరగటానికి సిగ్గులేమటే? వాడీమాటు గుమ్మంలో కొచ్చాడంటే చూడు కాళ్ళు విరగ్గొడ తాను?" అంటూందామె.

"నీ పెద్దరికమేమిటి మధ్యన? నా ఇష్టం. ఇది నా యిల్లు. నువ్వు ధాష్టీకం చెయ్యడానికి నీ బాబుగారిదిఘుల్లే, నా బాబు గారి ముల్లెలేవిక్కడ. చెమటోడ్చి సంపాదించుకుంటూన్నది నేను. తేరగా తింటూ కూడా సిగ్గులేకుండాపొగరుబోతులా మాట్లాడుతూన్నది నువ్వు. నేడో రేపో మేమిద్దరం పెళ్ళి చేసుకుంటాం. నీ ధోరణి మారక పోయిందంటే నీ దారి నువ్వు చూసుకో వచ్చు. ఇక నీ అత్తగారి పెత్తనం మాత్రం నా మీద చెయ్యకు జాగ్రత్త!" విసురుగా జవాబు చెప్తూంది విజయ.

రాజు చిరాగ్గా మంచం మీద నుంచి లేచి కూచున్నాడు. దబదబ తలుపు బాదిన చప్పుడయింది.



"ఇట్లా రోజూ రెండు గంటలు శ్రమ పడితే మార్కెట్టుకు వెళ్లి కూరగాయలు కొనుక్కొచ్చే బాధ మీకు తప్పుతుంది కదా!"

"రాజు బాబూ, రాజు బాబూ! తలుపు తియ్యి నాయినా!" అది విజయ సవతల్లి కంఠం.

అప్పటికే ఆవిడ ధోరణికి కుతకుత లాడుతూన్న రాజు విసురుగా తలుపు తెరిచాడు "ఏమిటండీ ఈ గోల?"అంటూ.

"ఎటూ దిక్కులేనిదాన్నికదా అని ఎన్నెన్ని మాటలాడుతూందో చూడు బాబూ! నా బతుకన్యాయమైపోయింది నాయనా!" ఆవిడలా గోలపెడుతూంటే మెరుపుతీగలా వచ్చింది విజయ.

"అవునండీ! ఆవిడ బతుకు పాపం చాలా అన్యాయమైపోయింది. కష్టపడి సంపాదించిందంతా ఆవిడ యదాన్నకొట్టి, 'అమ్మా. నీ ఎంగిలి ప్రసాదం అని నేను



అడుక్కోక పోవటంచేత ఆవిడ బతుకు అన్యాయమై పోయింది. మొగుడు చచ్చాడని, రాత్రీ, పగలూ ఏడుస్తూ చింపిరిజుత్తువేలా దేసుకుని, పేడముండలా ఈసురోమని కూచోకుండా నీటుగా తయారయి నేను ఆఫీసు కెళ్తూండటంచేత ఆవిడ బతుక్కాలిపోయింది. బతకవలసిన బతుకంతా ముందే ఉన్నదే, ఒంటరిగా ఈ ప్రయాణం ఎలా చెయ్యగలనానని తోడు వెతుక్కుని, శర్మగారిని పెళ్లాడాలనుకోవడం చేత ఈవిడ బతుకు బండలయింది.


"అసలు సంగతి చెప్పమంటారా? నేను పెళ్ళి చేసుకుని, కొత్తగా, హాయిగా బతకడం ఈవిడ కిష్టంలేదు నేను ఆవిడ చెయ్యిదాటిపోతున్నానని ఆడుక్రోషమంతా మీలాంటి బుద్ధిమంతులు, చదువుకున్న వాళ్ళు ఆవిడ కోరుకుంటూన్న న్యాయంలో ఏ మాత్రం న్యాయం ఉందో ఆలోచించండి. నే చేసిందే అన్యాయమని మీరు కూడా భావిస్తే, నా కిదేన్యాయం' మీరనవసరంగా జోక్యం కల్గించుకుని నాకేమీ చెప్పబోకండి!" అంది దణదణ పిడుగులు పడి ఆగినట్లయింది.

రాజు చీదరగా ఆమె తల్లిని చూసాడు. "చూడండి, మీరు పెద్దవారు. వయసుతో పాటు మనిషికి రావలసినవి విజ్ఞానం, మంచితనం. ఈ రెండూ మీలో లోపించాయి కన్నబిడ్డలే తల్లిదండ్రుల్ని పట్టించుకోని ఈ రోజుల్లో, సవతితల్లి భారం నాకెందుకనుకోకుండా ఒక్కల కష్టించా మిమ్మల్ని పోషిస్తుందా అమ్మాయి. ఆమెకు ఇంతవరకూ సంభవించిన కష్టనష్టాలకు మీరేం చెయ్యగలిగారు? ఏం చెయ్యగలరు? అంచేత ఆమెకు మంచి రోజులొచ్చి సుఖపడబోతూందన్నప్పుడు ఏడవక, మనస్ఫూర్తిగా సంతోషించడం నేర్చుకోండి పిచ్చిపిచ్చి మాటలాడి నిలువ నీడ పోగొట్టుకోకండి వెళ్ళండి'" అన్నాడు గట్టిగా.

దానితో ఆమె భోరున ఏడుపు ప్రారంభించి. నుదురు బాదుకుంటూ లోనికి వెళ్ళిపోయింది విజయ పశ్చాత్తప్త హృదయంతో అతని దగ్గరగా వచ్చింది.

"నేను మీతో ఎన్నడూ లేని దీవాళి చాలా దురుసుగా మాట్లాడేను. క్షమించండి రోజూ మా కేకలు, జట్టిలు విని ముభావంగా వెళ్ళిపోతూంటే ఏమో అనుకున్నానుకాని, మీలో కూడా ఇటువంటి ఆదర్శ భావాలున్నాయని నేనెప్పుడూ అనుకోలేదు మంచి మనసున్న మీలాంటి వారి ఒక్కరి దీవనైనా చాలు నాకు'" బొటబొట కన్నీళ్ళు రాల్తూంటే

రాజు అచేతనంగా నిలబడ్డాడు. అతని కళ్ళముందు గౌరి మెదిలింది 'హుఁ విశాలహృదయం, మంచి మనసు!' పిచ్చిగా నవ్వుకున్నాడు 'పైవాళ్ళ కెన్ని నీతులయినా చెప్పొచ్చు, తనదాకా వచ్చినప్పుడు తెలుస్తుంది మనిషి ఎంత సంకుచితస్వభావుడో!' క్రమంగా నేరంచేసినట్టు డీలా పడసాగిందతని మనసు. గౌరి జాడ తెలుసుకుని వెళ్ళి చూసేవరకూ స్థిమితం చిక్కదనిపించింది. ఎవరినడగాలి?



ఎలా వెళ్ళాలి? అన్న ప్రశ్నలతన్ని వేధించ నారంభించాయి.

*　　*　　*

అదే రోజు మధ్యాహ్నం గుమ్మందిగి రెండడుగులు వేసాడో లేదో ఫర్రున స్కూటరుమీద వస్తూ గోవిందు ఎదురు పడ్డాడు. తెలిసిన ముఖం కనుపించేసరికి రాజుకి కొండంత శక్తి వచ్చినట్లయింది.

"గోవిందూ!" అని కేకేసాడు సంబరంగా.

గోవిందు కూడా రాజుని పోల్చి స్కూటరాపేడు.

గోవిందుని ఏమేమో అడిగి తెలుసుకోవాలని రాజు తబ్బిబ్బవుతూంటే "ఓహో ఇక్కడే ఉన్నావన్నమాట నువ్వుకూడా! ఏంచేస్తున్నావ్?" అని క్లుప్తంగా అడిగి, ముభావంగా ఊరుకున్నాడు గోవిందు.

రాజు చెప్పేడు. గోవిందెందుకో తనతో చాలా ముభావంగా ఉంటున్నట్టు రాజుకి అన్పించింది. అయినా అడిగాడు.

"గోవిందూ! మంగ ఎక్కడుంది? ఎలా ఉంది?"

గోవిందు కనుబొమ తమాషాగా విరిచి ఎటో చూస్తూ, "ఏం ఎక్కడుంటే నీకేం? అయినా అడిగావు కనుక చెప్తున్నాను. ఎక్కడుండాలో అక్కడే ఉందిలే! పూర్వంలా ఇప్పుడు కనపడ్డవాడిచేతల్లా నీకులమేమిటి?గోత్రమేమిటి? అనిపించుకోకుండా మహారాణిలా ఉంది. రేపో, నేడో ఆ మూడు ముళ్ళూ కూడా పడతాయి!" 'ఇక చాలా?' అన్నట్టు చూసేడు.

రాజు మనసు చివుక్కుమంది. ఇంకే మడగడానికీ అతని నోరు విడలేదు.

గోవిందే అన్నాడు— "నీలాంటి ఛాందసులకు అభిమానాలూ, ఆప్యాయతలూ కూడా ఇట్టే తెగిపోతాయేమో కాని పాపం ఇంకా బలహీనులు కొంత మందున్నారు. వాళ్ళలో గౌరి చాలా



ముఖ్యమైంది. ఇంకా పాపం ఆ వెట్టిబాగుల పిల్ల 'మా రాజుని చూడాలి, కలిసిఅన్నీ చెప్పేసి అతను క్షమించానంటేనే కాని నాకు శాంతిగా లేదు' అని వాపోతూనేఉంది. నీమనసు కేమైనా కరుగుదల అంటూ ఉంటే-ఇదుగో, ఈ అడ్రసుకి వెంటనేవెళ్ళి గౌరికి కనిపించు లేదంటే ఇక నీకు నేను చెప్పేది ఏమీలేదు. నాకు గౌరి మీదున్న అభిమానం నిన్ను మరీ మరీ రమ్మని చెప్పేలా చేస్తూంది. ఇప్పుడు గౌరి నా స్నేహితుడి భార్య! మురళీబాబూ నేనూ జాయింటుగా నర్సింగ్ హోం నడుపుతున్నాం. వాళ్ళిద్దరూ విధివంచితులు-నువ్వూ. నీలాంటివాళ్లూ ఊహించుకున్నట్లు నీతిమాలిన వాళ్ళూ, పతితులూ కారు-వాళ్ళగురించి పూర్తిగా తెలుసుకుంటే నీ అనుమాన నివృత్తి కావచ్చు- ఇందా." అంటూ మురళీబాబూ తనూ కలసి నడుపుతూన్న నర్సింగ్ హోం అడ్రసు ఇచ్చాడు

గౌరిని చూడాలని తానెంత తహతహ లాడుతున్నాడో చెప్పాలనిపించినాగోవిందు ధోరణి, రాజుకి చెప్పే అవకాశాన్నివ్వ లేదు.

స్కూటరు స్టార్టు చెయ్యబోతూ ఏదో జ్ఞాపకం వచ్చినట్లయి ఆగేడు గోవిందు- "అన్నట్టు- ఈమధ్య కృష్ణ, నేను వెళ్ళి పాలెంలో నెల్లాళ్ళు ఉండి వచ్చాం." అన్నాడు కించిత్ గర్వంగా.

రాజు ఆశ్చర్యంగా చూసేడు.

"క్షమించమని నా తరపునా, తన తరపునా కృష్ణ నోట మాత్రం ఇంతవరకూ ఆమాట రాలేదు కదా?' అన్నారు నాన్న.

"మీ 'కొడుకుని కదా నాన్నా!' అంటే 'అఘోరించావ్‌లే, నడూ!' అనేశారు. అంతే. ఆయన స్వభావం నాకు బాగా తెలుసు. అందుకే సాహసించి అలా పెళ్ళి చేసుకోగలిగాను" అన్నాడు.

అంతా ఏకమై తనను 'వెలి'వేసి నట్లని పించింది రాజుకి తనను దోషిగా నిరూపించటం కోసం అందరూ కలిసి నాటక మాడినట్టు తోచింది అందరూ బాగానే ఉన్నారు తనే 'ఫూల్' అయ్యాడు తనే ఏదో నేరం చేసినట్టు అందరినీ తప్పుకు తిరుగుతున్నాడు ఏమిటీ అన్యాయం? ఏమైనాసరే వదిన దగ్గరకు వెంటనే వెళ్ళితీరాలి- పాపం, తనకోసం ఎంతగా ఎదురుచూస్తూందో, వెళ్ళి ఆమెను ఊరడించాలి. తనను క్షమాపణ కోర వలసిన తప్పేమీ ఆమె చేయలేదనీ, తన తెలివితక్కువకు మన్నించమనీఅడగాలి' రాజు ఆలోచనల్లో మునిగి ఉన్నాడు. గోవిందు ఎప్పుడో వెళ్ళిపోయాడు.

రాజు గోవిందు ఇచ్చిన అడ్రసు మరో మారు చూసి చకచక రెండడుగులు ముందుకి వేసి టక్కున ఆగిపోయాడు.

'తను వదిన దగ్గరకు వెళ్తున్నాడంటే మంగళ సంగతి కదలకుండా ఉండదు 'ఏం రాజూ? మీ అన్నయ్య కోరికను ఎన్నడూ కాదనన్న నువ్వేనా ఇలా ప్రవర్తించి మంగళను దూరం చేసుకున్నది!' అని అడగకమానదు. అప్పుడు తన ముఖం ఎలా చూపించాలామెకు?

కృశించిపోవాలా? వదినకు సమాధానం చెప్పలేక మథనపడాలా?'

రాజు ఛర్రున వెనుతిరిగిపోయాడు. రెండు చేతులా తలపట్టుకుని గదిలో మంచంమీద వాలిపోయాడు

22

ఘోరుమంటూన్న ఇంట్లో మంగళ ఒక్కతే మిగిలింది పిచ్చెత్తినట్లుగా ఉందామెకు. రెండురోజులవేళవుతూంది అంతవరకూ వచ్చేవాళ్ళు, పోయేవాళ్ళతో మాట్లాడలేక విసుగెత్తిపోయి ఉందేమో, భోజనం చెయ్యటానికూడా మనస్కరించక వరండాలోకొచ్చి కూచుంది. సరిగ్గా అదే టైములో గుమ్మంముందు టాక్సీ ఆగడం. చిన్న తోలుపెట్టె చేతపట్టుకుని వసుమతి దిగడం జరిగింది.

వసుమతి కళ్ళపడగానే పోతూన్న ప్రాణం లేచి వచ్చినట్లయింది మంగళకు పరుగున ఎదురువెళ్ళి వాటేసుకుంది అవిసిపోయినట్లుగా ఎగడూపిరి తీసుకుంటూ.

"ఏమిటో మంగళా! చూడగా చూడగా ప్రపంచమంతా ఘోరాలమయంగా కన్పిస్తూంది — నాన్నే రావాలనుకున్నారు. కాని, ఆయన వంట్లోనూ ఈమధ్యేమీ బాగుండటంలేదు—ఆయనకు బాగా రెస్టు కావాలన్నారు డాక్టర్లు అందుకే నేను వచ్చాను. ఇంతకీ అకస్మాత్తుగా మా తాతగారు పోవడమెలా జరిగింది?" అంటూ లోపల ప్రవేశించింది వసుమతి.

"అడక్క మరి—నా దురదృష్టం ఎంతమందిని బలి తీసుకోలేదు కనుక?" అంది మంగళ విచారంగా.



''ఒరేయ్ బాబీ! మీ అమ్మ అలక పాన్పు ఎక్కింది గాని .. మనం సినిమాకు పోదాం పదరా!''

''బాగుంది. నేను అలిగింది మీ మీద గాని .. సినిమా మీద కాదు, ఆఁ!''

వసుమతిని మంగళ చాలా పెద్దదయిపోయినట్లనిపించింది. పొలెంలో ఉన్నప్పుడు ఎండనక వాననక ఒకటే ఊరమ్మట తిరుగుతూ మోటు పనులు చేస్తూ, మనిషి కూడా మోటుగానే కన్పించేది. ఇప్పుడు ఒంటికి మంచి నిగారింపు వచ్చి ఎంతో నాజూగ్గా కనపడుతూంది మాటల తీరులో, ఉచ్చారణలో ఏదో పొందిక కనిపించింది వసుమతికి.

"నీకు దురదృష్టమేమిటే వెర్రిదానా? పోయినవాళ్ళే దురదృష్టవంతులు నీకేం? చక్కగా మహారాణీలా ఉన్నావు ఒక్క రాజే తరువాయిగాని!" మెచ్చికోలుగా కళ్ళింతింత చేసుకుచూస్తూ ఏదో అనేసిన వసుమతి చట్టున నాలిక్కరుచుకుంది. చివరి



మాట మంగళ గుండెలో గునపం దింపినట్లయింది.

"నాన్నగారి వంట్లో ఎలా ఉందిప్పుడు?" మాట మారుస్తూ తనే అడిగింది

"ఫరవాలేదు- ఇప్పుడు కొంచెంనయమే—అన్నట్టు ఈ మధ్య రాజు గురించి ఏమైనా తెలుసా నీకు?"

"ఏం? ఏమైంది? ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడు?"వంటి ప్రశ్నలు తొందర తొందరగా వేయబోయి నోటికి కళ్ళెం వేసి ఆపగలిగిందేకాని, "నా కొక్కసారి చూడాలని కోరికగా ఉంది సుమా!" అన్న మాట ఆమె ప్రమేయం లేకుండానే నోరు దాటి బయటకు వచ్చేసింది.

మంగళేనా ఇంత దీనస్థితికి వచ్చేసింది అని రవంత వింతగా చూస్తూన్న వసుమతి భావం గ్రహించి తను చేసిన పొరపాటు సర్దుకుంటూ "అదేలే—నాన్నగారిని—అసలే వంట్లో బాగులేదంటున్నావు కూడానూ!" అంది మంగళ

"ఆయన వంట్లో బాగులేకపోవటం సంగతి ఇక అడక్కు- ఒక చింత తప్పితే ఇంకో చింత. అంతే ఇప్పుడాయనకు నా పెళ్ళి గురించిన బెంగ పట్టుకుంది" దీనంగా అయిపోయింది వసుమతి ముఖం

"బెంగెందుకూ? అందునా నీ పెళ్ళి విషయంలో—ఎవరో జగదీశ్ అనే అబ్బాయి గురించి చెప్తూండేదానివిగా!"

"వాడా? వాడు ఛీ—చెప్తాలే వాడి సంగతి!" అసహనంగా వసుమతి చెప్తూంటే "సరి సరిలే, ముందు భోజనానికి పద!" అంటూ తోడ్చుకెళ్ళింది మంగళ.

ఇద్దరూ భోజనాలు చేస్తున్నప్పుడు విపులంగా అన్నీ చెప్పింది వసుమతి.

"జగదీశ్ విషయంలో మోసపోయానని తెలిసేక నాకు చదువుమీద కూడా విరక్తి కలిగింది. పోనీ వంటరిగా ఉన్న నాన్నకు తోడుగా ఉన్నట్టేనా ఉంటుందని—అందుకే చదువుకి స్వస్తి చెప్పేసి ఎప్పుడో పాలెం వెళ్ళిపోయాను."

"ఏమిటీ? చదువు మానేశావా?" నమ్మలేనట్టు చూసింది మంగళ

"ఆ. ఈ చదువులవలన మనకవసరమైన లౌకిక పరిజ్ఞానం పెరగదని తెలిసిపోయిందే మంగళా—ఇన్నీ చదివి, ఎంతో తెలివైనదాన్ననుకుంటున్న నేను పప్పులో కాలువేశాను ఈ చదువులు, కృత్రిమ నాగరికతలూ ఎరగని నువ్వు మాత్రం నన్నెప్పుడో హెచ్చరించేవు. దేవుడి దయవలన నాకింకే అవమానమూ జరగకుండా ముందుగానే అతని తత్వం తెలిసింది.

"ఏదో అతను నాకాత్మీయుడనుకుని గోవిందు పెళ్ళి చేసుకున్న వైనం, ఇంట్లో జరిగిన గొడవ చెప్పేను. అప్పటికింకా గోవిందు గడపతొక్కలేదు అన్నీ విని, 'పోన్లే మీ నాన్నగారు మళ్ళీ గుమ్మం తొక్కద్దని చెప్పేశారుగా! ఆస్థంతా నీ ఒక్కర్తెదేనన్నమాట!' అన్నాడు. ఏదో తమాషాకి నన్ను ఎగతాళి చేసాడేమో ననుకున్నాను. మరోనాడు కనపడి 'వసూ మనం కూడా ఇలాంటి కారు కొందాం—

... డబ్బు సాయం చేయగలవా?' అన్నాడు.

'అదేమిటి కారు ఉందిగా మళ్ళీ ఎందుకూ?' అనడిగాన్నేను. అప్పుడు మెల్లిగా ఒక్కొక్కటే బయట పెట్టేడు. అతను వాడుతూన్న వస్తువులన్నీ అతని మేనమామవట. అతను చాలా ధనవంతుడు ఇతనికి చిల్లిగవ్వ కూడా లేదు—మేనమామకొక గుడ్డి కూతురు ఉందట. ఆ పిల్లనితడు పెళ్ళిచేసుకోవాలన్న షరతు మీద ఇతనికి చదువు సంధ్యలవీ చెప్పించి రాజభోగంగా చూస్తున్నారు వాళ్ళు. అంతా పూర్తయిన తరువాత ఇంకెవర్నైనా మంచి ఆస్థి, అందం ఉన్న అమ్మాయిని పెళ్ళాడేసి ఆ మేనమామకు మస్కా కొట్టాలని ఇతని ఎత్తు. అందుకు నేను అనువుగా దొరికానతనికి-డబ్బుకోసం గడ్డితినే ఆ మనిషి ప్రవర్తన నాకు చాలా నీచంగా కనపడింది.

'జగదీశ్. ఈవాళేదో మా నాన్న ఆవేశంలో ఉన్నారేకాని, రేపు మా అన్నయ్య తనకు తానుగా వస్తే ఆస్తంతా వాడి చేతిలోనే పెడతారు. కట్నాలూ అవీ ఇవ్వటం ఆయన ఆదర్శాలకి విరుద్ధం. నా తరఫు నుండి ఆస్థివస్తుందని మాత్రం నువ్వేమీ ఆశలు పెట్టుకోకు!' అని చెప్పేను. తక్షణం అతని ముఖకవళికలు మారిపోయాయి.



అతను నన్ను కాక నా ఆస్తిపాస్తులను ప్రేమిస్తున్నాడని తెలిసాక నా మనసు పూర్తిగా విరిగి పోయింది. నీకూ నాకూ పొసగదన్న సంగతి ఆ క్షణంలోనే చెప్పేసాను" వసుమతి ముఖంఎర్రబడుతూంటే ఆవేశంగా చెప్తూంది.

"ఏమన్నాడయితే?"

"ఇక అనడానికేముంది? నెమ్మదిగా కాళ్ళబేరాని కొచ్చాడు ఈ సంగతి ఎవ్వరికీ తెలియనివ్వవద్దనీ, కుంటైనా, గుడ్డైనా మేనమామ కూతుర్నే చేసుకుంటానని, వాళ్ళదగ్గర తన పరువు తీయవద్దనీ బ్రతిమాలేడు అసలు సంగతి- ఏమీలేక పోయినా ఆ ఆస్తయినా దక్కుతుందనే కక్కుర్తే అనుకో- వెంటనే నేను పాలెం వెళ్ళిపోయాను. నా కిక చదవ బుద్ధికూడా పుట్టలేదు. తనకోసమనే నేను చదువుకూడా మానుకుని వచ్చేసాననుకుని నాన్నెంతో సంబరపడిపోయారు అసలు సంగతిదీ, అని చెప్పి ఆయన్ని బాధపెట్టదలచుకోలేదు నేను.

"తరువాత గోవిందు, కృష్ణ వచ్చి నెల్లాళ్ళుండి వెళ్ళేరు. నాన్న అంతా మరచిపోయి ఆ నాలుగు రోజులూ సరదాగా గడిపేశారు కాని, ఏం లాభం? ఆయన మరచినా, లోకం ఆయన్ని మరువనివ్వటంలేదు

"మొన్నటికి మొన్న మూడు నాలుగు సందర్భాల్లో ఇలాగే జరిగింది నాకు పెళ్ళి చేసేస్తే సంతృప్తిగా ఉంటుందన్నారు నాన్న. లేదు కాని అవతలివాళ్ళకివన్నీ ఎందుకు? అనవలసినమాటేదో ముఖానే అన్నారుట- 'మీ అబ్బాయి ఎవరో సానివాళ్ళ పిల్లని చేసుకున్నాట్ట కదా!' అని సంబంధం కుదరకపోవటమే కాకుండా, సూదిపోట్ల లాంటి ఈ మాటలొకటి- వాటితోనే ఆయన ఆరోగ్యం పాడయింది. నాకు పెళ్ళి చెయ్యలేనన్న బెంగపట్టుకుందాయనకి. నా గురించి ఇంత బెంగపడవద్దని చెప్పినా ప్రయోజనం లేకపోతూంది ఏం చెయ్యను?

ఒకనాటి వసుమతికీ ఈ వసుమతికీ ఎంత తేడా! అని విస్తుబోయి చూస్తూంది మంగళ. 'అసలింతకీ ఇప్పుడు అమెరికా నుండి దిగొచ్చినది నువ్వా? గోవిందా, నని అనుమాన మొస్తూంది నాకు' అన్నాడొకనాడు రాజు వసుమతి నుద్దేశించి అప్పట్లో వసుమతలాగే ఉండేది

పట్నంలో తను కొత్తగా నేర్చిన ఫాషన్లన్నీ పాలెం రాగానే ప్రదర్శించేది- గోళ్ళకి రంగు, పెదవులకి రంగులేకుండా, మామూలు పేరంటానికి కూడా వెళ్ళేది కాదు. రకరకాల డ్రస్సులువేసి, దానికి తగ్గట్టు జుట్టుతో కుస్తీలు పట్టేది కుదిరితే అందల మెక్కినట్టు పొంగేది. కుదరక పోతే వానా చికాకూ పడి ఏదో పేరున ఇవతలవాళ్ళను తిట్టేది. ఇప్పుడు వసుమతి అందుకు పూర్తిగా విరుద్ధంగా ఉంది.

పమిట భుజం నిండుగా కప్పుకుని పిరుదులవరకు వ్రేలాడే వాలుజడను సుతారంగా ముందుకి వచ్చినప్పుడల్లా వెనక్కినెట్టుతూ అమాయకంగా కన్పిస్తూన్న

వసుమతిని చూస్తున్నకొద్దీ చూడ ముచ్చటేసింది మంగళకు.

ఆమెలో ఎన్నటికీ మారనిదొకటి కనిపించింది అది ఆమె నిర్మల హృదయం

"నాలుగు నెలల క్రిందట ఆ పియానో అమ్మి పారేసాం. అది ఇంట్లోంచి వెళ్ళాక నాకు కాస్త శాంతి చిక్కినట్లయింది."

పకపక నవ్వింది మంగళ

ఆ రాత్రి ఇద్దరూ ఒక్క మంచంమీదే పడుకుని ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు. చాలా రోజుల తర్వాత మంగళని గుక్క విడవకుండా మాట్లాడటానికి సందు దొరికింది పట్నం వచ్చినప్పటినుండీ తనకు కలిగిన అనుభవాలన్నీ పూసగ్రుచ్చినట్టు చెప్పింది. పొడుంపట్టు విశ్వనాథం మాస్టార్ని, బాబ్డ్ హెయిర్ ఆంగ్లో ఇండియన్ పిల్లని వసుమతి చూస్తున్నట్లుగా వర్ణించింది. నిర్బంధ విద్యావిధానం వలన తానెన్ని తిప్పలుపడిందో చెప్పింది.

"నీ పెళ్ళి సంగతొక్కటీ తప్ప మిగిలినవన్నీ చెప్పావ్?" అంది నవ్వుతూ వసుమతి.


"పెళ్ళా? ఎవరితో?"

"ఇంకెవరితో?" ఎదురుగా ఉన్న కృష్ణ ఫోటోకేసి ఓమారు చూసి అర్థవంతంగా నవ్వింది వసుమతి.

మంగళ ఉన్నట్టుండి మౌనంగా అయిపోయింది. ఆ మౌనంలో ఆమె ఆలోచనలు రకరకాలుగా పోయాయి.

* * *

(సశేషం)



అయిదు రూపాయలు పోతే పోయింది.

వస్తే లక్షలు రావచ్చు అనే ఆశే లక్షల మందిని రేసులవైపు దౌడు తీయిస్తుంది. మనిషి బ్రతికేది ఆశవల్లే అనడానికి ఇదో చక్కని నిదర్శనం.

హాయిగా బ్రతకడానికి సరిపడ జీతం వచ్చే వుద్యోగం వున్నా, నాకు ఆ జీతం ఎందుకో తృప్తి ఇవ్వలేదు. అందుకే తేలికగా డబ్బు సంపాదించగలిగే మార్గాన్ని అన్వేషించాను. హైదరాబాద్‌లాంటి నగరంలో, ముఖ్యంగా సెప్టెంబర్ నెలలో కనబడే మార్గం నాలాంటి వాళ్ళకి ఒకటి తారసపడుతుంది.

అదే మలక్‌పేట. అక్కడ జరిగే గుర్రప్పందాలాట. దేముడు మనిషికి సంతోషం, కోపం, దుఃఖంలాంటి గుణాలెలా పెట్టాడో, అలాగే 'ఆశ, కోరిక' కూడా పెట్టాడు. డబ్బు వస్తుందనే ఆశతో మలక్‌పేటలోని రేస్‌కోర్స్‌కి వెళ్ళే దురదృష్టవంతులలో నేనొకణ్ణి.

అక్కడికి వెళ్ళకపోతే మాత్రం, బయటవుంటే ఆదివారాలు ఆ మాత్రం ఖర్చు చేయకుండా వుంటానా అనేమానసికమయిన ఓదార్పుతో అక్కడికి వెళ్ళే వాళ్ళలో నేను కూడా వుంటాను. అలాగే ఆదివారం వెళ్లాను.

రేస్‌కోర్స్‌లో, ఫస్ట్ ఎన్‌క్లోజర్‌లో నిలబడి వున్న సంతోష్‌ని చూసి దిగ్భ్రమ చెందాను. సంతోష్‌కి నాలాగా డబ్బు పిచ్చి వుందని తెలియదు నాకు. దగ్గరకి వెళ్ళి పలకరిస్తే నవ్వాడు మెత్తగా.

“మీరు వస్తూంటారా?” అడిగాడు.

అవునన్నట్లుగా తల వూపాను. ఇంకా ఆ కొత్త వాతావరణానికి, కోలాహలానికి అలవాటుపడని సంతోష్ బెరుకుచూపులని బట్టి పసికట్టాను, సంతోష్ అక్కడికి

రావటం అదే మొదటిసారని.

నా వూహ నిజమే.

"ఇదే మొదటిసారి సార్, సరదాగా చూద్దామని వచ్చాను" కొద్దిగా వుత్సాహంగా చెప్పాడు.

"కాంబినేషన్ ఏమిటి?" అడిగాను.

"అంటే?" అర్థంకాలేదు సంతోష్‌కి.

"జాక్‌పాట్ టిక్కెట్ కొన్నారా?"

"ఒకటి కొన్నాను సరదాగా."

"నెంబర్లు చెప్పండి"

జేబులు తడిమి, పంచ్ చేసిన కార్డు తీసి చూపించాడు. నేను అంతకుముందు రాత్రి కష్టపడి, రేసులో పరిగెత్తే గుర్రాల బరువు, వయసు మొదలయిన వివరాలతో తయారు చేసిన కాంబినేషన్ కాదది ఫోర్త్ లెగ్‌లో తేడా వుంది.

"ఎవరు చెప్పారీనంబర్లు?" అడిగాను టిక్కెట్ తిరిగి ఇచ్చేసి.

"నోటికి వచ్చింది చెప్పాను ఎలాగైనా అయిదు రూపాయలు పోయేవేగా" నవ్వాడు.

"మరయితే దేనికి వచ్చినట్లు? ఇక్కడికి జాక్‌పాట్ టిక్కెట్‌కొని వచ్చే ప్రతీ వ్యక్తికీ, జాక్‌పాట్ తనకే లభిస్తుందనే ఆశ కొంచమయినా వుంటుంది వుండాలి నిజానికి."

"మెటీరియల్ కోసం వచ్చాను. డబ్బు సంపాదించాలని కాదు."

అప్పుడు గుర్తొచ్చింది నాకు, సంతోష్ కథలు వ్రాస్తూంటాడని. ఓసారి బైండ్ చేసిన తన కథల కట్టింగ్స్ నాకిచ్చాడు చదవమని. ఓపికలేక ఇంటివాళ్ళమ్మాయికి ఇచ్చాను చదువుతానంటే

"కథకు ప్లాట్ వెదకడానికి వచ్చారా? జాగ్రత్తగా ఇతరుల సంభాషణ వింటే మీకు తప్పకుండా మంచికథే తడుతుంది".

"ప్లాట్ సిద్ధంగానే వుంది ఈ రేసుల



అదే కథ

"ఎవరికిచ్చావ్?" అని గర్జించాడు రాయుడు.

"రామారావ్‌కి" అంది రాధ

"ఎన్నాళ్ళయింది?

"అప్పుడే ఏడాదవుతుంది."

"ఇంతవరకూ నాకెందుకుచెప్పలేదూ?"

"తిడతావని."

"ఓహో! అయితే నీ యిష్టమొచ్చినట్లు ఇచ్చేయడమేనా? బుద్ధిలేదూ?"

"రామారావు చాలా మంచివాడు!"

"అయితే—అడిగి పుచ్చేసుకో-ఇంకెవరికీ యివ్వక."

"అడిగితే బాగుండదు—ఇవ్వడు!"

"నా కదంతా తెలియదు. రేపీపాటికి అడిగి తీసేసుకోవాలి" అని అరిచాడు రాయుడు

రాయుడు—రాధ. తండ్రి కూతుళ్ళు. మరా యిచ్చేసినది—రాధమ్మగారి మనసు అనీ కథ!

—ముద్దా రమేష్.

గురించి నాకేమీ తెలియదు సహజత్వం కోసం, కొన్ని విషయాలు తెల్సుకోవాలని వచ్చాను" చెప్పాడు సంతోష్.

"మెటీరియల్ కోసం ఇంత దూరం వచ్చారా?" అడిగాను నవ్వి చెప్పాడు.

"కథంతా ఇక్కడే జరుగుతుంది. మీరు టైప్‌రైటర్స్ లేకుండా ఎలా మీ టైప్ ఇన్‌స్టిట్యూట్‌ని నడపలేరో, అలానే నేను కూడా మెటీరియల్ లేకుండా కథ వ్రాయ లేను."

"కేరీ ఫార్వర్డ్ అయింది ఎవరి అదృష్టం ఎలా వుంటుందో ఈసారి."

"అంటే?" అడిగాడు.

"నిన్న జరిగిన రేస్‌లో ఎవరూ జాక్ పాట్‌ని సాల్వ్ చేయలేక పోయారు నిన్న వచ్చిన కలెక్షనంతా ఈ రోజు ఎవరు జాక్‌పాట్ సాల్వ్ చేస్తారో వాళ్ళకి లభిస్తుంది. నిన్నటి కలెక్షన్ లక్షాతొంభై ఆరువేల రూపాయలుకాక, ఇవాల్టి దాని కన్నా ఎక్కువ వుంటుంది"

మొదటి రేసు మొదలయింది. మాటల్లో మొదటి రేస్ జాక్‌పాట్‌లో కలపరని చెప్పాను.

"చూసారా తెలియక ఇది రాసివుంటే పాఠకులు విమర్శిస్తారు ఇలాంటివి తెల్సుకోవాలనే వచ్చాను"

జాక్‌పాట్ తనాలా ట్రిబిల్ ఈవెంట్, ఫోర్‌కేస్ట్, విన్, ప్లేస్ మొదలయిన బెట్స్ గురించి వివరిస్తే, శ్రద్ధగా కొన్ని పాయింట్స్ తనతో తెచ్చుకున్న నోట్ బుక్‌లో వ్రాసుకున్నాడు సంతోష్ ఫొటో ఫినిష్, నెక్, గుర్రం ఖరీదు, మెంబర్స్ ఎంక్లోజర్, ఇంకా చాలా వివరాలు వ్రాసు కున్నాడు. కొద్దిగా నవ్వొచ్చింది నాకు సంతోష్ విద్యార్థిలా అలా వ్రాసుకుంటే.

రేస్‌కోర్స్‌లోని వాళ్ళంతా తమ అదృష్టం ఎలా వుంటుందా అని ఆతృతగా ఎదురుచూస్తుంటే, నా ప్రక్కన కూర్చున్న సంతోష్ మాత్రం తీరికగా సిగరెట్ త్రాగుతూ, రేస్ చూసే వాళ్ళని పరికిస్తు న్నాడు.

తనకి పనికి వచ్చే పాత్రల కోసమేమో? అదే నిజమయితే, ప్రతీరచయితా ఓ దొంగ కింద జమ ఎవరినో చూసి, వాళ్ళని గురించి తనిష్టం వచ్చినట్లు వూహించి, వాళ్ళని కాగితం మీద అనేక రకాలుగా మార్చివ్రాసి ఒకోసారి వాళ్ళని చంపేసి

మొదటి రేసు ముగిసింది. సంతోష్ తన నోట్ పుస్తకంలో మరికాస్త ఏదో వ్రాసు కున్నాడు

"మొదటి లెగ్ సాల్వ్ అయింది. దేముడి దయవల్ల మిగతా నాలుగు లెగ్స్ కూడా సాల్వ్ అయితే బావుణ్ణు" అన్నాను. థ్రిల్ మొదలయింది నాలో నా జేబులో అరవై రూపాయలు విలువ చేసే పన్నెండు జాక్‌పాట్ టిక్కెట్స్ వున్నాయి

రెండో రేసు మొదలయేముందు సంతోష్ తను వ్రాయబోయే కథ టూకీగా చెప్పాడు.


"ఎలా వుంది?" అడిగాడు కథ పూర్తయ్యాక,

"బావుంది ముగింపు ఆ విధంగా వుంటుందనుకోలేదా" చెప్పాను

సంతోష్ కళ్లు కొద్దిగా మిలమిలా మెరిసాయి

"నిజంగా ముగింపు ఆ విధంగా

ఓ ప్రేమకథ—



వుంటుందనుకోలేదు?" అడిగాడు.

"అనుకోలేదు. ఏం?"

"అయితే కథ సక్సెస్ ముగింపు అనుకోని విధంగా వుంటే అది మంచి కథ కింద లెక్క. ఓ. హెన్రీ పద్ధతి అది."

"ఓ. హెన్రీ?" అడిగాను.

"ఓ. హెన్రీ కొన్నివందల కథలు వ్రాసాడు ఇంగ్లీష్‌లో. ఓ. హెన్రీ కథలు వూహకందకుండా, ఆశ్చర్యం కలిగించే మలుపుతో ముగుస్తాయి 'మేగెస్‌గిఫ్ట్'అనే కథ చెప్తాను వినండి ఉదాహరణకి."

రెండో రేసు మొదలయింది. సంతోష్ కథ చెప్పి అడిగాడు. "ఎలావుంది ఇది?"

"సారీ. అంతా వినలేదు. సెకండ్ లెగ్ కూడా సాల్వ్ అయింది. 'ట్వంటీత్ సెంచురీ'నే ముందర వచ్చింది నేనను కున్నట్లుగా."

సంతోష్ మొహం కొద్దిగా కోపంగా ముడుచుకుంది. "ఓ గొప్ప హెన్రీ కథ మిస్ అయ్యారు" అన్నాడు.

"జాక్‌పాట్ వస్తే ఏంచేస్తారు?" అడిగాను మూడో రేసు మొదలయే ముందు.

"రాదు."

"మీ కథలో రాదనుకోండి. కాని నిజంగా వస్తే మీకు?"

"రేపు మధ్యాహ్నం ఒంటిగంటం పావుకి వెళ్ళే విమానంలో బొంబె వెళ్తాను వెంటనే కేవలం విమానంలో జరిగే కథకి ఓ మంచి ప్లాట్ వుంది నా దగ్గర. బొంబేలాంటి పురాతనమయిన నగరంలో జరిగే కథకి కూడా నా దగ్గర మంచి ప్లాట్ వుంది. చాలా రోజులనుంచి బొంబే చూడాలని కూడా వుంది. సరదాగా ఓ నాలుగయిదులు రోజులక్కడ అక్కయ్య దగ్గర వుండి, బొంబే దగ్గరలోనే వున్న పురాతనమయిన కేవ్స్ చూపి, కొన్ని

పాయింట్స్ నోట్ చేసుకుని వచ్చేస్తాను."

"మిగతా డబ్బుతో?"

"ఆలోచించాలి."

రేస్‌కోర్స్‌లో పరిచయమయిన అనేక మందిని అడిగాను జాక్‌పాట్ తగిలితే, ఆ డబ్బుతో ఏంచేస్తారని? కేవలం పది పేజీల కథ వ్రాయడం కోసం విమానం ఎక్కుతానని, బొంబే వెళ్తాననీ ఇంతదాకా సమాధానం చెప్పలేదు నాకు, ఎవరూ. నేను విన్న అనేక వందల సమాధానా లన్నిటికన్నా సంతోష్ చెప్పిన జవాబు వింతగా వుంది నాకు.

"కాసేపు అలా తిరిగి వస్తాను." అన్నాడు సంతోష్ మూడో రేస్ అయాక లేచి.

నేను 'బాపూస్ గిఫ్ట్' ముందు వస్తుందా? లేక 'జోకర్' ముందు వస్తుందా అన్న మీమాంసలో వున్నాను. తల వూపాను యధాలాపంగా.

అన్ని రేస్‌లు అయిపోయాయి. నాకు రాలేదు జాక్‌పాట్ ఈసారి కూడా.

కాంటీన్‌లో ఓ స్నేహితుడు కనబడి చెప్పాడు నా దగ్గరకి వచ్చి.

"జాక్‌పాట్ ఇద్దరు సాల్వ్ చేసారు. ఒకొక్కరికీ లక్ష ఎనభై వేల చిల్లర వచ్చిందట." చెప్పాడతను.


"నాకు ప్లేస్, విన్‌లలో ఖర్చు లొచ్చాయి" చెప్పాను నిర్లిప్తంగా.

"మీ లైబ్రరీ ఫ్రండ్‌కి తగిలింది జాక్‌పాట్. ఆయన ఎప్పుడూ కనబడలేదే రేస్‌కోర్స్‌లో" అడిగాడతను అకస్మాత్తుగా.

"లైబ్రరీ మిత్రుడా?" అడిగాను చటుక్కున నేను.

"అవును. కథలూ అవీ రాస్తూంటాడు."

ఓ ప్రేమకథ



2

"సంతోష్?"

"కరెక్ట్."

"అరే!"

సంతోష్ సిటీ సెంట్రల్ లైబ్రరీలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నాడు

* * *

సంతోష్ ఇరవై ఆరేళ్ళ చక్కటి రచయిత. కథలు బాగా వ్రాస్తాడని ఇంటి వాళ్ళమ్మాయి అనేకసార్లు మెచ్చుకొంది.

ఆ వార్త తెలిసి చాలా బాధపడ్డాను. కావాలని లైబ్రరీనుంచి 88 కథలున్న రెండు ఓ. హెన్రీ కథల సంపుటిలు తెప్పించి చదివాను

సంతోష్ చెప్పింది నిజమే. మంచి కథలు. చాలా మంచి కథలు అవి. ఆ కథల్లో గొప్పదనం, రచయిత పాఠకుడి వూహకి అందకుండా, కథలని ఎదురు చూడని విధంగా ముగించేస్తాడు.

సంతోష్‌కి ఓ హెన్రీ కథలంటే బాగా ఇష్టం. "మేగెస్ గిఫ్ట్' కథ అన్నా "ఆఫ్టర్ ట్వంటీ ఇయర్స్" అన్న కథ అన్నా అమిత ఇష్టం. ఇంగ్లీష్ రచయిత ఓ. హెన్రీ అభిమాని తెలుగు రచయిత సంతోష్.

ఓ. హెన్రీ కథలు, ఆ కథల్లోని అనుకోని ముగింపు నచ్చే సంతోష్

ఓ హెన్రీ ఈనాడు బ్రతికుంటే తన అభిమాని సంతోష్ జీవితంలోంచి మంచి కథ మరోటి అల్లగలిగేవాడేమో అనిపిస్తుంది నాకు

సంతోష్ నాతో చెప్పినట్లుగానే, జాక్‌పాట్ డబ్బుతో మర్నాడు బొంబేకి బయలుదేరాడు విమానంలో. ఆ విమానం మధ్యలో కూలిపోతుందని, తన జీవితం అలా ముగిస్తుందనీ తెలిస్తే, సంతోష్ ఆ విమానమే కాదు. అసలు ఎప్పటికీ విమానమే ఎక్కేవాడు కాదు.

తను మెచ్చుకునే కథల్లోని ముగింపు లాంటిది సంతోష్ జీవితాన్ని వరించింది- బేంక్‌లో, సంతోష్ ఎకౌంట్‌లో ఇప్పుడు ఎంతో డబ్బు,ఎవరికీ వుపయోగపడకుండా.

ఓ. హెన్రీ ఒక్కసారి బ్రతికితే ఎంత బావుండును అనిపిస్తోంది ఇప్పుడు నాకు.

***

చిన్న కథ




దొంగాడువానిరా

రామూ కళ్ళు జ్యోతుల్లా మెరిశాయి. వెనకా ముందు మరి చూళ్ళేదు. నలుపురంగులో ఎండపడి తళతళా మెరుస్తున్న పర్సు చూసిందే తడువుగా వంగి తీసుకొన్నాడు. అంతలోనే తనకి ఎదురుగా రిక్షారావడం, రిక్షాలో సూట్‌వాలా "రిక్షా! ఆపు ఆపవోయ్!" అనడం విని త్రుళ్ళి పడ్డాడు. రిక్షావాలా తనకి నాలుగ గడుగుల దూరంలో రిక్షా ఆపడం, సూట్‌వాలా తన వైపుకి తిరిగి చూడ్డం యథావిధిగా జరిగిపోయాయి.

రామూ పర్సు జేబులో తొయ్యబోతూ చూడకూడదనుకుంటూనే సూట్ వాలా వైపు చూశాడు. ఆ దరిద్రపు క్షణంలోనే ఇద్దరి చూపులూ కలిశాయి. రామూ ముఖంలో భావాలు మాపి నల్లబడ్డాయి. 'ఈ పర్సు అతనిదేనేమో?' ప్రశ్నించుకున్నాడు లోలోనే. 'కాదు. కానేకాదు. పర్సు తీసిన తర్వాతే రిక్షా వచ్చింది.' సమాధానపరచుకున్నాడు వెంటనే 'సిరి వస్తుంటే మోకాళ్ళడ్డమైనట్టు ఏమిటిది?' డీలా పడిపోయాడు. ఆ కాసిన్ని క్షణాల్లోనూ విపరీతమైన సంఘర్షణ. కాలంకంటే వేగంగా పరిగెత్తిన ఆలోచన్లు. ఏదేమైనా సూట్‌వాలాకి పర్సు ఇచ్చేందుకు రామూ మనసు ససేమిరా అంగీకరించలేదు.

రామూ దరిద్రపు జీవితం నిజాయితీ కూడా నశింపజేస్తుందని సిగ్గుపడలేదు. 'ఇన్నాళ్ళకి భగవంతుడు కొంచెం కరుణిస్తే, ఏమిటీ మనుష్యులిలా అడ్డుపడ్తున్నారు?' తనలోతనే ఏదో అజ్ఞాత శక్తిని దీనంగా, మౌనంగా ప్రశ్నించాడు రామూ.

రామూని కష్టాలు వరించినంతగా తను వరించలేదు. అతని జీవితం దరిద్రంలో మునిగి ఉంది. తండ్రిలేడు, తల్లీ, తోబుట్టువులూ ఉన్నారు. తనే ఇంటి పెద్ద. ఇంట్లో తన చాలీ చాలని సంపాదన ఆకలి, కన్నీళ్ళు, బాధలు, సమస్యలు. వెరసి ఒంటి పూట పస్తులు. అటువంటి తనకి రెండు రోజులు హాయిగా గడిచేందుకు పర్సు దొరికితే, ఈ మనిషి, ఈ సూట్‌వాలా కాకుండా చేస్తాడా? ఎలా? ఏం చెయ్యాలి? ఎటు పరిగెత్తాలి? ఎలా తప్పించుకోవాలి? అనుకుంటుండగానే—



"ఏయ్? అబ్బాయ్!" పిల్చాడు సూట్ వాలా.

జేబులో ఇముడుకుపోబోయిన పర్సు పైకితీసి నిరాశగా చూశాడు రామూ.

"ఈ పర్సు నాది. నాకు దొరికింది" చెప్పాలనుకునే చెప్పలేకపోయాడు.

"మీ పర్సేనా?" ముందుకు వెళ్ళి అందించాడు.

సూట్ వాలా పర్సు అందుకుని జేబులో తోసుకుంటుంటే, మౌనంగా ప్రతిమలా నిలబడిపోయాడు.

రిక్షా కదలబోతుందనగా —

"పర్సు విప్పి చూసుకోండి. డబ్బు ఉందో లేదో!" అన్నాడు ఎలాగో.

"పరవాలేదు."

"పరవాలేదని కాదు. చూసుకోండి."

అతను పర్సు విప్పి చూశాడు. దమ్మిడీ అయినా లేదు. పైగా ఏదో కాగితం ప్లాస్టిక్ పేపర్‌కింద అక్షరాల్తో కనిపించింది. సూట్ వాలా కళ్లు అతనికి తెలీకుండానే చదివాయి.

"ఈ దరిద్రపు పర్సు ఎవరి చేతుల్లో కొస్తుందో వాడు గాడిద."

అదృశ్యంగా ఎవరో తెరలుతెరలుగా నవ్వుతున్నారు

రాముని కోపంగాచూస్తూ. "రిక్షా!పోనీ వోయ్!!"అన్నాడు విసురుగా సూట్ వాలా.

రామూ మాత్రం నవ్వుతూ "ఇంతకీ పర్సు మీదేనా!" అనడిగాడు.

మొత్తానికా పర్సు "దడిగాడువాన సిరా"ది.

—లక్కోజు రాజాగణేష్

గిరిదాటని సంస్కారం

వేమకోటి సీతారామశాస్త్రి
కశింకోట ప్రభాకర దేవ్

ఇంకా చీకటి పడలేదు. స్నానంచేసి, సన్నగా యీల వేసుకుంటూ గిరి నిలువెత్తు అద్దంకు ఎదురుగా నిల్చొని తల దువ్వుకుంటున్నాడు. నిలువుటద్దం మీద వెలుగుతున్న బల్బు పాము పడగమీది మణిలా వెలిగిపోతోంది వాచీవేపు చూసు కున్నాడు. ఇంకా ఆరుకాలేదు గిరి తనలో నవ్వుకున్నాడు. లైటువేసినంత మాత్రాన సాయంకాలమై పోతుందా?

తలుపు చప్పుడైనట్లనిపించి వెనక్కు తిరిగాడు. కానీ రెండోసారి చప్పుడు కాలేదు తన భ్రమ. ఆరు దాటితేకాని రానని చెప్పింది, అరుణ. నిముషాలు యుగాలుగా మారటం అంటే ఇదేనను కున్నాడు

'ఎప్పుడూ ఇంతే అరుణతోటి. సినిమా ప్రారంభమయితేగాని హాల్లోకి వెళ్ళి కూర్చోవద్దంటుంది. ఇంకెంతకాలం ఈ దొంగబ్రతుకు' అనుకున్నాడు గిరి

ఏమీ తోచక రూంచుట్టూ చూశాడు ఘోటక బ్రహ్మచర్యాన్ని ప్రతిబింబిస్తు న్నది ఆ గది. అస్తవ్యస్తంగా చిమ్మబడ్డ పుస్తకాలు టేబిలుమీద టీ కాచుకునే సామాన్లూ, సగం మడిచీ మడవని దోమ తెర షూటింగు అయిపోయిన తరువాత ఒదిలేసిన సినీమా సెట్టింగులా వుందా రూము.

మళ్ళా తలుపు తట్టిన చప్పుడు. అరుణ కోసం ఆదుర్దాగా తలుపుతీస్తే ఎదురుగా చిరునవ్వుతో పాలమనిషి.

"ఏటి బాబూ! తలుపు వేసుకుని ఆలో సిస్తున్నారు?" అంటోంది పాలమనిషి నవ్వుతూ.

గిరి మాట్లాడకుండా పాలు తీసు కున్నాడు. తలుపేసుకుని మళ్ళా నిరీక్షణ. నిముషాలు యుగాలుగా వున్నాయతనికి. ఏం తోచక టీపాయ్‌మీదనున్న పత్రిక తీశాడు. గతవారం ప్రచురణ అయిన తన కథమీద అభిప్రాయాలు చదివాడు. చాలా బాగుందని పొగడ్తలే, అన్ని ఉత్తరాల్లోనూ. అసలు ఉత్తరాలు జీవి తాల్ని ఎంత చిత్రంగా మలుపు తిప్పు తాయో ఎవరికి తెలుసు? తన కథలమీద ఉత్తరాలు రాసిన అరుణ జ్ఞాపకం వచ్చింది.

* * *

"మీ కథలుచదివి నేను ఎప్పట్నుంచో మీ అభిమాన పాఠకురాలినయ్యాను. ముఖ్యంగా మొన్న రాసిన "బలిపశువులు" అన్న కథానికలో కట్నాల సమస్యను చర్చించారు. ఎంతో బాగుంది. మీ ఎడ్రసు తెలుపండి". అని పత్రికల కేరాఫ్ ఎడ్ర

ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే ఇద్దరిదీ ఒకే వూరు. ఏదో ఆఫీసులో టైపిస్టుగా పని చేస్తోందా అమ్మాయి. వెంటనే తన ఎడ్రసు రాసి పంపాడు.

ఆ రోజు ఆదివారం. క్రొత్తగారాసిన కథను మరోసారి చదువుకుని, నిద్ర రాక మంచంమీద అరనిద్రలో వుంటే తలుపు చప్పుడయ్యింది. ఎదురుగా ఒక మెరుపులా మెరుస్తున్న ఒక అపరిచితస్త్రీ. ఆమెతోబాటు ఒక చిన్నమ్మాయి.

"మీరేనా గిరిగారు?" అందామె చేతులు జోడిస్తూ. గిరి ఆమెనుచూసి తొట్రుపాటు పడ్డాడు.

"ఆ నేనే! లోపలికి రండి" ఆహ్వానించాడు.

"నా పేరు అరుణ. ఈ అమ్మాయి మా చెల్లి" అంది.

"చాలా సంతోషం" అన్నాడు గిరి ఏం మాట్లాడాలో తెలియక. ఇద్దరిమధ్యా కాసేపు నిశ్శబ్దం

"మీ కథలు చాలా బావుంటాయి. ప్రతీ విషయాన్నీ రాజీ దృక్పథంతో కాకుండా కూలంకషంగా చర్చిస్తారు" అంది

గిరి సిగ్గుపడ్డాడు పొగడ్తకు.

"అందరూ కథల్ని పొగిడితే విమర్శ చేసి లోపం ఎవరు ఎత్తిచూపిస్తారండీ?" అన్నాడు.

"అయితే సినిమా నటుల్లా అభిమాన సంఘం కాకుండా, దురభిమాన సంఘం ఒకటి మీ పేరున పెట్టమంటారా?" ఇద్దరూ నవ్వుకున్నారు. గిరి లేచాడు టీ పెట్టడానికి.

"మీరేం అతిథిమర్యాదలు చెయ్యొద్దు. కాసేపు మాట్లాడుదామని వచ్చాం" అంది.

"అయినా నా కోసం" అన్నాడు గిరి.



చొరవగా అరుణే టీ పెట్టింది. ముగ్గురూ త్రాగారు. తరువాత కథానికల మీదకు చర్చలు మళ్ళాయి.

"ఇంతగా చదువుకున్నారు. మీరు కూడా కథలు రాయండి" అన్నాడు చను వుగా ఆమెతో.

"ఇంక నా బ్రతుక్కి కథ లొక్కే తక్కువ" అంది అరుణ నిట్టూరుస్తూ.

అలా వాళ్ళ స్నేహం కథ చిలవలు పలవలు వేసింది. ఒకనాడు నాగావళీనదీ ఒడ్డున ఇసుకలో కూర్చున్నప్పుడు అడి గింది అరుణ.

"సార్! రచయిత కథల్లో వర్ణించే ఆశయాలు సమాజం కోసమేనా? లేక తను ఆచరణలో పెట్టాలని ఆకాంక్షిస్తూ వుంటాడా?" అంది. ఆమె చేతిలో ఇసుక రేణువులు తూర్పుగాలికి వాలుగా ఎగురు తున్నాయి.

"చాలా మంచి ప్రశ్న అడిగావు అరుణా! చాలామంది ఆదర్శాలు వల్లె వేస్తారు. అవి తమ జీవితంలో ఆచరించ డానికి సాధ్యంకాదు. కారణం ఏమిటంటే తమచుట్టూ వుండే పరిస్థితులు వాళ్ళని ఆ పని చేయనియ్యవు" అన్నాడు.

"ఏమిటా పరిస్థితులు అలాగయితే మరి నైతిక విలువలు?"

"పరిస్థితులు ఏవైనా నైతిక విలువలు వేరు. ఒక రచయిత ఉన్నాడనుకో. అతను కట్నాలు తీసుకోవటం మహా పాపం అని రాసినా, పాపం అతని వెనుక వుండే కుటుంబ అవసరాలు అతన్ని ఆద ర్శానికి బలిపెట్టనియ్యవు. వాస్తవానికి నైతిక విలువలతో జీవితాన్ని రచనా వ్యాసంగానికి ముడిపెట్టుకున్న రచయితలు నూటికి ఒకరో యిద్దరో వుంటారు" అన్నాడు.

కరుగుతున్న సాయం సంధ్యలో అరుణ చాలా అందంగా కనిపిస్తున్నది. ఫుల్‌వాయిల్ పువ్వులచీర గాలిని కౌగ లించుకుని శరీరానికి అతుక్కుపోయి వింత అందాల్ని చిమ్ముతున్నది. బారెడు జడలో తురుముకున్న గులాబీపువ్వు గాలికి అటూ ఇటూ ఊగుతున్నది, ఆమె మన స్సులో ఉండే సందేహంలా.

"అయితే మీ జీవితంలో ఆదర్శాలు గూడా రచనల వరకే పరిమితమా?"

నవ్వాడు గిరి.

"నేను రచనలవరకే పరిమితం చేసుకోలేదు అరుణా. ఒంటరివాణ్ణి ముందూ వెనకా ఎవ్వరూ లేరు ఒకప్పుడు ఎవ రయినా వున్నా వాళ్ళందర్నీ ఒదిలి నేను నా కోసరం,నా జీవితంకోసరం ఏమయినా చేయగలను" అన్నాడు దృఢంగా.


"అయితే మీరు వర్ణాంతర వివాహం చేసుకోగలరా?"

"ఏం తప్పా? అయినా ఈ రోజుల్లో ఇంకా వాటి గురించి ఆలోచించడం తెలివితక్కువ" అన్నాడు గిరి.

"అలాగనకండి. మీరు అగ్రవర్ణాలకు చెందినవారు."

"నా కవేం పట్టింపులు లేవు అరుణా. నా వివాహ విషయంలో నేనప్పుడే ఒక నిర్ణయం చేసుకున్నాను. కానీ ఇంకా ఆ అమ్మాయి అంగీకారం అడగలేదు."

అరుణ హతాశురాలైంది. ఆమె ఆశా భంగాన్ని కనిపెట్టి గిరి మళ్ళా ప్రారం



బించాడు.

"ఆ అమ్మాయిని చూస్తావా?" అరుణ ఆశగా తల వూపింది. పర్సులో ఫోటో దాచుకున్నాడేమో ననుకుంది.

"ఈ కళ్ళలోకి చూడు" అడిగాడు దగ్గరగా జరుగుతూ.

అరుణ దగ్గరగా చూసింది కను పాపల్లో తన ప్రతిబింబం కన్పించింది. సిగ్గుపడింది. గాలికి కంట్లో ఇసుకరేణువు పడింది. రెండు చేతుల్తో తలదగ్గరకు తీసుకుని కంట్లో ఉండే ఇసుకరేణువు వూదాడు సిగ్గుతో అరుణిమ దాల్చిన ఆమె బుగ్గల్లో తన ప్రతిబింబాన్ని చూసుకున్నాడు గిరి.

"యూ పిల్లీ" అంది అరుణ బుగ్గలు తుడుచుకుంటూ ఇద్దరూ హాయిగా నవ్వుకున్నారు.

"ఎప్పుడు చేసుకుందాం పెళ్ళి?"

"మీ ఇష్టమే"అంది పిచ్చిగా ఇసుకలో గీతలు గీస్తూ.

"మరి మీ వాళ్ళతో చెప్పావా? మరి వాళ్ళు అంగీకరిస్తారా?"

అరుణ గుండెల్లో రాయి పడింది. ఆమె విషయం ఆలోచించలేదు తన తండ్రి తెచ్చే జీతానికి తన జీతం ఇస్తే గాని ఇల్లు గడవదు. పక్షవాతంతో లేవ లేని తల్లితో.

"అంగీకరిస్తారు గిరీ! కానీ ఒక్క షరతుమీద. నా జీతం మాత్రం ఇంటికి ఇవ్వాలి" అంది

"అలాగే తప్పకుండా' జీతంకోసం కాదుకదా నేను నిన్ను పెళ్ళి చేసుకునేది." అన్నాడు దగ్గరకు తీసుకుంటూ

అప్పుడే దూరంగావున్న కోటేశ్వరుని కోవెల్లో గంటలు మ్రోగాయి

* * *

తలుపు చప్పుడుతో గిరి ఆలోచనల వలయం తెగిపోయింది. వాచీ చూసు

కున్నాడు. అరుంపావు అయ్యింది. గిరికి అరుణమీద కోపం వచ్చింది. రావటం ఇంత ఆలస్యమా? లోపలకు రాగానే దగ్గరకు తీసుకుంటూ శిక్ష వెయ్యాలి అనుకుంటూ తలుపు తీశాడు.

ఎదురుగా ఏభై ఏళ్ళు పై బడ్డ ముసలాయన. ఆశ్చర్యపోయాడు గిరి.

"ఎవరు కావాలండీ?" అన్నాడు ఆశ్చర్యంనుండి తెప్పరిల్లుకుంటూ.

"మీరేనా గిరిగారు?" అందా ముసలి కంఠం

"అవును. లోపలికి రండి" అన్నాడు.

"నేను నీ కోసరమే వచ్చాను నాయనా!" అన్నాడు సోఫాలో కూర్చుంటూ.

గిరి తలుపుమూసి లోపలకు వచ్చాడు.

"చెప్పండి" అన్నాడు గిరి అసహనంగా ముళ్ళమీద కూర్చునట్లు కూర్చుంటూ. తొందరగా రానందుకు అరుణను తిట్టుకుంటూ.

మళ్ళా తలుపు చప్పుడయ్యింది అరుణ వచ్చేసింది. ఈ ముసలాయన్ని ఎలా సాగనంపటం భగవంతుడా అనుకుంటూనే తలుపు తీశాడు. అరుణ రాలేదు. ఆమె చిన్నచెల్లి వచ్చింది.చేతిలో చీటీ పెట్టింది.

"మా అమ్మకు బాగులేదు, సినీమాకు రాలేనందుకు క్షమించండి-అరుణ" అన్న చీటీని జేబులో పెట్టుకుని తలుపేసి వచ్చాడు.

"నీ కేమయినా అర్జంటు పను లున్నాయా నాయనా?" అడిగాడు ముసలాయన.

"లేవండి" అన్నాడు పైపూడదీసుకుంటూ.

"నీ కథలు చదువుతుంటాను బాబూ! చాలా బాగుంటాయి. వాస్తవికతను మానవత్వంతో నిశితంగా పరిశీలించి రాస్తావు" అన్నారు జగన్నాధం

"ఏముంది లెండి కుర్రవాళ్ళం. ఊసుపోక రాసుకుంటున్నాం. వాస్తవానికి మీ కాలంలో వుండే కథానికా సాహిత్యానికి ముందు మేమెంతలెండి" అన్నాడు.

"అలాగనకు నాయనా సాహిత్యంమీద మారుతున్న సమాజంలో విలువలు, కాలమాన పరిస్థితులు దాడిచేస్తాయి. దాన్ని బట్టే రచనాధోరణి గూడా మారుతుంది" అన్నారాయన.

"నిజమేనంచీ" అన్నాడు గిరి ఆయన సాహిత్య విమర్శకు ముగ్ధుడవుతూ

"నేనొక పనిమీద వచ్చాను బాబూ! రచయితగా నీవు సమస్యాపరిష్కారం చేసి కథ రాస్తావో?" అన్నాడు జగన్నాధం కథ అనగానే గిరికి ఎనలేని ఉత్సాహం వచ్చింది. క్రొత్తతరానికీ పాతతరానికీ సంబంధించిన సమస్యలా అనిపించింది ఆయనకు

"చెప్పండి" అన్నాడు గిరి స్టవ్ వెలిగించి, టీ నీళ్ళు పడేసి కూర్చుంటూ

"సమస్య ఎవరిమీదుగానో చెప్పటం కన్నా నా పరంగానే ప్రారంభిస్తాను బాబూ" అన్నారాయన.

"నేను దిగవ వర్గానికి చెందినవాణ్ణి బాబూ! మా తండ్రి తాతలు జమీందారీ ఛాయాలో బ్రతికినవారు. నా దగ్గరకు వచ్చేసరికి అన్నీ సర్వ నాశనమై పోయాయి. మా కులంలోనే అమ్మాయిని

పెండ్లి చేసుకుని, రైస్ మిల్లులో ఫోర్ మేన్ పని చేస్తూ మొన్నటివరకూ కాలం నెట్టుకొచ్చాను. చూపానదని పని తీసేశారు మొన్ననే. మా పెద్దమ్మాయి ఉద్యోగంచేస్తూ మూడొందలు సంపాదిస్తోంది. దానితో కలిపితే నా గుండెలమీద ఆరు కుంపట్లు వున్నాయి. ఆ తర్వాత వాడు ఊహలు తెలియని పసిపిల్లవాడు తోనేకాక వాళ్ళమ్మ ప్రతీ రెండేసి రోజులకు విపరీతమైన గుండెనెప్పితో బాధ పడిపోతూ వుంటుంది" అని దగ్గారు జగన్నాథం. కొన్ని క్షణాల్లో అది విపరీతంగా మారిపోయింది.

గదిలోకి వెళ్ళి మంచినీళ్ళు తెచ్చి ఇచ్చాడు గిరి.

"రైసుమిల్లు గుమస్తా ఉద్యోగంలో డబ్బు సంపాదించలేకపోయినా ఆఖరికి ఈ దగ్గు సంపాదించాను బాబూ! అయితే మా పెద్దమ్మాయి ఒక అబ్బాయిని ప్రేమించింది. పెళ్ళిచేసుకుంటానని కూర్చుంది."

"దానికేమంత భాగ్యం పెండ్లి చేసేయండి. మీ తరంవాళ్ళు యీ తరాన్ని ప్రోత్సహించకపోతే ఎలాగ?"

జగన్నాథంగారు చిరునవ్వు నవ్వారు.

"కానీ అతను మా కులం కాదు బాబూ!"

"అయితే మీకన్నా తక్కువ కులమా?"

"కాదు బాబూ! అతను అగ్రవర్ణానికి చెందినవాడు."

"అయితే అతనేం మోసకాడా? దురభ్యాసాలేమైనా వున్నాయా?"

"ఏంలేదు బాబూ! ఆయన ఉన్నతమైనవాడు. మంచి సంస్కారవంతుడని



చెప్పింది" అన్నారు నుదుటను పట్టిన చెమటను తుడుచుకుంటూ.

"అబ్బాయి తలిదండ్రులు ఎవరైనా ఆ వివాహానికి పేచీ పెట్టారా?"

"లేదు."

"అయితే కట్నాలదగ్గర పేచీ వచ్చిందా?"

"కాదు బాబూ! అతను కట్నం తీసుకుని పెండ్లి చేసుకోవలసినంత నీచహృదయుడు కాదు. వాస్తవానికి పెండ్లి చేసుకున్న తరువాత జీతం గూడా ఇంటికి ఇమ్మన్నంత విశాలహృదయుడు" అన్నారు.

గిరి ఒక్కసారి ఆశ్చర్యపోయాడు.

"అయితే మరేమండీ! మీరు ఎలాగ పెండ్లి చేయలేరు. మంచివరుడంటున్నారు. వారుభయులు ప్రేమించుకున్నారు. మీరు రెండక్షతలు వేసి, వారిని ఆశీర్వదించండి" అన్నాడు గిరి.

"అక్కడే నాకూ మా అమ్మాయికీ పేచీ వచ్చింది బాబూ!"

"ఎందుకండీ! మీలాంటి పెద్దలు, అనుభవజ్ఞులు మారుతున్న కాలాన్ని

గుర్తించి ముందుకు పోవాలిగానీ "

"ముందుకు పోయి ఆలోచిస్తున్నాం బాబూ! వెనకతరంవాళ్ళం సమాజం మారుతోందని భ్రమలో వున్నాం. వర్ణ వర్గ వ్యవస్థ మారలేదు."

"ఎలా మారుతుంది? మీరందరూ కలసి మారనివ్వటంలేదు. ఉన్న మార్పయినా నూటికి ఒకటో రెండో వంతులు వుంది."

"నిజమే బాబూ! అక్కడే వుంది నా సమస్య. దాని పరిష్కారం ఆలోచించి కథగా రాయి. వాస్తవానికి నేను నా కూతురి పెండ్లి చేయలేని అశక్తుడ్ని, ఆమె పెండ్లి చేసుకుంటే ఆశీర్వదించలేని అశక్తుడ్ని. ఇది జరిగితే నా ఇల్లు సర్వస్వం నాశనమైపోతుంది. ఎవరి జాతి వాళ్ళకి గొప్పది. ఎవరి కట్టుబాట్లు వాళ్ళకున్నాయ్ అది కులంకాని కుర్రవాణ్ణి చేసుకుంటే దాని తల్లి గుండెలమీద కుంపట్లులా పెరుగుతున్న అయిదుగురు ఆడపిల్లల్ని వెలివేస్తారు. వాళ్ళకి పెళ్ళిళ్ళు జరగవు. నా జాతిలో చెయ్యగలనా? వాళ్ళకి సంబంధాలు వస్తాయా? ఏమయినా కానీ ఇప్పటివరకూ దాని జీతంమీద ఆధారపడుతూవుంది మా కుటుంబం? జీతం ఇంటికి పంపిస్తానంటుంది గానీ కొంతకాలం తరువాత మానేస్తే? ఇలాగ ఎన్నో సమస్యల మంటలమధ్య కాలిపోతున్నాను. నిస్సహాయంగా నేనే నీవుగా ఆలోచించి పరిష్కార మార్గం ఎలా చేస్తే బాగుంటుందో ఆలోచించు బాబూ!" అన్నారాయన.

స్టవ్‌లో నీళ్ళు వేడిగా మరుగుతున్నాయి, హోరుమని శబ్దం చేస్తూ. గిరి రెండు టీ కలుపుకుని వచ్చాడు వారిద్దరూ టీ త్రాగినంతసేపూ ఏమీ మాట్లాడుకోలేదు. ఎంతాలోచించినా పరిష్కార మార్గం దొరకలేదు.

"చూడండి జగన్నాధంగారు!ఇందులో రెండు సమస్యలు వున్నాయి. ఒకటి మానవత్వానికి, మమతకు సంబంధించినది. రెండోది స్వార్థానికీ, సంస్కారానికీ సంబంధించిన సమస్య."

"అవును బాబూ! ఎవరిజీవిత స్వార్థం ఇతరుల్ని నాశనం చేయగూడదు. సంస్కారవంతుడిగా నీవా సమస్యను..."

అర్థమయ్యింది గిరికి.

"నేనయితే ఆ అమ్మాయిని పెళ్ళాడి, ఆ కుటుంబ సర్వనాశనానికి ఆ కుర్రాడు దోహదమయ్యేటట్లుగా చిత్రించలేను."

"మరి సంస్కారమో?"

"సంస్కారానికైనా సరిహద్దు వుంది, చెలియల కట్టలా?"

"ఇదే నీ నిజ జీవితంలో సంభవిస్తే బాబూ?" అన్నాడు ఆర్ద్రంగా

గిరి నిరుత్తరుడయ్యాడు. కాసేపాగి, "అయితే మీరు మీరు !!!"

"అవును బాబూ! నేను అరుణ తండ్రిని."

* * *

అరుణకు పోస్టుమాన్ వచ్చి ఒక కవరందించాడు. ఆదుర్దాగా చించింది.

"అరుణా!

ఎంతో ఆలోచించి నా నిర్ణయం మార్చుకున్నాను. కారణం అడగకు. మన పెళ్ళి జరుగదు గిరి దాటని సంస్కారం మానవత్వం ముందు లొంగిపోయింది.

ఇట్లు
గిరి

ఇంట్లో తనకూ, తండ్రికీ జరిగిన సంఘర్షణ జ్ఞాపకం వచ్చిందామెకు. వేడి కన్నీటి చుక్కలు గిరి సంతకంమీద పడి చెరిపేశాయి. ***



రాని బస్సు కోసం

స్వామి చిత్రానంద

మనుషులకోసం బస్సులు వస్తాయా? లేక బస్సులకోసమే మనుషులు వస్తారా? అని సందేహం కలిగింది అనంతానికి. ఎందుకంటే అతను ఆ బస్సుస్టాపులో నిలబడి అరగంటపైన అయింది. అయినా బస్సూరాలేదు, ఒక్కమనిషీ రాలేదు. ఏమీ తోచక చేతిలో వున్న తెలుగునాటకం తీసి చదువుదామనుకున్నాడు. దీపాలు వెలుగుతున్నా, బస్సుస్టాపు దగ్గర చీకటిగానే వుంది. అంచేత ఆ ప్రయత్నం విరమించుకున్నాడు. ఇంతలో గాజుల చప్పుడు వినబడింది. ఆ చప్పుడు చేసిన ఆమె కావాలనే ఒకటికి రెండుసార్లు చేసింది. అంచేత తల ఆ పక్కకి తిప్పి, ఆ గాజుల్నీ, గాజులున్న చేతుల్నీ, ఆ చేతులుగల ఆమెనీ చూసి వెంటనే తల దించేసుకున్నాడు. కాని, ఆ గాజుల చేతులుగల ఆమె మాత్రం అతనివంక చూస్తూ, నోటిలో వున్న తమలపాకుల్ని వుమ్మేసి, ఒయ్యారంగా-

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుందండీ" అంది.

"మాది ఈ వూరుకాదు" అన్నాడు ఆమె వంక చూడనైనా చూడకుండా.

"మాదీకాదు లెండి" అంది మీదే వూరు అని ధ్వనించేలా-

"మాది బెజవాడ."

"అలా చెప్పండి" అంది ఓ అడుగు ముందుకువేసి తన అంచనా సరైనదన్నట్టు

"మాది బెజవాడ ప్రోపర్ కాదు. బెజవాడ దగ్గర కంకిపాడు."

"అలాగా— అయితే, బెజవాడలోనే చూసుంటాను."

అవునో కాదో చెప్పకుండా అనంతం, అనంతంలోకి చూస్తూ వుండిపోయాడు.

"ఈ వూళ్ళో చదువుకుంటున్నారా?" అంది ఏదో బాగా తెల్సిన మనిషిలాగ.

"అవునండి బి.ఏ ఫస్టియర్లో చేరాను"

"హాస్టల్లో వుంటున్నారా?"

"హాస్టల్లో సీటు దొరకలేదు అంచేత టి. నగర్ లో ఓగది తీసుకుని వుంటున్నా."


"ఒక్కరేనా, రూంమేట్స్ ఎవరేనా వున్నారా?"

"లేరండి ఒంటరిగా వుంటేనే చదువు బాగా సాగుతుందని, మా నాన్నగారు రూంమేట్స్ వద్దన్నారు."

"అవునండి, ఒంటరిగా వుంటేనే మంచిది-బాగా సాగుతుంది-చదువు" అని అంది. కాని, ఆమె వుద్దేశంలో చదువు మాత్రం కాదన్నట్టు సాగుతుంది అన్న తర్వాత అతనివైపు చూసి తప్పనిసరై 'చదువు' అని పూర్తిచేసింది.

"మీ రూం బాగుంటుందా? లేకపోతే, మా ఇంటికి రావచ్చు." అంది ఆమె ఒళ్ళు కళ్ళు తిప్పుకుంటూ-

"లేదండి మా రూం బాగానే వుంది. మేడమీదనే కుళాయి అన్నీ వున్నాయి.



దురలవాటు

పెళ్ళి చూపులు జరుగుతున్నాయి. అమ్మాయి, అబ్బాయి చూసుకోడం పూర్తయింది. పెళ్ళికూతురు తండ్రి, పెళ్ళికొడుకు తండ్రిని రహస్యంగా పక్కకి లాక్కెళ్ళి—

"మీ అబ్బాయికి సిగరెట్ అలవాటుందా?" అని ప్రశ్నించాడు.

"లేదు"

"పేకాడడు కదా?"

"ఎబ్బె"

"మనలో మాట తాగుడూ ?"

"ఛ ఛ ఆ వాసనే వాడికి గిట్టదు.

"చెడు సావాసాలున్నాయా?"


"లేవు"

"గుర్రపు రేసులు ?"

"ఎబ్బెబ్బెబ్బే!"

"తర్వాత " అని ఇంకా ఏదో ప్రశ్నించేలోగా. పెళ్ళికొడుకు తండ్రి— "దురలవాటన్నదేమీ మావాడికి లేదు ఎప్పుడేనా సరదాకి బెల్ బాటమ్ పాంట్లొస్తున్నాయిచూసారూ అవి కడతాడంతే! అదొక్కటే" అన్నాడు విసుగ్గా.

—ముద్దా రమేష్



ఇంతకీ మీరు?" అని ఆగిపోయాడు, ఏం అడగాలో ఎలా అడగాలో తెలియక. ఎవరు ఏమి అడక్కపోయినా చెప్పడం- ఎవరు ఏమీ చెప్పకపోయనా అడగడం అలవాటైన ఆమె వెంటనే మొదలెట్టింది.

"నాపేరు సుశీల నాకు వెనకా ముందూ ఎవరూ లేరండి. నా మీద ఆధారపడిన తల్లి. ముగ్గురు చెల్లెళ్ళు వున్నారండి. వాళ్ళందరినీ. నేనే పోషించాలండీ." అంది ఎంతో బాధగా సానుభూతి చూపరా అని ప్రాధేయపడుతున్నట్టు.

"పిత్రార్జితం ఏమీ లేదాండీ?" అన్నాడు అనంతం కూడా సానుభూతితోనే.

"పిత్రార్జితం లేదు. మాత్రార్జితంలేదు అంతా స్వార్జితమే."

"అయ్యో! పాపం" అన్నాడు మిగిలిన సానుభూతి అంతా ఒలకపోస్తూ.

"మీరు టి. నగర్ వెళ్తున్నారా?" అని అడిగింది సుశీల.

"అవునండి మీరు?" అన్నాడు ఆనందం.

"నేనూ టి. నగరే" అంది సుశీల అతనికి తోడు వుంటాను అన్నట్టు

"బస్సు ఎప్పటికీ రాదేమండి? మా వూళ్ళో అయితే, సైకిల్ రిక్షాలు దొరుకుతాయి. ఇక్కడ అవి కూడా కనబడ్డం లేదు."

"అవునండి. టాక్సీ వచ్చినా బాగుండును. ఇద్దరం కల్సివెళ్ళి పోవచ్చు" అంది, 'కల్సి' అన్న రెండక్షరాలూ నొక్కి

నొక్కి.

"టాక్సీవాళ్ళు సందులూ గొందులూ తిప్పి తీసుకెళ్తారట కదండీ అందుకే మా నాన్న టాక్సీలు ఎక్కొద్దని మరీ మరీ చెప్పి వెళ్లాడు" అన్నాడు.

"ఆ పప్పులేం మనదగ్గర వుడకవ్. ఈ వూరంతా మనకి బాగా తెల్సు." అంది సుశీల.

ఇంతలో ఒకాయన గబగబా పరుగెత్తుకువచ్చి, సుశీలను ఓసారి ఎగాదిగా చూసి —

"ఏమండీ! ఇక్కడ మీ రెంత సేపట్నుంచి వున్నారండీ? మైలాపూర్ బస్ వెళ్ళిపోయిందా?" అని అడిగాడు.

"లేదండి-నేనూ దానికోసమే చూస్తున్నాను" అంది సుశీల అనంతం సమాధానం చెప్పేలోగా. ఆ మాటలు విన్న ఆయన ఆమెను ఓసారి పరీక్షగా చూశాడు. ఆమె కూడా 'ఇంకా చూడండి' అన్నట్టు అతన్ని చూసింది.

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుందండీ" అన్నాడు అతను.

"అలాగాండీ?" అంది ఆమె.

"మాది రాజమండ్రి" అన్నాడు అతను.

"మాదీ రాజమండ్రీయే" అంది ఆమె.

"ఎక్కడికి వెళ్తున్నారు మీరు" అన్నాడు అతను.

"మైలాపూర్ మీరు ఒస్తారా?" అంది ఆమె.

"ఓ తప్పకుండా" అన్నాడతను.

వీళ్ళ సంభాషణలు అనంతానికి అర్థం కాలేదు. ఈమెది బెడవాడో, రాజమండ్రీయా? ఈమె వెళ్ళేది టి. నగరా? మైలాపూరా? అని సందేహించుకుంటూ వుండగా, ఓ టాక్సీ ఆమెని చూసుకుంటూ వచ్చి ఆగింది. అతనే టాక్సీ తలుపు తీసి, ఆమెను ఎక్కమని సంజ్ఞచేశాడు. ఆమె ఎక్కబోతూ ఒక్కసారి అనంతాన్ని చూపింది జాలిగా. వెంటనే 'అతని'కేసి చిరునవ్వు విసిరి, ఎక్కి కూచుంది. అతనూ ఎక్కి తలుపు మూశాడు

"తిన్నగా అడయార్ పో" అంది ఆమె డ్రయివర్ని ఆజ్ఞాపిస్తూ—

అనంతానికి ఇదేమీ అర్థంకాలేదు కాని ఒక్కటి మాత్రం అర్థమైంది మనుషుల కోసం మనుషులే వస్తారు బస్సులు రావూ అని.

"మీరే బస్సుకోసం?" అంటూ మరో గాజుల చేతుల ఆమె చేతులు చప్పుడు చేయకుండా వచ్చి అడిగింది.

"రాని బస్సుకోసం" అని నడిచి వెళ్ళిపోయాడు.



భూమ్యాకాశాలు

శ్రీశ్రీ

వాళ్లిద్దరినీ ఉరితీశారని
అరవ పత్రికలో చదివినప్పుడు
వాళ్లిద్దరినీ చంపేశారని
డైరీలో నోట్ చేసుకున్నాను
    వొద్దు కన్నీటి కవిత్వం
    రాయొద్దు
సమాజానికి కాలం పెట్టిన అప్పును
ప్రాణాలతో తీర్చుకున్నారు వాళ్లు
ఎల్లప్పుడూ వారిలో రగిలే ఎగిరే పగ
ఎప్పటికి తీరుతుందో మరి
    వాళ్లలో ఆరని ఆశ
    తీరే రోజింకా ఎప్పుడు
బదికే అర్హతలేని పందల్ని పందుల్ని
చంపడమే వాళ్లు చేసిన తప్పు
చీకటిని పిడికిళ్లతో పిండి
చెడుగును చీల్చి చెండాడమే వాళ్ల నేరం
    చెరిగిపోని వాళ్ల శిలా శాసనంమీద
    సూర్యచంద్రులు సాక్షి సంతకాలు చేస్తారు
బదకడం అంటే సెక్సడం అంటే
వాళ్లెప్పుడో చచ్చిపోయారు
బతకడం అంటే పాపుల్ని చంపడం అంటే
వాళ్లెప్పుడూ బతికే ఉంటారు
    మరణంలేని మహదాశయమే
    వాళ్లు మనకు వదలిన స్మారక నిధి
రోజెన్‌బర్గ్ దంపతుల్లాగ వాళ్లు
మేధావులు కారు
సకో వంజెట్టేల్లాగ
మెతక మనుష్యులూ కారు
    వాళ్లిద్దరిలో ఒకడు భూమి
    రెండోవాడు ఆకాశం

మిస్టర్ సంపత్ ఎం.ఏ.

మాదిరెడ్డి సులోచన

చివరి భాగం

39

సంపత్ టై కట్టుకుని, ఒక్కసారి అద్దంలో చూచుకున్నాడు. ఈ రోజు అతని జన్మలో మరుపురాని రోజు. తను యెన్ని వ్యాపారాలూ చేసినా, యెంత ధనవంతుడయినా అదో రకమయిన అసంతృప్తిగా వుండేది ఇప్పుడేదో పరిపూర్ణత లభించినట్టు అనిపించినా ఏదో వెలితిగా వుంది. ఆత్మీయు లెవరూ లేరు తనను విపరీతంగా అభిమానించిన సీత దగ్గర లేదు. తను అభిమానించి ఆరాధించిన సునీతి దూరమయింది. అతను బీరువా తీసి, భద్రంగా దాచిన ఫోటో తీసి, చూశాడు. రెండు జడలు ముందుకు వేసుకుని చిరుగా నవ్వుతుంది. ఆ సుకుమారం, ఆ లావణ్యం ఏమయినట్టు!

"సంపత్ " ఫోటో కాదు సజీవంగా సునీతి అతని యెదురుగా నిల్చుంది.

"సునీ!"

"అబ్బా! ఎన్నాళ్ళయింది సంపత్!" ముందుకు వచ్చి, అతని మెడకు తన చేతులు వేసింది. అతడిని హత్తుకు పోయింది. ఆమెను మరింత దగ్గరగా లాక్కున్నాడు.

"ఈ శుభ సమయములో నీవు రావటం చాలా సంతోషకరమయిన విషయము ." ఆమె జుట్టు నిమిరాడు.

"అయ్యా! బాబుగారు ఫోన్ చేశారు " సూరి పిలుపు గట్టిగా వినిపించింది.

అతని కల కరిగిపోయింది. ఊహ చెదిరిపోయింది. చేతిలో సునీతి ఫోటో మిగిలింది. దాన్ని బీరువాలో దాచి బయటికి వచ్చి ఫోన్ తీసుకున్నాడు. బాబు అరగంటలో వస్తానని చెప్పాడు. ఫోన్ పెట్టి, బయటికి వచ్చాడు. నిజానికి సంపత్‌కున్న ధనము, పేరు ప్రతిష్టలు, పలుకుబడి ముందు మేజిస్ట్రేట్ అన్నది పెద్ద హోదా కాదు. అయినా అతనికది విలువయినదానిలా కనిపించింది. మనిషెప్పుడూ మార్పు కోరుతాడు. అతని లాంటి వ్యక్తి మరీ యాంత్రిక జీవితం మరీ భరించలేడు. సంపత్‌కు చిన్న పదవే ఎంతో వున్నతమయిందిగా కనిపించింది. వారంలో ఒక్కసారి తను న్యాయ స్థానములో కూర్చుంటాడు. చిన్న, చిన్న కేసులే, వాటిని పరిష్కరిస్తాడు.

అతను మజిస్ట్రేట్ గా పదవీస్వీకారం చెయ్యటానికి ముందు అనాధ ఆశ్రమం పిల్లలు చుట్టుముట్టి దండలు వేశారు. రెండడుగులు ముందుకు వేశాడు. లింగయ్య తన స్టాఫ్‌తో నిల్చున్నాడు. అతని చేతిలో సుగంధాలు వెదజల్లే చందనపు మాల వుంది.

"ఏమిటిదంతా?"

"మా సంతోషం ." అతను మాల వేశాడు. షంపత్ స్నేహితులతో కరచాలనం చేస్తూ. పరిచితులను పలుకరిస్తూ ముందుకు నడిచాడు.

చట్టం, న్యాయమంటే పరిహాసంకాదు. వాటిని రక్షించే బాధ్యత విద్యావంతులయిన యువకులమీద వుంది, అనుకుని ఒక్క అడుగు ముందుకు వేశాడు. అతని మనసు బాబు కోసము ఆరాట పడుతుంది. చుట్టూ అతడి కోసం చూచాడు. అతను రాలేదు ఎస్సై వెంకటరెడ్డి వచ్చి, సెల్యూట్ చేసి నిలబడ్డాడు. ఎస్సై ట్రైనింగ్‌కు పంపడానికి అధికారులు పదివేలు మినిమమ్ ముడుపు తీసుకుంటున్నారు. ఏదో తన ఇన్‌ఫ్లూయెన్స్ ఉపయోగించి అతడిని ట్రైనింగ్‌కు పంపాడు. రెండు నెలల క్రితమే ఆతను ఉద్యోగములో చేరాడు.

"హల్లో వెంకట్ " ముందుకు వచ్చి చెయ్యి చాపాడు. ఆ చేతిలో చెయ్యి వేసిన వెంకటరెడ్డి చెయ్యి వణకసాగింది. అతని కళ్ళు చమర్చాయి.

"నో సర్ నో." గిరుక్కున వెనక్కు తిరిగాడు.

"ఏమిటి వెంకట్?" అతని భుజంపట్టి ఆపాడు.

అరెస్ట్ వారెంట్! అక్రమంగా బ్యాంకులో అప్పుచేసిన నేరం, గుప్తను హత్యచేసిన నేరం అతని మీద మోపబడ్డాయి. అతను ఒక్క-క్షణం రాయిలా అయ్యాడు. గుప్త చంపబడ్డాడా! అతనికి నమ్మకం కలగటం లేదు. అతనికి వెంకటరెడ్డి మనఃస్థితి అర్థం అయింది. వెంటనే అతని భుజం తట్టాడు.

"వెంకట్! డోంట్ వర్రీ! నీ విధి నువ్వు నిర్వహించు. నా నిర్దోషిత్వం నేను నిరూపించుకుంటాను."

అందరూ ఏమిటని కుతూహలంగా చూచారు. వారందరూ ఉత్కంఠతతో యెందుకు ఆరాటపడాలి! సంపత్ డయాస్ యెక్కాడు.

"ప్రియమైన స్నేహితులకు, హితులకు నమస్కారం. విధి కొన్నిసార్లు మనతో విచిత్రంగా ఆడుకుంటుంది. న్యాయానికి నిలబడాలనుకుని, చట్టంతో రాజీ కుదరక, లొంగిపోతున్నాను. నాపై హత్యానేరం మోపబడింది " అంతే. హాల్లో కలకలం బయలుదేరింది. రకరకాల కామెంట్లు వస్తున్నాయి. అవేవి వినకుండా సంపత్ పోలీసువ్యాన్ యెక్కాడు.

"వెంకట్! ఈ ఒక్క-రోజు బయట వుండాలి. సీత ఎంత అప్‌సెట్ అయిందో! అన్నట్టు ఈ అరెస్ట్ వార్త ఆమెకు చేరనీయకండి " సంపత్ బయటికి వచ్చి తీసుకోవల్సినవారి అనుమతి తీసుకుని, పోలీసుల పర్యవేక్షణలో అతను సీత ఇల్లు చేరాడు. హత్య చెయ్యబడడంతో జనం తండోపతండాలుగా వున్నారు ఇంటి ముందు. వాళ్ళను తప్పించుకుని వెళ్లాడు.

శవం ముఖంమీది గుడ్డ తొలగించాడు. తల, చేతులు, అన్నీ రక్తసిక్తమయి వున్నాయి. ముఖం అతి భయంకరంగా ఉంది. మళ్ళీ గుడ్డ కప్పి దూరంగా కూర్చున్న సీత దగ్గరకు వెళ్లాడు. ఆమె రాయిలా యెటో చూస్తుంది.

"సీతా!"

ఆమె ఒక్కసారి చూచి తలదించుకుంది.

"సంపత్! ఆమె షాక్‌లో వున్నది." ప్రక్కనే వున్న డాక్టరు చెప్పాడు.

"ఐసీ " ఆమెను కాసేపు చూశాడు. బీబి నోట్లో గుడ్డ కుక్కుకుని ఏడుస్తుంది.

"పిల్లలెక్కడ?"

"గదిలో వున్నారయ్యా " గది వైపు చూపింది. ఇద్దరి పిల్లలకు కాఫీ త్రాగించాలని చూస్తుంది సునీతి.

"వద్దు . వద్దు ఆంటీ " డాలీ దూరం జరిగింది. సంపత్‌ను చూస్తూనే ఆ పిల్ల లేచి వచ్చి వాటేసుకుంది.

"అంకల్ అంకల్ డాడీ." చెప్పలేకపోయింది.

"అంతా విన్నానమ్మా " డాలి తల నిమిరాడు. ఈ పిల్లలకు ఆ హంతకుడు తనే అని తెలిస్తే.

"రండమ్మా " ఆ అమ్మాయిని నడిపించుకు వచ్చి, అబ్బాయిని కూడా దగ్గరగా తీసుకుని, ఇద్దరికి కాఫీ త్రాగించాడు. సునీతి అపరాధిలా తలవంచుకుంది.

"డాలీ! మమ్మి షాక్‌లో వుంది. నువ్వు భయపడుతూ కూర్చోకూడదమ్మా, టిల్లును, మమ్మిని చూచుకోవాలి." అన్నాడు.

"అంకిల ఋప్పు వుండు."

"అలాగే ఆః నేను లేకపోయినా బాబు అంకల్ వాళ్ళుంటారు నువ్వు ధైర్యంగా వుండాలి."

"అలాగే అంకల్." అన్నది.

"చందనా' మీరు వెళ్ళి మమ్మిదగ్గర కూర్చోండమ్మా నేను అంకల్‌తో ప్రయివేటుగా మాట్లాడాలి." సునీతి వచ్చి చందన చేయి పట్టుకుంది.

"మర్డర్ గురించా ఆంటీ?"

"అవును " సునీతి సమాధానం విని పిల్లలిద్దరూ బయటికి వెళ్ళి తల్లిదగ్గర కూర్చున్నారు.

"సంపత్' నన్ను నన్ను క్షమించు."

"ఎందుకు? ఓ ఈ హత్య నేనే చేశానని పోలీసులకు చెప్పింది నువ్వేనన్న మాట!" సంపత్ బొమ్మలు ముడిపడ్డాయి.

"ఏమిటీ?" అదరిపడ్డట్టు చూచింది.

"అంతలా నటించడం యెందుకు నేనిప్పుడు అరెస్ట్ వారంట్ నెత్తిన పెట్టుకుని తిరుగుతున్నాను " చటుక్కున వెనక్కు తిరిగాడు. ఆమె వచ్చి అతని భుజాన్ని ఆశ్రయించింది.

"సంపత్ నీతో. . రహస్యం చెప్పాలి .. ఇలా లోపలికి రా." అక్కడున్న గెస్ట్ పడకగది చూపింది.

మరో పన్నాగమా!

"సంపత్! నా మాట నమ్ము అతన్ని వదిలి వేయిపట్టి గదిలోకి లాక్కుపోయింది. గది తలుపులు వేసింది. అతన్ని హత్తుకుపోయి బావురుమంది.



సంపత్ కఠినంగా ఉండలేక పోయాడు. మెల్లగా ఆమె భుజాలచుట్టూ చేతులు వేశాడు.

“సంపత్ ఆ నాయుడు, ఈ గుప్త అమ్మాయిలను, అబ్బాయిలను పక్కదారి పట్టిస్తారు.”

“నాకు తెలుసు. ఒకప్పుడు అస్తానా ఆ క్లబ్బు నడిపేవాడు . ఏం జరిగింది?”

సునీతి చెప్పింది విని అతను అదిరి పడ్డాడు. ఆమెను దూరము జరిపాడు.

“సునీతి? ఏమిటి? ఏమిటి, నువ్వంటున్నది?”

“నేను నిజమే చెబుతున్నాను. సంపత్! నా మాట నమ్ము. నువ్వే మా పతనానికి కారణమని కక్ష కట్టాను. నాయుడిలాంటి ధనవంతుడని వివాహము చేసుకుని నిన్ను సాధించాలనుకున్నాను, తప్పుదారి పట్టాను ”

ఆమె చెప్పిందేం అతడు విన్నట్టు లేదు. వేళ్ళతో గడ్డం రాసుకుంటూ నిల్చుండి పోయాడు.

“సునీతి! నువ్వు చెప్పిందంతా నిజమే కదూ!”

“నిజం నిజం సంపత్ నిన్నెలా నమ్మించాలి?”

“ఎలా నమ్మించటమో నేను చెబుతాను ఈ విషయము ఇంకెవరికయినా చెప్పావా?”

“లేదు. ఎవరికి చెబితే ఏం కొంప మునుగుతుందోనని ఒకటే భయము. ఫోన్ చేద్దామనుకుంటే ఇంటినిండా జనము ”

“సునీ? నువ్వు శత్రుపక్షంలో ఉన్నా నమ్ముతానని చెప్పాను. ఇప్పుడు నమ్ముతున్నాను. నువ్వు నాకో మాట ఇవ్వాలి.”

“ఏమిటి?”

"నా అనుమతి అయ్యేవరకు యెట్టి పరిస్థితులలోను, నువ్వు ఈ విషయం మరొకరికి చెప్పరాదు."

"సంపత్!"

"ఏదీ!" చేయి చాపాడు.

"ఏమిటి? ఏమిటి?" అదిరిపోయింది.

ఇప్పుడే చెప్పాడు తన మీద అరెస్ట్ వారెంటు ఉందని. ఆమె వణికిపోయింది.

"సంపత్ సంపత్ " సుడి గాలిలా అతడిని పెనవేసుకుని వెక్కి, వెక్కి ఏడ్చింది.

"ఛ ఏడ్పు యెందుకు. మనీమేక్స్ మెనీ థింగ్స్. నా విషయము నేను చూచు కుంటాను." అన్నాడు. ఆమె వీపు ఆప్యా యంగా నిమురుతూ.

"మళ్ళీ నాయుడు, అతని అనుచరులు ఏదయినా అఘాయిత్యం చేస్తే?" భయంగా చూచింది.

"నీ కెందుకు! పోలీసులు, బాబు అందరూ వుంటారు." అన్నాడు. ఆమెను దూరం జరిపి కళ్ళు ఒత్తి, తలుపు తీశాడు. అందరూ గుస గుసలాడు తున్నారు. పోస్టుమార్టమ్ జరిగి, దహన సంస్కారాలు పూర్తి అయ్యేసరికి అర్ధ రాత్రి అయింది. సీతలో మార్పులేదు. పట్టుకు వెడితే బయటికి వెళ్ళింది. సునీతి వెంట వుండి గుప్త శవదహనము కాగానే స్నానము చేయిస్తే చేసింది. బలవంతంగా పాలు త్రాగిస్తే త్రాగింది. పిల్లలు పిలిచినా, సంపత్ కదిలించినా, సునీతి మాట్లాడినా ఒక పిచ్చి చూపు చూచింది. జాగ్రత్త అని చెప్పి సంపత్ పోలీసుల వెంట వెళ్ళి పోయాడు.

40

మూడునెలలు సంపత్పై జరుగుతున్న కేసు ఒక స్వరూపానికి రాలేదు. అతను విశాఖపట్నంలో నౌకర్ని సముద్రంలో త్రోయించాడన్న అభియోగం అబద్ధం అని నిరూపించబడింది. ఏ నౌకర్ని చంపా డని అన్నారో ఆ నౌకరే వచ్చి సాక్ష్యం చెప్పాడు.

గుప్తను చంపానని బ్యాంకుల్లో డబ్బు తెచ్చిన సంగతి అతనే అంగీకరించాడు. బ్యాంకుల్లో తెచ్చిన డబ్బు నిజమేనని మేనేజర్ల సాక్ష్యం కూడా తోడయింది. ఇక మిగిలింది హత్యకేసు. ఒకదానికి ఒకటి సంబంధం వుండటం లేదు. నాయుడు, మరికొందరు గుప్తను సంపత్ చంపగా కళ్ళారా చూచాం అంటున్నారు. సంపత్ నౌకర్లను క్రాస్ ఎక్జామ్ చేసినా, యెంత తికమక పెట్టినా, ఆ రాత్రి సీత వెళ్ళి పోయాక అతను ఇల్లు వదిలి పోనేలేదు అంటున్నారు. వాద ప్రతివాదాలు బలంగా, సమంగా వున్నాయి. సునీతి తన అశక్త తకు కుమిలిపోతుంది. అపరాధి తప్పించు కున్నా నిరపరాధి శిక్షింపబడడని పూర్తిగా నమ్ముతుంది. సీతను నర్సింగ్ హోమ్లో చేర్పించింది. గుప్తగారింట్లో వుండటానికి భయపడితే, బాబు వచ్చి శివరాజుగా రింటికి షిఫ్ట్ చేయించాడు. భర్త తిరుగు తున్నాడని తెలిసిన సావిత్రమ్మ మనుమ రాలిని తీసుకుని వచ్చేసింది తల్లిని చూచాక సునీతికి ధైర్యం వచ్చింది. సీత పిల్లలను కంటికి రెప్పలాచూసుకుంటుంది. నిముషం వారిని ఒంటరిగా వదలదు.

సీత మెల్లగా కోలుకుంటుంది. ఆమె

ఒకొకసారి ఏదో గుర్తుకు వచ్చినట్టు కుమిలి, కుమిలి ఏడుస్తుంది. పిల్లలుంటే మామూలుగానే మాట్లాడుతుంది. సాయంత్రము సునీతి పిల్లలను తీసుకు వెళ్ళింది.

"ఏమంటాడు మీ సంపత్!"

సునీతి నవ్వలేక నవ్వి జాగ్రత్త అన్నట్టు పిల్లలవంక చూచింది.

"విశాఖపట్నం నుండి రాలేదా?"

"విశాఖపట్నం నుండి వచ్చి ఫారిన్ వెళ్లాడు." అనవసరంగా అబద్ధం చెప్పటం యెంత యాతనో అర్థం అయింది.

"ఆనాటి సంఘటన చెప్పావా?" ఆమె ముఖంలో నీలి నీడలు దోబూచులాడాయి.

"ఆఁ చెప్పలేదు. అతను నాకు కనిపించనిదే."

"అతనికి ఆయన మరణవార్త తెలియ లేదా?"

"తెలుసు"

"ఊహుఁ! తెలిసికూడా సంపత్ రాలేదు కదూ. అవును ఇప్పుడతనికి సీత అవసరం ఏముంది! నేనింత మెంటల్ టార్చర్ అనుభవించానే, అతనితో చెప్పుకుంటే యెంతో రిలీఫ్ అనుకున్నాను." ఆమె కళ్ళు నీటితో నిండుకున్నాయి

"అలా అయితే త్వరగా రమ్మని ఉత్తరం వ్రాస్తాను."

"అక్కరలేదులే అవునూ, సునీతి ఆయన చనిపోయారు కదా, పోలీసులు ఏదయినా గొడవచేశారా?"

"అదంతా తరువాత మాట్లాడుకుందాము." పిల్లలవంక చూచింది. ఓ దీర్ఘమయిన నిట్టూర్పు వదిలి కళ్లు మూసుకుంది.

"మమ్మీ వెళ్ళి వస్తాము." డాలి కుదిపింది.

"వెళ్ళండి. ఆంటీ చెప్పినట్టు వినాలి గుడ్ గర్ల్. టిల్లుకన్నా ." కొడుకును దగ్గరగా తీసుకుని ముద్దుపెట్టుకుంది.

"నువ్వు త్వరగా రా మమ్మీ."

"అలాగే ఆంటిని విసిగించకండి." అన్నది.సునీతికిదుఃఖముఆగలేదు.బయటికి వచ్చి బాత్‌రూమ్‌లో దూరి హృదయభారం దించుకుంది. గుప్త వివాహమయింది మొదలు అతని జీవిత విధానాన్ని ఏవగించుకుని తిరిగిచూడని అతని బంధువులకు అతని ఆస్తి కావలసి వచ్చింది. వారు వారసులమని గొడవవడ్డారు. కోర్టుకెక్కుతామని గోల చేస్తున్నారు. సీత స్థితి చూస్తే ఇలా వుంది. ఇంటికి వచ్చి, పిల్లలకు అన్నంపెట్టి చదివించింది. వాళ్లు పడుకున్నారు పెద్దవారు పడుకున్నారు. సంపత్‌ను తెచ్చిన పోలీసువ్యాన్ దూరం వెళ్ళింది. అతను లోపలికి వచ్చాడు. ఆమె బయటికి వచ్చింది.

"సంపత్! ఇలా రావటం చట్టవిరుద్ధం కాదా?"

"డబ్బుకు చట్టం భయపడుతుంది డియర్."

"భోజనం చేస్తావా?"

"వద్దులే. ఈరోజు సూపర్నెంటెంటు గారింటినుండి కారియర్ వచ్చింది సీత పరిస్థితి ఎలా వుంది?" ఇద్దరూ వెళ్ళి చెట్టుక్రింద తిన్నెమీద కూర్చున్నారు.

"సీత పరిస్థితి మెరుగయింది. నా పరిస్థితి ఇరకాటంలో పడింది. ప్రతి క్షణం నిన్నుగూర్చి అడుగుతుంది."

"రెండు, మూడు రోజులలో ఒకసారి వచ్చి చూస్తాను."

"కేసు ఏమవుతుందంటావు." ఆమె అడగలేక అడిగింది.

"చూద్దాం. మళ్ళీ యెల్లుండి ట్రయల్ వుందిగా." అన్నాడు ఆమె చేతిని తీసుకుని చెంపకు ఆనించుకున్నాడు.

"ఏమిటీ జీవితం సంపత్! విద్యార్థుల మంటూ కొన్ని హద్దులు, ఆ తరువాత అపార్థాలతో అనుమానాలలో గడిచింది. ఇప్పుడీ చాటు, మాటు బ్రతుకు. మనకు విముక్తి కలుగదా?" బాధగా అడిగింది.

"మనకు పరీక్ష అనుకుంటాను." అన్నాడు.


ఆ సిమెంటు చప్టామీద ఆమె ఒడిలో తలపెట్టుకుని పడుకున్నాడు సంపత్. అతని కెంతో నిశ్చింతగా వున్నా అతని, ఆలో చనలు, ఎక్కడెక్కడో తిరుగుతున్నాయి. ముఖ్యంగా సీతచుట్టూ తిరుగాడుతున్నాయి.

నాలుగు రోజులుగా మామూలుగా మాట్లాడుతుంది సీత. బలహీనత తప్ప ఏ జబ్బు లేదన్నది డాక్టరు. మెల్లగా లేచి అటు, ఇటు పచార్లు చేసింది. సునీతి, పిల్లలు వస్తే బావుండును, అనిపించింది. వాళ్ళు వచ్చినా ఉదయం రారు. విసుగ్గా బయటికి వచ్చింది. ప్రక్క గదిలోకి పేపర్ కుర్రవాడు వెడుతున్నాడు.

"ఏది బాబూ! ఒకసారి చూడ నివ్వు"

"చూచి ప్రక్కగదిలో పడవేయండి" అతను వెళ్ళిపోయాడు. రెండో కాలంలో వార్త చూచి ఉలిక్కిపడింది. "గుప్తగారి హత్య కేసులో అనుమానితుడు, షిప్పింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, మరెన్నో వ్యాపార సంస్థలు నెలకొల్పిన సంపత్‌కుమార్ ఎం.ఏ. ఒక సాహసి అని, ఏ హత్యచేపినా చెయ్యవచ్చని న్యాయవాది శ్రీపతిగారు అభిప్రాయపడు తున్నారు. డిఫెన్స్ లాయరు చౌదరిగారు సంపత్‌గారు ఒక బ్యాంకులో రూల్స్‌కు విరుద్ధంగా లోన్ తీసుకున్నంత మాత్రాన హత్యలు చేస్తాడనుకోవటం, అవివేకమని, శ్రీపతిగారి వాదనను ఖండించారు. ఇరు పక్షాల వారు సకారణంగా వాదించారు. నేరస్తుడే స్వయంగాహత్యచేశానని అంగీక రించాక, హత్యచేయడానికి గల కార ణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి . అని శ్రీపతిగారి వాదనను చౌదరిగారు అంగీక రించలేదు. 'నేరస్తుడుగా నిలబడిన సంపత్ గారు యెవర్నో షీల్డ్ చేస్తూ, నేరం తన నెత్తిన వేసుకున్నారని, అతనా రాత్రి గుప్తాగారింటికి వెళ్ళినట్టు రుజువులు లేవని ఖండించారు." ఇక చదువలేకపోయింది. పేపర్ వదిలేసి, జుట్టు వేలుముడి వేసుకుని, సీత గబగబ బయటికి వచ్చింది. హాస్పత్రి వాళ్ళు యెవరి హడావుడిలో వారున్నారు. సీత దగ్గరుంచిన మనిషి కిళ్లీ కొనుక్కుంటా నని బయటికి వెళ్ళింది

కోర్ట్ కిటకిటలాడుతుంది. సంపత్‌ను చూచి యెవ్వరూ హంతకుడని భావించటం లేదు. అతని అందానికి, అణకువకు ముగ్ధు లవుతున్నారు గాని అసహ్యించుకోవటం లేదు. ప్రతివారి మనసులో అతడు హంత కుడు కాడన్న భావన బాగా నాటుకు పోయింది. అందరూ ఆదుర్దాగా చూస్తు న్నారు. సునీతి, బాబుతోపాటు వచ్చి



కూర్చుంది ఆమెకు చాలా దిగులుగా ఉంది

"ఆంటీ! సంపత్ అంకుల్ నిజంగా డాడీని చంపారా?" డాలి అడిగింది ఆమెకు సరైన సమాధానం చెప్పలేక పోయింది. తల్లి ఆ స్థితిలో ఉంది తండ్రి కంటే యెక్కువగా పెంచిన సంపత్ బోనులో ఉన్నాడు ఎలుగెత్తి నిజం చాటాలని ఉంది ప్రతి సాయంత్రం సంపత్ చెప్పిన మాటలు గుర్తుకువచ్చి నోరు నొక్కేస్తున్నాయి.

"వీడు జీవితాంతం ఇంకొకరికొరకే బాధపడేలా ఉన్నాడు" బాబుకూడా విసుక్కున్నాడు

జడ్జీగారి రాకతో కోర్టంతా నిశ్శబ్దం ఆవహించింది తమ ఫార్మాలిటీస్ పూర్తి చేశారు న్యాయవాదులు. చౌదరి గర్వంగా అందరివంక చూచి, న్యాయమూర్తి వంకకు తిరిగాడు.

"ఈ పూట కేసు అసలు స్వరూపము బయటికి వస్తుంది మిలార్డ్! మళ్ళీ సాక్షులను ప్రశ్నించే కంటే, ముందు అసలు హంతకులను ప్రవేశపెట్టడానికి అనుమతి ఇవ్వండి"

"ఇదంతా సంపత్ గార్ని రక్షించేటందుకు పన్నిన కుట్ర! ఐ అబ్జెక్ట్ యువర్ ఆనర్!" శ్రీపతి లేచాడు

"అబ్జెక్షన్ ఓవర్ రూల్డ్! కారీ ఆన్ మిస్టర్ చౌదరీ," న్యాయమూర్తి అన్నారు.

బయటనుండి సీత లోపలికి వచ్చింది. ఆనాటినుండి, ఈ వాటికి కూడా ఆమె అందం చెక్కు చెదరలేదు చిక్కి, బల హీనతవల్ల మరింత అందంగా కనిపించింది. ఆమె కట్టుకున్న వంగపండు రంగు చీరలోనుండి వచ్చిన గులాబిలా కనిపిస్తుంది అందరూ ఒక్కసారి కళ్ళు

ఆమెమీద కేంద్రీకరించారు సౌందర్య దేవత ప్రవేశం అయినట్టుంది

"సీతా!" సంపత్ నోట్లో మాట నోట్లోనే ఉండిపోయింది. ఆమె యెవరి వంకా చూడలేదు ఒక్కనిముషం సంపత్ వంక చూచింది ఆ చూపు భాషకందనిది, భావం విడమరిచి చెప్పలేనిది 'నా కోసం నేరం తనమీద వేసుకునే ప్రాణి ఉందన్న' తృప్తి, అభిమానం ఆమె కళ్ళల్లో కనిపించాయి ఆమె బోనులోకి వచ్చి ప్రమాణ స్వీకారం చేసింది

" ఆరోజు పిల్లలు నేను సంపత్ భోజనంచేసి వచ్చాం మేడమీద రెండవ వైపునున్న గుప్తాగారి గదినుండి మాటలు, నవ్వులు, సీసాల గలగలలు వినిపించాయి. అవి మా ఇంట్లో మామూలే. నేను నా గదిలోకి వెళ్ళిపడుకున్నాను రెండు మూడు గంటలు గడిచాయి, హాల్లోనుండి కేకలు వినిపించాయి. లేచి బయటికి వచ్చాను. అక్కడి దృశ్యం చూచి స్థాణువునే అయిపోయాను సునీతిని అసభ్యంగా తిడుతూ టెలిఫోన్ చెయ్యమని బలవంతం చేస్తున్నారు గుప్తాగారు క్రూరంగా చూస్తున్నారు.

"ఊఁ చెయ్యి! వాడిని గుప్పెట్లో పెట్టుకోవటం యెలాగో మాకు తెలుసు. సీతా, పిల్లలు, నువ్వు ప్రమాదంలో ఉన్నట్టు చెప్పు వాడు రేపు జైలుకు పోకముందే రాతకోతలు పూర్తి కావాలి" బెదిరించాడు

"సీతగారూ" సునీతి గొంతు కీచుగా వినిపించింది

"సీత, సీత యెవరురారు. సీతగారు నిదుర మాత్రవేసిన పాలు త్రాగి హాయిగా నిదురబోతుంది." గుప్తగారి కంఠము హేళనగా వినిపించింది. నేను అప్రయత్నంగా రెండడుగులు వెనక్కువేసి, కర్టన్ చాటుకు తప్పుకున్నాను. నా మంచంవైపు చూచాను నిండు పాలగ్లాసుంది రోజూ పడుకోబోయే ముందు పాలు త్రాగటం అలవాటు ఆరోజు సంపత్ ఇంట్లో కాస్త యెక్కువగా భోజనం చేయటంవల్ల పాలు త్రాగలేదు. మళ్ళీ బయటికి వచ్చాను. సునీతి అసహాయురాలయి నిలబడింది. స్త్రీని యెన్నివిధాల అవమానించాలో అన్ని విధాలుగా అవమానించే ప్రయత్నం చేస్తున్నారు నా రక్తం సలసల కాగిపోయింది పూలకుండీ, అక్కడ బల్లమీద అమర్చిన లోహపు బొమ్మలు వారివైపు విసిరాను. నాయుడు, అనుచరుడు, దెబ్బలు తిని తల పట్టుకుని పారిపోవటం చూచాను. అప్పుడు అర్థం అయింది పనివాళ్ళందరిని పంపించి వేశాడని, పిల్లల పాలలో కూడా నిదుర మందు కలిపారని." ఆగింది సీత ఆమె దృష్టి యెక్కడో ఉంది దమ్ము పీల్చుకుంది

"నా దారికి అడ్డువచ్చిన వారిని కాల రాస్తానంటూ సునీతి గొంతు నొక్కుతున్నాడు గుప్తగారు. నేను బ్రతిమాలాను. ఆస్తి వదిలి వెళ్ళిపోతానన్నాను. 'నీకు జీవితంలో ఏముంది, ఎందుకీ ధనదాహ' మని అడిగాను. అతను కరుగలేదు 'నీ అందం అడ్డుగాపెట్టి ఆర్జించే డబ్బుకు నీ సంపత్ అవరోధం అంతం చేస్తేగాని నా మనసు శాంతించదు నువ్వయినా ఫోన్ చేయి" అతను క్రూరంగా అంటున్నాడు



అతనితో పెనుగులాడి సునీతిని విడిపించాను. అప్పటికే ఆ అమ్మాయి స్పృహ తప్పింది. మళ్ళీ ఆమెను చంపడానికి ముందుకువచ్చే గుప్తగారిని వెనక్కునెట్టాను అక్కడే మెట్లున్నాయి నేను ఊహించని విధంగా అతను దొర్లిపోయాడు భయంతో క్షణం బిగుసుకుపోయాను పదినిమిషాలు అలాగే నిలబడిపోయాను. ఎవరిలో కదలికలేదు బయటి తలుపుతీసి ఉంది. అది తలుచుకుంటే వెన్ను జలదరించింది. మెల్లగా క్రిందికి వచ్చి, ఆయనకు కుదిపాను వెచ్చటి రక్తం నా చేతులనిండా అయింది అది చూడలేకపోయాను. నా తల తిరుగసాగింది ఆ తరువాత ఏంజరిగిందో నాకు తెలియదు." మళ్ళీ ఆగింది సీత

ఆమె నుదుట చెమట పట్టింది మంచినీళ్ళన్నట్టు చూపింది అందరూ ఊపిరి బిగబట్టి వింటున్నారు కోర్టు జవాను పరుగెత్తుకు వెళ్ళి నీళ్ళు తెచ్చాడు. ఆమె నీళ్ళు త్రాగింది పమిటతో చెమట, ముఖం తుడుచుకుంది

"మళ్ళీ నేను ఆలోచించే స్థితికి వచ్చేసరికి స్మితా నర్సింగ్‌హోమ్‌లో ఉన్నాను. జరిగిన సంఘటనలు గుర్తుకు వచ్చాయి. నన్ను చూడటానికి వచ్చిన సునీతిని విషయాలు కదపబోతే యెప్పటికప్పుడు తప్పించుకుంది నిన్ననే నాకు స్పష్టత చిక్కింది వార్తాపత్రిక చూచాను నేను ప్రమాదవశాత్తు చేసిన నేరానికి సంపత్‌ను ఇరికించారు అందుకే లాయరుగారింటికి వెళ్ళి విషయమంతా చెప్పాను " అలసట

వల్ల వెనక్కు జరిగి గోడకు ఆనుకుని నిల్చుంది.

"బహుశః సునీతిని నిజం చెప్పవద్దని సంపత్ వారించి ఉంటాడు నిజం నిప్పు లాంటిది నేను కావాలని చంపినా సిగ్గు పడవలసిన పనేంలేదు అనాదిగా స్త్రీలను అబలలంటూ ఆడిస్తున్నారు నా కళ్ళముందే ఒక స్త్రీ హింసింపబడటం సహించలేక పోయాను " అలసటవల్ల ఆగిపోయిం దామె.

"యువర్ ఆనర్! ఇక్కడొక ముఖ్య విషయము గమనించాలి. ఇదివరకు జరిగిన కేసులో మరణించిన గుప్తాగారి భార్య మెంటల్‌షాక్‌వల్ల హాస్పత్రిలో ఉన్న దన్నారు. మెంటల్ కండిషన్ డిస్ట్రిబ్‌గా ఉన్న వ్యక్తి స్టేట్‌మెంటు వాలిడ్ కాదని మనవి చేస్తున్నాను."

"యువరానర్! డాక్టరు ద్వారా ఆమె చెప్పింది నిజమా, కాదా అన్నది నిర్ధారణ చేయవచ్చు. అవమానానికి గురియయిన మరో వ్యక్తి ఉన్నారు వారిని ప్రశ్నించ టానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరు తున్నాను."

"ప్రొసీడ్!" న్యాయమూర్తి కుతూ హలంగా చూచాడు

మిస్ సునీతి ఫార్మాలిటీస్ పూర్తిచేసి బోనులో నిలబడింది

"మిస్ సునీతీ, మిస్టర్ సంపత్, సీత తెలుసా " లాంటి ప్రశ్నలనుండి వారి పరిచయ ము, విడిపోవటము అన్నీ అడి గాడు. అన్నింటికి జవాబు చెప్పిందామె.

"సునీతిగారూ! ఆరోజు రాత్రి ఏం జరిగిందో చెబితే "

"ఆరోజు మధ్యాహ్నమే నాయుడు గారితో మనకెలాంటి సంబంధ, బాంధ వ్యాలు లేవని చెప్పివచ్చాను. వాళ్ళ ప్రణా ళిక ప్రకారం తెల్లవారి సంపత్ పోలీసులకు పట్టుబడతాడు అనుకుంటే యెందుకో బాధ అనిపించింది. చిన్నప్పటినుండి సంపత్‌కి క్షమాగుణం ఉందని తెలుసు. ఒక్కసారి వెళ్ళి జరిగింది చెప్పి, క్షమార్పణ కోరాలని బట్టలు మార్చుకున్నాను సంపత్‌కు కారు యాక్సిడెంటు అయింది, సీత ఇంట్లో ఉన్నాడని, నాయుడిగారి డ్రైవర్ చెప్పాడు అతని వెనుకాలే ఆలోచన లేకుండా వెళ్లాను. అక్కడ నాయుడు, గుప్త, తారాచంద్ర అనే మార్వాడి ఉన్నారు. నన్ను నిర్బంధించి రెండు పనులు చేయా లని చెప్పారు సంపత్ ఆస్తి మొత్తం వారికి బాకీ ఉన్నట్టు రాయించడం, రెండ వది తారాచంద్ర నడిపే క్లబ్బుకు ప్రసి డెంటుగా వెళ్ళమన్నారు అది క్లబ్ కాదని బ్రోతల్ హౌస్ అని నాకు తెలుసు, ఏం చేయాలో తోచలేదు. నేనుండగానే గుప్త గారు పనివారిని పంపి, రేపు ఉదయము రమ్మని చెప్పారు సీతగారికి పిల్లలకు నిదుర మాత్రలేసిన పాలుపెట్టారు నా మెదడు మొద్దుబారిపోయింది. అప్పుడే సీత రావటం, బీబి అనే పనిమనిషి ఉందను కుని పైకిరావటం జరిగినట్టుంది ఆమె నిదురబోయిందని గ్రహించగానే సంపత్‌కు ఫోన్ చెయ్యమని నిర్బంధించాడు. నాయుడు నన్ను బెదిరించాడు, నా శీలాన్ని చెరిచి చంపి పారేస్తానన్నాడు సంపత్ చేతగాని వాడేం కాదు, చేసి రప్పిద్దాం అనుకున్నాను. వారు ప్రణాళిక మార్చు

విషయాలు క్షుణ్ణంగా తెలుసు కాబట్టి అతను బ్రతుకరాదని, అతన్ని చంపి ఆ నేరం సీతపైకి నెట్టాలని అనుకున్నాక, నేను ఫోన్ చెయ్యటానికి నిరాకరించాను నన్ను అవమానించాలని, నానా హంగామా చేశారు అవి చెప్పటానికి కూడా సిగ్గుగా ఉంది విసుగెత్తింది కాబోలు నన్ను చంపటానికి నిశ్చయించుకున్నారు నా గొంతు నొక్కారు ఉక్కిరి అవుతున్నాను అప్పుడే సీతగారికోసం అరిచాను. ఆవిడ రావటం తెలుసు ఆ తరువాత ఏమయిందో తెలియదు చాలాసేపటికి తల దిమ్ముగా ఉన్నట్టు అనిపించింది. తెలివి తెచ్చుకుని లేచాను ఒళ్లంతా నొప్పులు క్రింద సీతగారున్నారని దిగాను. ఆమె రాయిలా నిలబడి పిచ్చిచూపులు చూస్తుంది. నాకేం తోచలేదు, అరిచాను. ఇరుగు పొరుగులు రావటానికి అరగంట పట్టింది."

సునీతి దమ్ము తీసుకోవటానికి ఆగింది. శ్రీపతి అసహనంగా లేచాడు

"ఇదంతా, సీత, ఈవిడగారు కలిసి అల్లిన కట్టుకథ "

"సీతగారి మతి స్థిమితం లేదని ఇప్పుడే అన్నారుగా" చౌదరి ఘాటుగానే సమాధానము ఇచ్చాడు న్యాయమూర్తి కలుగ



ఇంక్రిమెంట్

గడియారం కొట్టిన గంటలచప్పుడికి—

ఒకాఫీసులో ఓ హెడ్డు గుమాస్తాకి మెలకువ వచ్చింది అయిదున్నరయింది అంతా వెళ్ళిపోయారు గాని ఎదురుగా నల్లపాటి లావుపాటి మేనేజరు పెద్దపులిలా కూచుని ఉన్నాడు. హెడ్ గుమాస్తా పిల్లిలా ముడుచుకుని పోయి చాటుగా కళ్ళు నులుముకున్నాడు.

"నిద్ర బాగా పట్టిందా?"

"ఆ ఏదో ఓ మాదిరిగా "

"ఇది ఇల్లనుకున్నావా?

"ఎంత మాట ? ఇంట్లో యింత హాయేది? "

"చూడు శరభయ్యా! నీకు రేపట్నించి పాతిక రూపాయలు ఇంక్రిమెంటు ఇస్తాను. కాని . నువ్వు నాకో సహాయం చేయాలి చేస్తానని ఒట్టెయ్" అని చేయి చాపాడు మేనేజరు

గుమాస్తా ఔర్లాశ్చర్యపడిపోయి చప్పున ఒట్టేసి "మీలాంటి వాళ్ళకి ఈ బక్కాడేంచేయగలడు .?" అని నసిగాడు.

"ఎబ్బె, ఏమీలేదు, నిద్రలో "మేనేజరు పీనుగ, మేనేజరు పీనుగ" అని పలవరించడం మానేవయ్యా! ఎవడేనా వింటే బాగుండదు!" అన్నాడు బుర్ర గోక్కుంటూ.

—ముద్దా రమేష్

జేసుకున్నాడు. సునీతి కథనం పూర్తి చెయ్యమన్నాడు.

"హాల్లో గుప్తాగారి శవము. దానిదగ్గర ప్రాణం లేనట్టు నిలబడిన సీతగార్ని చూచి కొందరు జడుసుకున్నారు. ఫోన్ చేద్దామని ప్రయత్నిస్తే రాత్రి జరిగిన దొమ్మీతో ఏమయిందో ఫోన్ పనిచేయలేదు అంత వరకు గుప్తగారు చనిపోయారని అనుకో లేదు. డాక్టరుగారి దగ్గరకు డ్రయివరును పంపాను. అందరూ వచ్చారు. సంపత్ దగ్గరకు మనిషిని పంపాను అతనూ వచ్చాడు. అతనికి జరిగిందంతా చెప్పాను. అతన్ని అపార్థం చేసుకున్నందుకు క్షమార్పణ కోరాను "

ఆమె క్లుప్తంగా తామిద్దరిమధ్య తల యెత్తిన భేదాభిప్రాయాలు, తన మూర్ఖత వివరించింది.

"అతను అంతా విని, తనను నమ్మితే నన్ను నోరు విప్పవద్దన్నాడు ఇప్పటికే మా ఇద్దరి మధ్య పెద్ద అగాధం ఉంది. అతని మాట నిర్లక్ష్యం చేస్తే ఏమంటాడో నని అంగీకరించాను. అప్పటికి సంపత్ హత్యానేరం పై అరెస్ట్ అయ్యాడని నాకు తెలియదు. తెలిసిన తరువాత ఏడ్చాను 'నిర్దోషులను శిక్షించదు ఏ న్యాయమూ ' అని ఓదార్చారు." సునీతి చెప్పిన కథ విన్నారు. కేసు మర్నాటికి వాయిదా పడింది. అందరూ బయట కలుసుకున్నారు. సీత సంపత్ దగ్గరకు వచ్చింది.

"సంపత్! ఇప్పుడు రమ్మని మరణము ఆహ్వానించినా నిశ్చింతగా వెడతాను. నా కోసం ఇంత పెద్దనేరం నెత్తిన వేసుకున్నావా!"

ఆమె కళ్ళు చమర్చాయి.

నేసింటూ సలబడ్డాను అంటె అది నీ చలువని మరిచి పోతానా! నామకార్థం వెళ్లే సభలూ, సమావేశాలు నాకేం ఒరగ బెట్టాయి! ఈనాడు చందాలకోసం నన్ను పెద్ద చేసే పెద్దమనుషులకంటే నువ్వు పూజనీయురాలివి సీతా!" అతని కళ్ళు చమర్చాయి.

"గుర్తుందా ఆ రోజు రాత్రి తమాషాకి అప్పగింతలు పెట్టాను, పిల్లలను అది నిజమయి కూర్చుంది." నవ్వింది సీత

"సీతా!"

"నిజం సంపత్ వాళ్ళకు ఈ విషయం యెలా చెబుతావో నీ ఇష్టం" మాట్లాడే ఓపిక లేనట్టు, పోలీసుల వెంట నడిచి పోయింది ఆమె. వెడుతూ, వెడుతూ ఒక్కసారి సునీతి చెయ్యి నొక్కింది. ఆ స్పర్శలో యెన్నో అభ్యర్థనలు, అర్థింపులు వినిపించాయి

"సంపత్! సీతగారికి శిక్ష పడుతుందా?"

"సెల్ఫ్ డిఫెన్స్, ప్రమాదవశాత్తు జరిగిన హత్యలకు కొంత క్షమఉంటుంది. ఎంత అనేది లాయరు నైపుణ్యాన్ని బట్టి వుంటుంది సునీతీ "

"మరి మీరు "

"ఏమిటా కొత్తగా మీరు చీటింగ్ క్రింద నాకు శిక్షపడుతుందనే అనుకుంటాను ఒరేయ్ బాబూ! పోలీసులకు తారాచంద్ర అడ్రసు వివరాలు చెప్పు నాయుడు రంగంలోకి వస్తేగాని, అసలు విషయాలు బయటికిరావు " ప్రక్కనే వున్న బాబుతో చెప్పాడు

తలా ఒకవైపు యెవరి స్థలాలకు వారు వెళ్ళిపోయారు. సునీతికి యెందుకో తేలిక

నట్టుగా ఉంది.

41

అయిదారు నెలలు జరిగిన వాదోప, వాదాల తరువాత సంపత్‌కు ఐ.పి.డ్సి సెక్షన్ ఫోర్ ట్వెంటి క్రింద అయిదు సంవత్సరాల శిక్ష పడింది

సీతకు ఏడు సంవత్సరాల శిక్ష పడ వచ్చని అంచనా వేస్తున్నారు న్యాయ వాదులు. ఇంకా ఆమె కేసు నడుస్తూనే ఉంది గుప్త దాయాదులు వేసిన కేసులు నిరాధారమయినవని కొట్టి వేశారు. టిల్లు అనిల్‌కుమార్‌గా సైనిక స్కూల్లో ప్రవేశిం చాడు పిల్లలకు తల్లికి సంబంధించిన విషయాలు తెలియరాదని సంపత్ అభ్యర్థిస్తే బాబు చేర్పించాడు డాలీ, చందనగా పాస్ పోర్ట్ సంపాదించి స్టేట్స్‌లో ఉన్న అనిత దగ్గరకు వెళ్ళి అక్కడ హైస్కూల్లో చేరింది. సంపత్ లాంటి ప్రముఖ వ్యక్తికి శిక్ష పడినా గౌర వంగానే చూస్తుంది సమాజం అతను కోర్టునుండి బయటికి రాగానే ఫోటో గ్రాఫర్లు. విలేఖర్లు అతడిని చుట్టుముట్టారు. అధికారుల అనుమతితో వారి మధ్య అరగంట కూర్చున్నాడు సంపత్.

ఒక యువ విలేఖరి అతడిని కొన్ని ప్రశ్నలు అడిగాడు అన్నింటికి సమా ధానము చెప్పాడు సంపత్.

"చివర ప్రశ్న సార్ మీరు ఏమీ అనుకోనంటే."

"క్యారి ఆన్" చిన్నగా నవ్వాడు

"మీ జీవితములో జరిగిన సంఘట లన్నీ చర్చకు వచ్చాయి కదా ఈ మేల్ ప్రాస్టిట్యూషను అన్నది నిజంగా జరుగు

"ఆ అనుమానం రావటము సహజమే. సార్వజనికమయిన సమస్య అయితే కళ్ళకు కట్టినట్టు ఉంటుంది. అందమయిన అబ్బాయిలు అస్తానాలాంటి వారి చేతుల్లో చిక్కుకుని ప్రాస్టిట్యూషన్‌కు అంగీక రించటము ఢిల్లీ, బొంబాయి వంటి పట్టణా లలో కామన్ అనుకోండి మద్రాసు, హైద్రాబాద్ పట్టణాలలో అక్కడక్కడ జరుగుతున్నాయి. ఇంకా హోటల్స్‌లో ప్రవేశ పెట్టలేదు. ప్రయివేటు ఇళ్ళవరకే పరిమితం అయింది" అన్నాడు గడ్డం రాసుకుంటూ

"కుతూహలము కొద్ది అడుగుతున్నాను సర్, వివాహితులయిన స్త్రీలు కూడా వచ్చే వారంటున్నారు కదా, వారు రావటానికి సరియయిన కారణాలు చెప్పలేదు." మరొక తను అడిగాడు.

"అస్తానా ఫ్రెండ్స్ క్లబ్బులో ఉండగా నిశితంగా గమనించే వాడిని, రిచ్ విడోస్, ఓల్డ్ స్పిన్‌స్టర్స్‌కాక వివాహితులయిన స్త్రీలు ఉండేవారు. అఫ్‌కోర్స్ ఎక్కువగా నార్తిండియన్స్ మెంబర్లుగా చేరారు మన వారు చాలా తక్కువ వచ్చేవారు. వారిలో కూడా పనికిరాని మగవాడు పరువుకోసం వివాహము చేసుకున్నప్పుడు, అతనిపై ఎదురు తిరిగే భార్యలు, కొందరు పురుషు లకు పేకాటలాగే వ్యాపారం ఒక వ్యస నము భర్తలు ఆ వ్యసనములో పడ్డప్పుడు భార్యలను మరిచిపోతుంటారు. ఆ భార్యలు ఇలాంటి క్లబ్బుల్లో చేరతారని నేను అను కుంటున్నాను."

"నాకింకా నమ్మకము కుదరటంలేదు" కుర్ర విలేఖరి అనుమానంగా చూచాడు.

"మేము ప్రత్యక్ష్యంగా ఇలాంటి కేసు ఒకటి దర్యాప్తు చేశాము. అప్పుడు ఎమర్జన్సీ లేదు కాబట్టి అవినీతిపరులయిన అధికారులు దాన్ని కప్పిపెట్టారు" ఎస్సయి రెడ్డి చెప్పాడు

"ఏమిటండీ?" ఒక నాల్గు అయిదు కంఠాలు ఒకేసారి అడిగాయి. వెంకట్‌రెడ్డి చిన్నగా నవ్వాడు.

"మీరు కుతూహల పడుతున్నారు కాబట్టి చెబుతాను. ఇది వార్తాపత్రికలలోకి రాకూడదు."

"జస్ట్ ఎ ఫ్రెండ్లీ టాక్."

"ఈమధ్య పెద్దకుటుంబాలకు చెందిన నల్గురు స్త్రీలు బాయిస్ హాస్టల్ నుండి అబ్బాయిలను పిక్‌నిక్‌కు పిలిచేవారు. వారిని ఇండ్యూస్ చెయ్యటము. గండిపేటకో, మరో చోటుకో తీసుకుపోయి ఒకటి రెండు రోజులు గడిపేవారట ఆ మధ్య సెలవుల్లో, ఒక అమాయక విద్యార్థి ఆతనికి పుస్తకాలు తప్ప మరో ప్రపంచము యెరగనివాడిని తీసుకువెళ్ళారు. వాడు స్తబ్దుడుగా ఉండేసరికి రెచ్చిపోయి, వారు చేతికందిన వస్తువల్లా అతనిపైకి విసరివేశారు. అరుస్తూ, ప్రాణాలు రక్షించుకున్నాడు చుట్టుప్రక్కలవారు వెళ్లారు పోలీసు కేసయింది. చెప్పానుగా మాయ చేసి అది బయటకు రాకుండా చేశారని."

"థాంక్యూ సర్," కుర్ర విలేఖరి కూర్చున్నాడు.

"ఈ శిక్షవల్ల మీకు బాధ కల్గిందా?" మరొకరు అడిగారు.

"బాధా! ఆ(మనమేం మానవాతీతులము కాముకదా." చిన్నగా నవ్వాడు సంపత

"మీ వ్యాపారమంతా" ఏమవుతుందని అడగలేంపోయాడు, మధ్యలోనే ఆపేశాడు

"ఏ ఒక్కపని ఒక వ్యక్తివల్ల కాదు, సమూహ శక్తివల్ల అవుతుంది నేను జైల్లో ఉంటానుగాని, నా శక్తి కాదు కదా" నవ్వాడు సంపత్.

"మీ నింత ఆలోచనకు థ్యాంక్స్ సర్, మీ ఆశయాలు ఏమిటి?" మరొక విలేఖరి అడిగాడు.

"ఎక్కడ ఏదయినా మంచి జరుగుతుందంటే అక్కడ నా చేయూత ఉంటుంది మొదటినుండి ఆశయాలను ప్రచారం చేయటం పార్టీ పేరుతో పలుకుబడి సంపాదించటమంటే నాకు అసహ్యం ఈనాడు చీటింగ్ క్రింద నాకు శిక్ష పడ్డందుకు సిగ్గుపడటంలేదు ఒక చిన్న తప్పు చేశాను నా కంపెనీవల్ల కొన్ని వేల కుటుంబాలు బ్రతుకుతున్నాయి" ఆగాడు ఒక నిట్టూర్పు వదిలాడు.

"ఈ ప్రపంచము చాలా చిత్రమయింది. పాపిష్టి డబ్బు అంటారు ఆ డబ్బుతోనే గౌరవమిస్తారు ఒకప్పుడు నేను శివరాజు గారింటికి వెడితే, కొందలు పెద్దలు అక్కడ కూర్చుని, నేను వారిని ఎక్సప్లాయిట్ చేస్తున్నానని నీచాతినీచంగా చూచారు. వారే నా పేరు ప్రతిష్టలు చూచి, తమ ఇళ్ళకు పిలిచి, తమ సంస్థలకు పిలిచి ఇంద్రుడు, చంద్రుడు అన్నారు చందాలకు చేయి చాపారు. నా ఆశయము ఏదయినా ఉంటే, పొగడ్తలకు ఉప్పొంగక, తిట్లకు కృంగిపోక, ఒకమనిషిలా బ్రతికితే చాలు

ఇంతటితో ప్రేమకథ సమాప్తం!!



అనుకుంటున్నాను" అతను ఇక చెప్ప వలసిందేం లేదన్నట్టు లేచాడు. అందరూ సెలవు తీసుకుని ముందుకు వెళ్ళారు.

"సంపత్!" సునీతి వచ్చింది.

"ఏమిటి సునీతీ! ఆ కన్నీళ్ళేమిటి?"

"నేను ఒక్క క్షణం కూడా దూరంగా ఉండలేను సంపత్ ఉండలేను. ఏదయినా నేరమ్మీద నీ దగ్గరకు రప్పించుకో."

"ఛ పిచ్చిపిల్ల." ఆమె కళ్ళు ఒత్తాడు.

"నువ్వేదయినా నేరం చేస్తే స్త్రీల జైలుకు పంపుతారుగాని, నా దగ్గరకు కాదు. వియోగం మనుషుల్ని దగ్గరగా చేరుస్తుంది." ఆమె చేయి తన చేతిలోకి తీసుకున్నాడు.

"భరించిన వియోగం చాలదా?"

"శనివారం రాత్రికి వచ్చి, అన్నీ చెబుతాను. నువ్వు నిశ్చింతగా ఉండు. సమయం చాలా అయింది." ఆమె చెయ్యి నొక్కివదిలి ముందుకు వెళ్ళి బాబుతో మాట్లాడి వెళ్ళిపోయాడు.

శనివారం సాయంత్రం ఆయన ఆప్తులు అంతా ఉన్నారు. సునీతి తెల్లచీర కట్టుకుని, ముత్యాల నగలు వేసుకుని ముస్తాబయింది. మల్లెలమాల తెచ్చింది సావిత్రమ్మ.

"ఏమిటోనే నా కంతా అయోమయంగా ఉంది." మాల ఆమె తలలో తురిమింది.

బయట కార్ హార్న్ వినిపించింది. సునీతి ఉద్వేగంగా కిటికీలోనుండి చూచింది. సాదా కుర్తా, పైజామా వేసుకున్న సంపత్ కారు దిగాడు. వెనక బాబు ఉన్నాడు. సునీతికి అంతా ఆశ్చర్యంగాను, అద్భుతంగా ఉంది

నూతన శక ప్రాంగణంలో ....

ఈ శతాబ్దం మధ్యభాగంలో ప్రణాళికా శకం ప్రారంభం కావడంతో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం మొదలైంది ఇది అమోఘమైన విజయాలను సాధించింది. మన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తూ వ్యవసాయం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, సాంఘిక సంక్షేమం వంటి కీలక రంగాలను ప్రభావితం చేసింది. రాష్ట్రం నూతన అభివృద్ధి శిఖరాలను అందుకొనడంలో చేయూత నిచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికల ప్రభావం ఎక్కువగా వుందనడానికి పెరుగుతున్న ప్రణాళికా పెట్టుబడులే నిదర్శనం. మొదటి పంచవర్ష ప్రణాళిక లోని రు. 97 కోట్ల పెట్టుబడి. నాలుగవ ప్రణాళిక నాటికి రు. 427 కోట్లకు పెరిగింది. ప్రణాళిక లన్నిటిలో వ్యవసాయం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడినది.

పంచవర్ష ప్రణాళిక ఆరంభించబడినప్పటి నుంచి అంటే **1951-52** మొదలుకొని నాలుగవ పంచవర్ష ప్రణాళిక మూడో సంవత్సరం వరకు-అంటే **1971-72** వరకు ప్రధానంగా నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు పెద్దఎత్తున కేటాయింపులు చేసి వ్యవసాయాభివృద్ధి ద్వారా సాంఘిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి జరిగింది.

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికా కృషి పుష్పం పరిమళభరితంగా విప్పారింది. **1975-76** వార్షిక ప్రణాళిక కేటాయింపును రూ. **154** కోట్ల నుంచి రూ. **190** కోట్లకు పెంచారు. ఈ కేటాయింపు **1973-74** వార్షిక కేటాయింపుకు రెట్టింపుకన్న ఎక్కువే వుంది.

గత రెండేళ్ళుగా ప్రణాళిక కేటాయింపులలో జరిగిన పెరుగుదల బహుశా రాష్ట్ర చరిత్రలోనే అపూర్వం. రాష్ట్రం తన స్వంత వనరులతోనే యీ ఎక్కువ మొత్తాలను సమకూర్చుకోవాలని ఉద్దేశించింది. **1976-77** వార్షిక ప్రణాళిక రూ. **300** కోట్లకు హెచ్చించారు.

గత కొన్ని సంవత్సరాలలో ఉత్పాదకశక్తి పెరిగి, రాష్ట్ర ఆదాయ వనరులు మును పెన్నడూ లేని విధంగా అమోఘంగా పెరిగిన ఫలితంగాను, రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడుల నిమిత్తం అదనపు వనరుల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీవ్రమైన కృషి ఫలితంగాను రాష్ట్ర ప్రణాళిక పెంపుదలకు అవకాశం ఏర్పడింది. అంతేగాక రాష్ట్ర యంత్రాంగాన్ని క్రమబద్ధం చేయడం, పన్నుల సేకరణ మరింత మెరుగుపడడం, ఉత్పత్తేతర ఖర్చులో ఖచ్చితమైన పొదుపు పాటించడం, దుబారా ఖర్చులను నివారించడం వంటి చర్యలు కూడా యిందుకు దోహదం చేశాయి.

ఈ విధంగా మన రాష్ట్రం నూతన శకం ప్రాంగణంలో అడుగుపెట్టింది.

డైరెక్టర్ సమాచార పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్.



అనుకుంటున్నాను " అతను ఇక చెప్ప వలసిందేం లేదన్నట్టు లేచాడు. అందరూ సెలవు తీసుకుని ముందుకు వెళ్ళారు.

"సంపత్!" సునీతి వచ్చింది.

"ఏమిటి సునీతీ! ఆ కన్నీళ్ళేమిటి?"

"నేను ఒక్క క్షణం కూడా దూరంగా ఉండలేను సంపత్ ఉండలేను. ఏదయినా నేరమ్మీద నీ దగ్గరకు రప్పించుకో "

"ఛ పిచ్చిపిల్ల." ఆమె కళ్ళు ఒత్తాడు.

"నువ్వేదయినా నేరం చేస్తే స్త్రీల జైలుకు పంపుతారుగాని, నా దగ్గరకు కాదు. వియోగం మనుషుల్ని దగ్గరగా చేరుస్తుంది." ఆమె చేయి తన చేతిలోకి తీసుకున్నాడు.

"భరించిన వియోగం చాలదా?"

"శనివారం రాత్రికి వచ్చి, అన్ని చెబుతాను. నువ్వు నిశ్చింతగా ఉండు. సమయం చాలా అయింది." ఆమె చెయ్యి నొక్కి వదిలి ముందుకు వెళ్ళి బాబుతో మాట్లాడి వెళ్ళిపోయాడు.

శనివారం సాయంత్రం ఆయన ఆప్తులు అంతా ఉన్నారు. సునీతి తెల్లచీర కట్టుకుని, ముత్యాల నగలు వేసుకుని ముస్తాబయింది. మల్లెలమాల తెచ్చింది సావిత్రమ్మ

"ఏమిటోనే నా కంతా అయోమయంగా ఉంది " మాల ఆమె తలలో తురిమింది

బయట కార్ హార్న్ వినిపించింది సునీతి ఉద్వేగంగా కిటికీలోనుండి చూచింది. సాదా కుర్తా, పైజామా వేసుకున్న సంపత్ కారు దిగాడు. వెనక బాబు ఉన్నాడు. సునీతికి అంతా ఆశ్చర్యంగాను, అద్భుతంగా ఉంది

నూతన శక ప్రాంగణంలో ....

ఈ శతాబ్దం మధ్యభాగంలో ప్రణాళికా శకం ప్రారంభం కావడంతో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం మొదలైంది. ఇది అమోఘమైన విజయాలను సాధించింది. మన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తూ వ్యవసాయం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, సాంఘిక సంక్షేమం వంటి కీలక రంగాలను ప్రభావితం చేసింది. రాష్ట్రం నూతన అభివృద్ధి శిఖరాలను అందుకొనడంలో చేయూత నిచ్చింది

ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికల ప్రభావం ఎక్కువగా వుందనడానికి పెరుగుతున్న ప్రణాళికా పెట్టుబడులే నిదర్శనం. మొదటి పంచవర్ష ప్రణాళిక లోని రు. 97 కోట్ల పెట్టుబడి. నాలుగవ ప్రణాళిక నాటికి రు. 427 కోట్లకు పెరిగింది. ప్రణాళిక లన్నిటిలో వ్యవసాయం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడినది.

పంచవర్ష ప్రణాళిక ఆరంభించబడినప్పటి నుంచి అంటే 1951-52 మొదలుకొని నాలుగవ పంచవర్ష ప్రణాళిక మూడో సంవత్సరం వరకు-అంటే 1971-72 వరకు ప్రధానంగా నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు పెద్దఎత్తున కేటాయింపులు చేసి వ్యవసాయాభివృద్ధి ద్వారా సాంఘిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి జరిగింది.

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికా కృషి పుష్పం పరిమళభరితంగా విప్పారింది. 1975-76 వార్షిక ప్రణాళిక కేటాయింపును రూ. 154 కోట్ల నుంచి రూ. 190 కోట్లకు పెంచారు. ఈ కేటాయింపు 1973-74 వార్షిక కేటాయింపుకు రెట్టింపుకన్న ఎక్కువే వుంది.

గత రెండేళ్ళుగా ప్రణాళిక కేటాయింపులలో జరిగిన పెరుగుదల బహుశా రాష్ట్ర చరిత్రలోనే అపూర్వం. రాష్ట్రం తన స్వంత వనరులతోనే యీ ఎక్కువ మొత్తాలను సమకూర్చుకోవాలని ఉద్దేశించింది 1976-77 వార్షిక ప్రణాళిక రూ. 300 కోట్లకు హెచ్చించారు.

గత కొన్ని సంవత్సరాలలో ఉత్పాదకశక్తి పెరిగి, రాష్ట్ర ఆదాయ వనరులు మునుపెన్నడూ లేని విధంగా అమోఘంగా పెరిగిన ఫలితంగాను, రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడుల నిమిత్తం అదనపు వనరుల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీవ్రమైన కృషి ఫలితంగాను రాష్ట్ర ప్రణాళిక పెంపుదలకు అవకాశం ఏర్పడింది. అంతేగాక రాష్ట్ర యంత్రాంగాన్ని క్రమబద్ధం చేయడం, పన్నుల సేకరణ మరింత మెరుగుపడడం, ఉత్పత్తేతర ఖర్చులో ఖచ్చితమైన పొదుపు పాటించడం, దుబారా ఖర్చులను నివారించడం వంటి చర్యలు కూడా యిందుకు దోహదం చేశాయి.

ఈ విధంగా మన రాష్ట్రం నూతన శకం ప్రాంగణంలో అడుగుపెట్టింది.

డైరెక్టర్ సమాచార పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్.

సంపత్ అందరికి నమస్కరించి, అందరిముందు సునీతి మెడలో దండ వేశాడు, తనెప్పుడో కొని తెచ్చిన గొలుసుకు మంగళసూత్రాలు వేసి, ఆమె మెడలో వేశాడు.

"మా బాబాయి వంతు అయింది. మీ పనే " లక్ష్మి హెచ్చరించి, దండ ఆమె చేతికిచ్చింది. సునీతి వణుకుతున్న చేతులతో దండ అతని మెడలో వేసింది. అందరూ చప్పట్లు కొట్టి, పూలు చల్లారు

భోజనాల తరువాత అతను సునీతిని తీసుకుని, ఒక పోష్ హోటల్‌కు వెళ్ళిపోయాడు. మిస్టర్ ఎస్. కుమార్ పేరుతో సూట్ బుక్ చేశారు గదిలో అడుగుపెట్టగానే అతనో పొట్లంతీసి ఆమె కిచ్చాడు.

"ఈ చీర కొన్నేళ్ళుగా నీకోసం కొని దాచుకున్నాను. త్వరగా అది కట్టుకురా " అన్నాడు. ఆమె కిప్పుడేం తెలియటం లేదు. అతడు చెప్పింది ఆచరిస్తుంది. బట్టలు మార్చుకుని, ఇద్దరూ ఒక ఉన్నత పోలీసు అధికారి ఇంటికి వెళ్లారు. అక్కడ సీత కూర్చుని ఉన్నది. వంగి నమస్కరించారు ఆమె చేతిలో ఉన్న పూలను ఇద్దరి తలలపై చల్లింది. అధికారి ఇచ్చిన పానీయాలు తీసుకున్నారు.

"ఏమయినా మాట్లాడు సీతా!"

"యావజ్జీవ కారాగార వాసమయినా, మరణశిక్షయినా సంతోషంగా అనుభవిస్తాను సంపత్, సంతోషంతో మాటలు రావటంలేదు. నేనిక వెళ్తాను. సునీతి వస్తానమ్మా." ఆమె అధికారి వెంట వెళ్ళిపోయింది నూతన దంపతులు హోటల్‌కు వచ్చేశారు.

"రా ఇంకా ఆలోచనలు మిగిలి ఉన్నాయా?" సంపత్ సునీతిని దగ్గరగా లాక్కున్నాడు.

"అదికాదు సంపత్ నువ్వు ఖైదీవి కదా "

"అదా నీ సందేహం. రూల్స్, నీతి, నియమాలు డబ్బుతో మారుతుంటాయి సునీ! తమ వాడు యెవడయినా జూనియర్ ఉన్నాడనుకో, అతనికి ఉన్నత పదవి రావాలంటే ఓ పాతికేళ్ళు కావాలి. అలాంటప్పుడు మన నాయకులు కొత్త జి. ఓ తీస్తారు. అనుభవం, వయసుతో నిమిత్తం లేదు అర్హతనుబట్టి పదవి ఇస్తామని. అర్హతల చూచేది వారేగా తమకు కావల్సిన వాడు రాగానే జి. ఓ. మారిపోతుంది. అలాగే ఒకప్పుడు యూనివర్సిటిలో సీటు రావాలంటే డిస్ట్రిక్ట్ వైజని ఇదంతా ఓ ముళ్ళకంప, మనము నేర్చుకోవలసింది ఒక్కటే ఇతరులకు హాని చెయ్యకుండా మన బ్రతుకు మనము బ్రతకడం ." తమకంగా ఆమె నుదురు, బుగ్గలు చుంబించాడు.

"ఈ రాత్రి ఇలా వచ్చారని అధికారులకు తెలుసా?" అతని బంధం ఒదులు చేసుకుంటూ అడిగింది.

"ఈ రాత్రే కాదు, ప్రతి శనివారం వచ్చి, సోమవారం వెడతానని తెలుసు. ఇదంతా ఓ గందరగోళం అని చెప్పానుగా " అతను ఆమెను మాట్లాడనివ్వలేదు. సునీతి పరవశత్వంతో అతని కౌగిలిలో ఒదిగిపోయింది.

సంపత్ ఒక్కడే కాదు. అతనిలాంటి ఖైదీలు చాలామంది బయటికి వస్తారు.

కొత్త సీరియల్!

మనిషికి ఏం కావాలి?

ఈ నవసమాజంలో మానవుడు తన మనసు ఏమి కోరుతుందో గ్రహించగలుగుతున్నాడా? గ్రహించగలిగినా దానికి అనుగుణ్యంగా జీవితాన్ని మలుచుకోగలుగుతున్నాడా

నిజానికి మనిషికి ఏం కావాలి?

ధనమా ?
వస్తు వాహనాలా ?
పేరు ప్రఖ్యాతులా ?
పలుకుబడా ?
శారీరక సుఖాలా ?
వ్యసనాల భోగాలా ?
బంధువర్గాలా ?
స్నేహసంపదలా ?
సంసార సౌభాగ్యమా ?
పదవులా ?

పోనీ ఇవన్నీ కలిపి ఉంటే చాలా ?

కాదు కాదు ఇంకేదో కావాలి!


అదేమిటి ?

నవజీవనపు పొరల్ని, నవనాగరికపు తెరల్ని చీల్చుకొంటూ అదేమిటో తెలియజెప్పే నవల

మనిషికి ఏం కావాలి?

(రచన : కొమ్మూరి వేణుగోపాలరావు)

జ్యోతి జనవరి **1977** సంచికనుంచీ
సీరియల్‌గా ప్రచురింపబడుతుంది!



తిరుగుతారు. అధికారులు చూచి చూడనట్టు ఊరుకుంటారు పార్టీకి ప్రతిఫలం ముట్టి నంత కాలం, బయటికి అనకూడదు. అన్నవాడు విప్లవకారులు, విరోధులు. చిత్రమయిన నియమాలు, విచిత్రమయిన పద్ధతులు వాటిని అర్థం చేసుకోవటం చాలా కష్టతరం చేశారు మనవారు

సోమవారం ఉదయం అయిదుగంటలు అయింది. హోటల్ గది తలుపు రెండు సార్లు కొట్టారెవరో సంపత్ చెవిలోకి ఆ శబ్దం దూరినా లేవలేదు

"మిస్టర్ సంపత్! మిస్టర్ సంపత్!"

ఈసారి లేచాడు తన మెడచుట్టూ పడిన సునీత చేయిని [illegible], తన దిండుమీద పెట్టాడు మళ్ళీ బయట పిలుపు లైటు వేశాడు. వెలుతురు చూడగానే లేచారను కుని పిలవటం ఆపుతారని, ఆతని ఊహే నిజమయింది.

గబగబ బట్టలు మార్చుకున్నాడు. పెద వుల క్రింద అంటిన కాటుక తుడుచుకుని, వంగి అంటీ అంటనట్టు, అదమరిచి నిదుర బోతున్న సునీతిబుగ్గను చుంబించి బయటికి వచ్చాడు

"వెళ్దామా!" ఒక ఉన్నత అధికారి నిల్చున్నాడు

"పదండి" తలుపులులాగి తాళంవేసి, క్రిందికి వచ్చారు కౌంటర్ దగ్గర తాళం చెవి ఇచ్చి సునీతి ఫోన్‌చేస్తే వెళ్ళి తాళం తియ్యమని బయటికి వచ్చాడు. పోర్టికోలో జీప్ ఆగి ఉంది.

"గుడ్‌మార్నింగ్ సార్!" డ్రయివర్ సల్యూట్ చేశాడు. అతను కూర్చోగానే జీప్ స్టార్ట్ అయింది నిశ్చింతగా వెనక్కు చేరబడ్డాడు. మెత్తటి తారురోడ్డుమీద తాపీగా సాగింది జీపు.

—. సమాప్తం. —

మహాకవి శ్రీశ్రీ రచనల ప్రత్యేక శీర్షిక !



నవరసాల శ్రీశ్రీ

మదన కదన కథ

డాక్టర్ భగదంతం గొప్ప మేధావి. అంతకుమించిన గొప్ప భక్తుడు. అన్నట్టు పాఠకులు నన్ను మన్నించాలి. ఈ కథ భక్తుని గురించి కాదు. ఈ డాక్టరు గారి గురించి అంతకన్నా కాదు ఏదో పేరు చాలా సెక్సీగా ఉందని ఈయన గారితో ప్రారంభించాను అసలు ఈ కథకు నాయకుడు ఇంకో డాక్టరు.

ఆయన పేరు మదన్‌మోహన్. డాక్టర్ మదన్‌మోహన్. (ఆ తర్వాత ఆయన జాతీయ, అంతర్జాతీయ డిగ్రీలు ముద్రించాలంటే ఒక దినపత్రికను ముద్రించినంత పని అవుతుంది. ఆయన లెటర్‌హెడ్‌మీద "డాక్టర్ మదన్‌మోహన్ యమ్ డి.," అని మాత్రమే ఉంటుంది.) ఆయనకో చిరునామా అంటూ ఏదీలేదు. ఇండియాకు లోపలా, బయటా డాక్టర్ మదన్‌మోహన్ పేరు సుప్రసిద్ధమే.

పేరునుబట్టి ఆయన ఏ ఉత్తరాదివాడో అని భ్రమపడే అవకాశంలేకపోలేదు. కాని ఆయన పదహారణాల ఆంధ్రుడు. (అవి రూపాయి అణాపైసల రోజులు). పూర్తి పేరు చట్రా మదనమోహనరావు. కలకత్తా యూనివర్సిటీలో కాలేజీ విద్యార్థిగా ఆయన మదన్‌మోహన్ చట్రా. మెడికల్ డిగ్రీ తీసుకున్నప్పుడు డాక్టర్ సి. మదన్ మోహన్.

ఆంధ్రత్వానికి చిహ్నమైన ఇంటిపేరును కూడా విసర్జించడంతో డాక్టర్ మదన్ మోహన్‌కు అంతర్జాతీయ కీర్తి ప్రారంభమయింది. మన కథకూడా ఆ తర్వాతనే ప్రారంభమవుతోంది.

అదో ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంటు మద్రాస్ అండ్ సదరన్ మహారాష్ట్ర రైల్వే వారిది. హౌరాలో బయల్దేరి మద్రాసుకు వెళ్తోంది. అందులో తెల్లవాళ్ళూ, నల్ల జమీందారులూ మాత్రమే ప్రయాణిస్తూ ఉంటారు. వాల్తేరు స్టేషన్‌వద్ద డాక్టర్ మదన్‌మోహన్ ఆ కంపార్టుమెంటులోకి ప్రవేశించారు.

అకస్మాత్తుగా నాలుగు కళ్ళు ఒక్కసారి కలుసుకున్నాయి. వాటిలో రెండు

ఈ నెల శృంగార రసం!

డాక్టర్‌గారివి మరో రెండు ఒక జమీం దారిణిగారివి: ఇంకో దొరగారూ, దొరసాని గారూ ఆ పెట్టెలోనే ప్రయాణం చేస్తు న్నారుగాని వాళ్ళసంగతి మన కనవసరం.

తుని స్టేషన్ వచ్చింది నాలుగుకళ్ళ మౌనసంభాషణ ఆగిపోయింది. తుని సంస్థానపు రాజకుటుంబానికి చెందిన ప్రముఖు లిద్దరు జమీందారిణీగారిని చూడ డానికి వచ్చారు. పక్కనే ఉన్న సర్వెంట్స్ కంపార్ట్‌మెంట్ నుంచి ఒక పనివాడు ఉత్తరువులు తీసుకోవడానికిగాను బైటి కిటికీముందు నిలుచున్నాడు వాణ్ని వెళ్ళి పొమ్మని చేతితోనే ఆజ్ఞాపించారు జమీం దారిణిగారు.

తునిలో దిగి ఒక్కరోజు తమ ఆతిధ్యం స్వీకరించాలని జమీందారిణిగారిని అభ్య ర్థించడానికి రాజబంధువులు వచ్చారు. వారిలో ఒకాయన డాక్టర్ మదన్‌మోహన్ గారిని గుర్తించి వచ్చీ రాని ఇంగ్లీషులో అభినందన పరంపరలు వర్షించాడు. "తమ కభ్యంతరం లేకపోతే తమరూ మా గృహాన్ని పావనంచేసి మర్నాడు మెయిల్లో ఇదే టయింకి వెళ్ళిపోవచ్చు" నన్నాడు.

తునిలో ఆగడం జమీందారిణిగారి కిష్టం లేదు. స్వయంగా చూసుకోవలసిన సొంత పనులు చాలా ఉన్నాయి అర్జెంటుగా ఆ రాత్రికే సంస్థానం చేరుకోవాల. (ఆ రోజుల్లో మెయిలుబండి సంస్థానంలో ఆగేది).

డాక్టర్ మదన్‌మోహన్ మొగమాటపు మనిషి. ప్రత్యేకంగా మద్రాసులో తనకు పెద్ద పనులేవీ లేవు పెద్దమనుష్యులు తనను పిలిచి ప్రాధేయపడితే కాదనలేక పోయాడు.

ఆడవాళ్ళు చపలచిత్తలనడం అబద్ధం కాదనడంలో అబద్ధం లేదు. అంతవరకు తటపటాయిస్తున్న జమీందారిణిగారు, "సరే, మీ యిష్టమే కానియ్యండి. నేను కూడా రాణీసాహేబాగారిని చూసి చాలా కాలమయింది" అంటూ తుని స్టేషన్‌లో దిగిపోయారు.

అల్లంత దూరంలో పనివాడు నిలు చున్నాడు. బండి కదలబోతోంది. వాణ్ని చూసి అమ్మగారు "ఉంటావా? వెళ్తావా?" అని అడిగారు "తమరెట్లా సెలవిస్తే అట్లా చేస్తా" నన్నాడతను. "వెళ్ళు." అన్నారావిడ "చిత్తం" అన్నాడతను.

"రేపు టెలిగ్రాం ఇస్తాను. సామాన్లన్నీ భద్రంగా దింపించు"

"చిత్తం. చిత్తం"

పనివాడు తన పెట్టెలోని కెక్కాడు. బండి కదిలింది.

తునిలో డాక్టరుగారికే ఎక్కువ మర్యా దలు జరిగాయో జమీందారిణి అమ్మారావు గారికే జరిగాయో చెప్పడం కష్టం. ఇద్దరి లోనూ ఒక గొప్ప అనుబంధం పెనవేసుకు పోయిందని చెప్పడం మాత్రం సులభం.

మర్నాడు మెయిల్‌లో ఇద్దరూ కలిసే సంస్థానానికి వెళ్ళిపోయారు అక్కడ ఇద్దరికీ సమానమైన స్వాగతం లభించింది. ఇద్దరూ ఒక విశాలమైన హాలులో కొద్దిగా ఇద్దరికీ ఇరుకైన సోఫాలో విశ్రమించారు, నాలుగు కళ్ళతోబాటు ఒకటిన్నర పెదవులు కలుసుకున్నాయి. ఒక పెదవి డాక్టరు గారిది అరపెదవి అమ్మారావుగారిది

దంతక్షతాలమీద ఎంతో కృషిచేసిన

జమీందారిణిగారు డాక్టరుగారి టెక్నిక్‌ను మెచ్చుకోలేకపోయారు. మన ప్రాచీన కామశాస్త్ర గ్రంథాలన్నీ ఆవిడగారికి కొట్టిన పిండి. ఒక దీర్ఘ నిమిషంపాటు చిన్న ప్రదర్శనం ఇచ్చి "ఇప్పుడెలా వుం"దని అడిగారు.

డాక్టరుగారు ఏమని జవాబిచ్చారో అది మనకనవసరం. ఆయన గొప్ప శాస్త్రజ్ఞుడయితే కావచ్చును కాని, నిష్ణాతుడైన కామ కళాకారుడు కాదు ఇంగ్లీషు నావికుల్లాగ "తుపానులో ఏ రేవయినా చాలు" ననుకుంటారాయన. కాని ఇప్పుడతనికి దొరికిన రేవులో జలం ఇంకిపోయింది.

తొలినుంచీ చెబుతామనుకుంటూ మరచిపోయిన ఒక ముఖ్య విషయం ఇప్పుడే జ్ఞాపకం వచ్చింది. అమ్మాౘరావుగారి వయస్సు అరవైయేళ్ళు డాక్టరుగారు యాభైయేళ్ళవాడు.

"ఇదెక్కడి ఇన పశృంగా రంరా నాయనా" అని పాఠకులు ఆశాభంగం చెందవచ్చు. కాని అసలు కథ ఇప్పుడిప్పుడే రసవద్ఘట్టం చేరుకుంటోంది.

"ఇప్పుడే ఇంత అందంగా ఉన్నారు కదా, నలభైయేళ్ళకిందట ఇంకా ఎంత బాగుండేవారో" అన్నారు డాక్టరు. వెంటనే అప్పుడు తన వయస్సు పదేళ్ళే అవుతుందని ఏ శాస్త్రసాహాయ్యానికీ ఎదురు చూడకుండా సునాయాసంగా గ్రహించారాయన.

"ప్రస్తుతానికి వెళ్ళిపోతున్నాను. వారం రోజులు తిరక్కుండా తిరిగివస్తాను. అప్పుడు మీరు ముప్ఫయ్యేళ్ళ అప్సరస అవుతారు." అంటూ ఆయన వెళ్ళిపోయారు. వెళ్ళేముందు ఆమె రక్తం (రెండు మూడు ఔన్సులు మాత్రం), కొన్ని నాడీ గ్రంథులూ తనతో తీసుకు వెళ్లారు.

డాక్టరుగారికి అంతర్జాతీయ విఖ్యాతి రావడం ఆయన మనుష్యుల వయస్సుల మీద సాగిస్తున్న పరిశోధనలవల్లనే. ఇంత వరకు ఎన్నో సైన్సు పత్రికలలో ఆయన, ఒక మనిషి ఆయుర్దాయాన్ని పొడిగించవచ్చుననే విషయం మీద దిగ్భ్రాంతి గొల్పే వ్యాసాలు ప్రచురించారు. ఇప్పుడు అమ్మాౘరావుగారిని చూసిన తర్వాత, "పొడిగించడం సాధ్యమయినప్పుడు తగ్గించడం మాత్రం ఎందుకు సాధ్యంకాదు?" అనే ప్రశ్న ఆయనలో ఉదయించింది

అంతలోనే ఆయనకింకో ఆలోచన కూడా కలిగింది తానూ, తన ప్రియురాలూ తప్ప ఇంకొకరు తన పరిశోధన ఫలితాలను అనుభవించకూడదని ఇది స్వార్థంతో కూడుకున్నదనీ, శాస్త్రీయ దృక్పథానికే విరుద్ధమనీ అతనికి తెలియక పోలేదు అయినా స్వార్థమే జయించింది.

సంస్థానం నుంచి బయల్దేరిన రెండు రోజుల్లోనే అతని పరిశోధనలు ఫలించాయి ఈ రెండు రోజుల్లోనూ అతనికి నిద్రాహారాలు లేవు రెండు రోజులూ అతను ప్రయోగశాలను వదలలేదు ఎప్పుడూ తనతో బాటు పనిచేసే వాళ్ళ నెవ్వరినీ లోనికి రానియ్యలేదు. చిన్నచిన్న పనులు కూడా తానే శ్రద్ధతో చేశాడు.

మూడో రోజున అతను ఇరవయ్యేళ్ళ యువకుడయాడు అదే సమయంలో అమ్మాౘరావుగారి వయస్సు సగానికి సగం తగ్గుతుందని అతనికి తెలుసు. ఎందుకేనా

మంచిదని ఆవిడకి ట్రంక్ కాల్ చేశాడు. ఆమె ఆనందానికి అవధుల్లేవు. "వెంటనే బయల్దేరి వచ్చెయ్యండి. నన్ను మీరెలా చూడదలచుకున్నారో అలా కనబడతాను" అన్నదావిడ

ఇరవయ్యేళ్ళ డాక్టరుగారిని చూసి, వారి జూనియర్లు ఆశ్చర్యపోయారు. ప్రయోగ ఫలితాలను పత్రికలకు పంపుదామన్నారు.

"వీల్లేదు ఈ రహస్యం బైటకు తెలియకూడదు. ఎన్నో గుప్త విద్యల్లాగ ఇది కూడా నాతో అంతం కావలిసిందే. నేటి నుండి నేను సైంటిస్టునికాను పరమ భక్తుణ్ని!" అని ఆయన తన నోట్సన్నీ తగలబెట్టి ప్రయోగశాలను జూనియర్లకు వదలిపెట్టి, ఒక్కడే కారును నడుపుకుంటూ బయలుదేరిపోయాడు

ఆ రాత్రి సంస్థానంలో, అంతఃపురంలో! అమ్మోరావుగారు నిజంగా అప్సరసలాగే ఉన్నారు. మన పాతశాస్త్రాలన్నీ దేవతల వయస్సు ముప్ఫయేళ్ళనే కదా చెబుతున్నాయి!

కాని, ఏది ఏమయినా అమ్మోరావుగారు మానవమాత్రురాలు కాబట్టి ఆ వయస్సులో వారి స్తనవైభవం బాగా తగ్గిపోయింది. "సహసానఖంపద స్తనదత్త పరిరంభం" లేనందుకు ఆవిడ మనస్సు చివుక్కుమంది. డాక్టరుగారి కటువంటి పట్టింపులు లేనందు వల్ల వారి సంభోగ శృంగారం జేగియమానంగానే సాగిపోయింది.

అమ్మోరావుగారు మాత్రం, "మీ కసాధ్యం ఏముంది? మీ వయస్సు ఇరవైగానే ఆట్టేపెట్టి, నా వయస్సులో పది పన్నెండేళ్ళు తగ్గించలేరా?" అని అడిగారు.

"ఇప్పుడు మనకొచ్చిన లోపం ఏముంది? ఇక మీద నేనే పరిశోధనలూ చెయ్యదలచుకోలేదు ఇద్దరమూ ఏదయినా బాబాగారి ఆశ్రమానికి పోదాం" అన్నారు డాక్టరుగారు. తన పేరు భగదంత బాబాగా మార్చుకొని ప్రియురాలితో సహా తానే ఒక ఆశ్రమం ఏర్పాటు చేసుకున్నారు.

సైన్సు లోకంలో పెద్ద కలవరం బయలుదేరింది. వైజ్ఞానిక పత్రికలన్నీ డాక్టర్ మదన్‌మోహన్‌ను శాస్త్రజ్ఞాన శత్రువుగా పేర్కొని, తిట్లవర్షం కురిపించాయి

బాబాగారి భక్తులు మాత్రం "తమ ఇష్టదైవం గొప్ప ఆధ్యాత్మిక పరివర్తన చెందిన సిద్ధుడనీ, ప్రేమకోసం, సైన్సులాంటి క్షుద్రవ్యాసంగాలను వదలి పెట్టిన త్యాగమూర్తి అనీ వేనోళ్ళ భగదంతాన్ని ఉగ్గడించారు

(ఇందులోని పాత్రలూ, సంఘటనలూ కేవలం కల్పితం)

నవంబరు పదబంధ ప్రహేళిక ఫలితాలు

ఒక్క తప్పులేకుండా ఎంట్రీలు కేవలం మూడే వచ్చాయి వాటిని పంపిన వారిలో డా॥ అనంతలక్ష్మి 43-5-9 న్యూకాలనీ, విశాఖ 530004 నిఘంటువును గెల్చుకున్నారు. ఆల్ కరెక్టు ఎంట్రీలు పంపిన మిగతా యిద్దరు పి. శ్రీ రామారావు మలికిపురం, మరియు కె వీరరాఘవరెడ్డి, జొన్నాడ వీరికి డిసెంబరు నెల జ్యోతిని ఉచితంగా పంపుతున్నాము.

సినిమా



బాబ్ అండ్ బాబ్ ఆర్ట్ పిక్చర్స్ 'ఓ మనిషీ తిరిగి చూడు'లో జయవాణి; దర్శకుడు: దాసరి నారాయణరావు, నిర్మాత: దిడ్డి శ్రీ హరిరావు.




రామకృష్ణ చిత్ర 'మంచికి మరో పేరు'లో యన్టీయార్, పద్మప్రియ: దర్శకత్వం: పి. యస్. రావు, నిర్మాత: ఎం. మనోహర్.



నవత ఆర్ట్స్ 'అమెరికా అమ్మాయి'లో దీప. దర్శకత్వం సింగీతం శ్రీనివాసరావు.
నిర్మాత : ఎస్. కృష్ణంరాజు.



విజయా సురేష్ కంబైన్స్ "స్నేహానగాళ్ళు"లో జయచిత్ర, కృష్ణ.
దర్శకత్వం: బోయినసుబ్బారావు, నిర్మాత: డి. రామానాయుడు.



శ్రీదేవీ ఆర్టు పిక్చర్స్ 'పల్లెసీమ'లో శ్రీధర్, సత్యప్రియ, కె. విజయ, చంద్రమోహన్.
దర్శకత్వం : పి. సి. రెడ్డి, నిర్మాతలు: పి. బలరామరెడ్డి, యస్. పరంధామరెడ్డి.



ప్రేమ్ కంబైన్స్ "సంసారంలో సరిగమలు"లో ప్రభ, చంద్రమోహన్.
దర్శకత్వం: కోటారెడ్డి. నిర్మాత : ఎస్. బి. శంకర్.


మాధవీ పద్మాలయా కంబైన్స్ "కురుక్షేత్రము"లో శోభన్‌బాబు, లత.
దర్శకత్వం : కమలాకర కామేశ్వరరావు. నిర్మాత : ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు.





సృజన కంబైన్స్ "తొలిరేయి గడిచింది"లో జయచిత్ర, రమాప్రభ.
దర్శకత్వం: ఎం. గోపాలకృష్ణారెడ్డి, నిర్మాత: కె. ఎస్. రామిరెడ్డి.

శ్రీ అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్ వారి 'కల్పన'లో మురళీమోహన్, జయచిత్ర.
నిర్మాత: క్రాంతికుమార్. దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు.



రైతు రాజులకు జేజేలు!

ఆహారధాన్యాలను అపారంగా పండించే ఆంధ్రప్రదేశ్ దక్షిణాది ధాన్యా గారంగా ప్రసిద్ధి చెందింది. చెఱకు, పొగాకు, నూనెగింజలు, మిరప పంటల ఉత్పత్తిలో మనది మిగులు రాష్ట్రం. ఇక ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం దేశం అంతటికీ అగ్రభాగాన నిలిచింది. అనేక సంవత్సరాలు ఆహారోత్పత్తిని అధికతరం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో అపారంగా కృ జరుగుతున్నది. 20 సూత్రాల కార్యక్రమంలో 50 లక్షల హెక్టార్ల అదన సాగు లక్ష్యంగా నిర్ణయించారు. దీనికి మనవంతు చేయడానికి అవిరళం కృషి జరుగుతున్నది.

1965 లో అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను చేపట్టం ద్వారా దేశ అంతటికి మన రాష్ట్రం మార్గదర్శకమయింది. మేలు రకం విత్తనాల వినియోగించేటట్లు చూడడానికి నిరంతర నిర్విరామకృషి జరిగింది. 'జయ 'సోనా', 'రత్న', 'జగన్నాథ్', 'ఆర్. పి. 193' వంటి వరి రకాల పేర్లు ఇటీవ కాలంలో ఇంటింటా బహుళ ప్రచారంలోకి వచ్చాయి.


1950-51 లో 40.30 లక్షల టన్నులు ఉన్న ఆహారధాన్యాల ఉత్పత్తి 1964-65 నాటికి 77.04 లక్షల టన్నులకు, 74-75 సంవత్సరంలో 90 8 లక్షలకు చేరుకుంది. 1976-77 లో కోటి టన్నుల వరకు వుంటుంద అంచనా. అదే విధంగా సేద్యపు భూమి విస్తీర్ణం 1951 నుంచి 1974-7 వరకు రమారమి 12.4 శాతం పెరిగింది.

కార్యదీక్షతో కర్తవ్య పరాయణతతో ఆహార రంగంలో దిగబడులన ద్విగుణీకృతం, త్రిగుణీకృతం చేస్తున్న రైతు రాజులకు జేజేలు! భారతజా వీరికి ఎంతో ఋణపడి వుంది.

డైరెక్టర్ సమాచార పౌరసంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్ - హైదరాబాద్.

Edited and Published by V. Leelavathy Raghavaiah, 40/1, Moos sait Street, Madras-600 017 and Printed by D Hanumantha Rao at Kranti Press, 12, Francis Joseph Street, Madras-600 001

రాజా......మారుతీ ప్రొడక్షన్స్ నిర్మించిన వర్ణచిత్రం పేరు. కథానాయకుడు, అందాల నటుడు శోభన్‌బాబు. కథానాయిక జయసుధ, కీలకమైన కొన్ని పాత్రలలో అంజలీదేవి, రోజా రమణి, సత్యనారాయణ, రావు గోపాలరావు, అపర్ణ, రాజ్‌బాబు, గిరిబాబు, అల్లు రామలింగయ్య, కాంతారావు, జయమాలిని నటించారు. సత్యానంద్ మాటలు, ఆత్రేయ పాటలూ,చక్రవర్తి సంగీతం నిర్వహిస్తున్న ఈచిత్రనిర్మాత లక్ష్మీకుమార్ బి. ఇ. సలీమ్. జవేద్ కథకు అద్భుత చిత్రరూపాల్ని కల్పించిన దర్శకుడు కె. రాఘవేంద్రరావు.



సుభాషిణీ కంబైన్స్ 'మహానుభావుడు'లో జయసుధ, నిర్మాత దర్శకుడు కె. హేమాంబరధరరావు.

కౌముదీ పిక్చర్స్ సమర్పించు 'ముత్యాల పల్లకి'లో జయసుధ, నారాయణరావు దర్శకత్వం బి. వి. ప్రసాద్, నిర్మాత యం. ఎస్. రెడ్డి.

